ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
మంగళవారం 22 ఆగస్టు 2017 | 16

నేతలకు 'బెట్టింగ్' ఫీవర్

రాజకీయ నాయకుల పాత్రపై జోరుగా ఆరా

ఇప్పటికే ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలకు నోటీసులు

మరి కొందరికి నోటీసులు సిద్ధం!

సింగపూర్‌కు పరారైన శరత్‌చంద్ర, సుభాష్

మలుపులు తిరుగుతున్న క్రికెట్ బెట్టింగ్‌ల కేసు

జిల్లాలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలకు క్రికెట్ బెట్టింగ్ కేసుల 'ఫీవర్' పట్టుకుంది. ప్రధాన బుకీలు, పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లు ఎవరన్నది తేల్చిన తరువాత ప్రస్తుతం పోలీసుల దృష్టి రాజకీయ నాయకుల పాత్రపై పడింది. ఈ నేపథ్యంలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి మంగళవారం విచారణకు ఆహ్వానించారు. మరి కొందరు నేతలకు నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇలా ఈ క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారం రోజుకొక మలుపు తిరుగుతుండడంతో ఏ రోజు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు టీడీపీ సానుభూతిపరులుగా ఉన్న బుకీలు శరత్‌చంద్ర, సుభాష్‌లు సింగపూర్‌కు పరారైనట్లు పోలీసులు వెల్లడించారు.

క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంలో మంగళవారం వైసీపీ ఎమ్మెల్యేలు పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను ఏఎస్పీ శరత్‌బాబు విచారించనున్నారు. పక్కా సమాచారంతోనే పోలీసులు నోటీసులు జారీ చేసి ఎమ్మెల్యేల నుంచి మరింత సమాచారం సేకరించే ఈ విచారణ నిర్వహిస్తున్నారు. క్రికెట్ బుకీలతో ఎమ్మెల్యేలకు ఉన్న లింకులు, వారికి తెలిసిన విషయాలు రాబట్టే ప్రక్రియ మొదలైంది. విచారణ అనంతరం అరెస్టులు ఉంటాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. కాగా, సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సెంట్రల్ జైలుకు వెళ్లి ప్రధాన క్రికెట్ బుకీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డితో ములాఖత్ నిర్వహించడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా మరో వైసీపీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు బుకీ కృష్ణసింగ్‌కు రూ.1.70 కోట్లు అందించడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ రెండు ఆరోపణలపై ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకు ఎలాంటి సంబంధాలు ఉన్నాయో తెలుసుకునేందుకు నోటీసులు జారీచేసి వారిని కూడా విచారణకు ఆహ్వానించే అవకాశం లేకపోలేదని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి ఇదంతా రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని, పోలీసు విచారణకు పూర్తిగా సహకరిస్తామని వెల్లడించారు.

- నేడు వైసీపీ ఎమ్మెల్యేల విచారణ
- పక్కా సమాచారంతోనే నోటీసులు
- ఇదంతా కక్ష సాధింపేనంటున్న ఎమ్మెల్యేలు
- జైలులో బుకీతో ఓ ఎమ్మెల్యే ములాఖత్.. త్వరలో వారికీ నోటీసులు!
- కృష్ణసింగ్‌కు రూ.1.7 కోట్లు అందించిన మరో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు

విచారణేనా.. అరెస్టులా!



వివరాలు 8లో..



గజవాహనంపై వెంకయ్య

గొలగమూడిలో వెంకయ్యస్వామి సోమవారం రాత్రి గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నిత్యపూజల అనంతరం స్వామివారు సూర్యప్రభ వాహనంపై ఊరేగారు.



కాంప్యూటర్!

- ప్రభుత్వ పాఠశాలల్లో ఆ విద్యకు గ్రహణం
- ఒక్కో స్కూలుకు రూ.5 లక్షల పరికరాలు
- పదేళ్లపాటు సజావుగా బోధన
- కాంట్రాక్టు పూర్తవడంతో తప్పుకున్న సంస్థ
- సైన్స్, మ్యాథ్స్ టీచర్లకు బాధ్యతలు
- పనిభారంతో అటువైపు చూడని ఉపాధ్యాయులు
- నాలుగేళ్లుగా బోధకుల కరువు
- రూ.15 కోట్ల సామగ్రికి బూజు
- పట్టించుకోని విద్యా శాఖ
- సాంకేతిక విద్యకు విద్యార్థుల దూరం

9 లో..


పైసలిస్తేనే పదోన్నతి


- ఎయిడెడ్ పాఠశాలల్లో వసూళ్ల పర్వం
- టీచర్ల పదోన్నతికి ప్రభుత్వం ఆదేశం
- గడువు ముగిసినా స్పందించని యాజమాన్యాలు
- కాసులు ఇవ్వాల్సిందేనని పట్టు
- సీనియారిటీ, ఖాళీల జాబితా పంపకుండా జాప్యం

ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఎయిడెడ్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు నిరాశే ఎదురవుతోందా? అవసరాన్ని ఆసరా చేసుకొని పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయుల నుంచి వసూళ్లకు తెరలేపాయా? అంటే ఆయా వర్గాల నుంచి అవుననే వినిపిస్తోంది. ఈ నెల 14 లోపు పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినా ఇంతవరకు విద్యాశాఖాధికారులకు ఆయా పాఠశాలల యాజమాన్యాల నుంచి జాబితా అందకపోవడం విమర్శలకు తావిస్తోంది. అయితే ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాల్సిన విద్యాశాఖాధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.



వివరాలు 7లో..





సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్న కూరగాయల పంటలు

ప్రస్తుతం రైతన్నలు సేంద్రియ సేద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. రసాయనిక ఎరువులతో పండించిన పంటలను తినడం వల్ల ప్రజలు ఆనారోగ్యం పాలవుతున్నారు. దీనికి నివారణమార్గం సేంద్రియ వ్యవసాయం మాత్రమే. ఇందులో పెట్టుబడులు తగ్గి నాణ్యమైన దిగుబడులు వస్తాయని వ్యవసాయాధికారుల చెబుతున్నారు.

- వింజమూరు

- ఎరువులు, పెట్టుబడులు తక్కువ
- ఆనారోగ్యం నుంచి ప్రజలకు రక్షణ
- విషతుల్య ఆహారం నివారణ

'సేంద్రియం'తో నాణ్యమైన దిగుబడులు

సరైన అవగాహన లేకపోవడంతో సస్యరక్షణ మందులు, ఎరువులు విచక్షణారహితంగా వాడుతున్నారు. దీంతో పండించిన పంటలు విషతుల్యమవుతున్నాయి. వాటిని తింటున్న ప్రజలు ఆనారోగ్యం బారినపడుతున్నారు. ఇందుకు విరుగుడు సేంద్రియ వ్యవసాయమేనని గుర్తించారు. మండలంలో ఇప్పుడిప్పుడే సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. తక్కువ పెట్టుబడితో సహజ వనరులు ఉపయోగించి సేంద్రియ ఎరువులు, మందులు, కషాయాలు తయారు చేసుకోవచ్చు. వాటిని పంటలకు వాడి అధిక లాభాలు ఆర్జించవచ్చు. ద్రవ జీవామృతం, అమృతజలం, పంచగవ్య తదితర కషాయాలను పిచికారీ చేసి అధిక దిగుబడులను సాధిస్తున్నారు.

● సేంద్రియ వ్యవసాయమంటే..

సహజ వనరులైన సేంద్రియ పదార్థాలను ఉపయోగించి యాజమాన్య పద్ధతుల్లో పంటలను పండించే విధానమే సేంద్రియ వ్యవసాయం. రసాయనిక ఎరువులు, పురుగుమందులు, రసాయన శిలీంద్రనాశనులు, కలుపు మందులు, జన్యు మార్పిడి విత్తనాలు వాడకం ఎంతమాత్రం శ్రేయస్సు కాదు. ప్రకృతి ధర్మాలకు అనుగుణంగా సహజ వనరులతో సంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడమే దీని ముఖ్యఉద్దేశం.

● ఈ విధానంతో ఉపయోగాలు

సేంద్రియ వ్యవసాయం పరిసరాల మిత్రత్వానికి, కాలుష్య నివారణకు దోహదపడుతుంది. సహజ వనరులు ఇప్పటికిప్పుడు ఉపయోగపడడమే కాకుండా దీర్ఘకాల ప్రయోజనాల కోసం రాబోయే తరాల వారికి అందుబాటులో ఉంటాయి. ఈ ఉత్పత్తులు రంగు, రుచి, వాసన, నిల్వ ఉండే గుణం కలిగి ఉంటాయి. ప్రకృతి వనరుల్లో సమతుల్యత ఏర్పడి వాతావరణ సమతూకం ఏర్పడుతుంది. నేలలో తగినంత సేంద్రియ పదార్థం చేరడంవల్ల పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.



ఘనామృత తయారీలో రైతులు

● యాజమాన్య పద్ధతులు

అవసరమైన మేరకే దున్నడం, నేల కోతకు గురికాకుండా జాగ్రత్త పడడం, నేల, నీరు సంరక్షింపబడడం, వ్యవసాయంతోపాటు పశు పోషణకు ప్రాధాన్యతివ్వడం, పంటల మార్పిడి పాటించడం, పూర్తిగా కుళ్లిన సేంద్రియ ఎరువుల వాడకం, రసాయనాలు వాడకుండా సహజ వనరుల ద్వారా భూసారాన్ని పెంపొందించడం, పంట కోసిన తరువాత వినియోగదారునికి అందేంతవరకు ఉత్పత్తుల నాణ్యత చెడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చేయాలి.

● కంపోస్టు తయారీ

సేంద్రియ పదార్థాలు సూక్ష్మజీవుల చర్య ద్వారా కుళ్లి పోషకాలు విడుదలవుతాయి. కుళ్లే ప్రక్రియ త్వరగా జరగడానికి అనువైన పరిస్థితులు కల్పించడాన్ని కంపోస్టింగ్ అంటారు. ఈ పద్ధతి ద్వారా తయారైన ఎరువునే కంపోస్టింగ్ అంటారు.



వేప కషాయం తయారు చేస్తున్న రైతులు

● తయారీ విధానం

కంపోస్టు ప్లాంట్‌లో ఎప్పుడు తగినంత తేమ ఉంటే సూక్ష్మజీవులు అధికంగా వృద్ధి చెంది వ్యర్థ పదార్థాలు త్వరగా కుళ్లుతాయి. రెండు మీటర్ల వెడల్పు, ఒక మీటర్లు లోతు తగినంత పొడవుతో గొయ్యిని తీసి అందులో సేంద్రియ వ్యర్థ పదార్థాలను ఆరు అంగుళాల మందంగా నిలపాలి. దానిపై పేడ నీటిని, పశు మూత్రాన్ని చల్లాలి. తరువాత సూపర్‌ఫాస్ఫేట్‌ను చిలకరించి తిరిగి ఆరు అంగుళాల మందం మేరకు సేంద్రియ పదార్థాలను నింపాలి. తిరిగి అదేవిధంగా చేయాలి. దీంతో కంపోస్టు ఎరువు పూర్తిస్థాయిలో వాడకానికి అనువుగా తయారవుతుంది.

● వానపాముల ఎరువు తయారీ

మానవుడు వ్యవసాయం మొదలపెట్టక ముందు నుంచే నేలక్రమం తప్పకుండా దున్నబడేది. వానపాములు నేలలో సొరంగాలు చేస్తూ నేలపై ఆకులుఅలుములు నేలలో కలుపుతూ గుల్లగా చేస్తాయి. అందువల్ల వర్షపు నీరు బాగా ఇంకి వేర్లు బాగా లోతుగా చొరబడతాయి. వానపాములు నేలలోని సేంద్రియ పదార్థాలు తింటూ విసర్జించడంవల్ల వాటి శరీరంలో అనేక రకాలైన సూక్ష్మజీవుల చర్య వల్ల వానపాముల ఎరువుకు మంచి సారం కలుగుతుంది. తయారీకి నిర్ధేశించిన కొలతల ప్రకారం తొట్టెలను ఏర్పాటు చేసి అందులో కుళ్లిన పదార్థాలు, మొత్తని మట్టి వేయాలి. సుమారు వంద వానపాములను విడిచిపెట్టాలి. తడిగా ఉన్న పశువుల ఎరువు, పేడ అక్కడక్కడ ముద్దలుగా పెట్టాలి. దానిపై పట్టలను కప్పి ఉంచాలి. తడి ఆరకుండా వీటిని తడుపుతూ ఉండాలి. కొంతకాలానికి వానపాములు విసర్జించిన సూక్ష్మపోషకాలతో కూడిన ఎరువు తయారవుతుంది. ఈ ఎరువులను వాడడంవల్ల పంటలకు నాణ్యమైన దిగుబడి వచ్చే అవకాశముంది.



పొలంలో కషాయం తయారు చేస్తున్న రైతులు

● పంట వ్యర్థాల ఎంపిక

పంట వ్యర్థాల్లో ఉండే కార్బన్‌డయాక్సైడ్, నత్రజని మోతాదులను బట్టి కుళ్లడానికి పట్టే సమయం ఆధారపడి ఉంటుంది. తక్కువగా వీటి నిష్పత్తి ఉంటే త్వరగా కుళ్లుతుంది. ఎక్కువగా ఉంటే ఎక్కువ సమయం పడుతుంది.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

వ్యవసాయ రంగంలో రైతులు రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడేలా ప్రతి ఇంటికి సేంద్రియ వ్యవసాయం అవగాహన కలిగేలా ప్రయత్నిస్తాం.

- సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారి



సేంద్రియ వ్యవసాయమే భేష్

వర్మీకంపోస్టు, జీవామృతం, ఘనజీవామృతం తదితర సేంద్రియ ఎరువులు, పురుగుమందులు సొంతంగా తయారుచేసి వరి, కూరగాయలు, కంది తదితర పంటలు వేస్తున్నాం. ఈ సేంద్రియ ఎరువుల వల్ల పంట బాగా వస్తుంది.

- డీ.రామచంద్రారెడ్డి, రైతు

ప్రోత్సాహం, ప్రచారం అవసరం

సేంద్రియ వ్యవసాయంపై అధికారులు సరైన ప్రచారం చేయాలి. రైతులకు దాని గురించి అవగాహన లేదని, క్షేత్రస్థాయిలో పరిశీలించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, అధికారులు ప్రోత్సహిస్తే రైతులు సేంద్రియ వ్యవసాయంపై మొగ్గుచూపుతారు.

- జీ.రమణారెడ్డి, చాకలకొండ

కొలువుదీరుతున్న గణపయ్యలు

నెల్లూరు (సాంస్కృతికం) : వినాయక చవితికి నాలుగు రోజులు సమయముండగానే పలు సెంటర్లలో గణేష విగ్రహాలు కొలువుదీరుతున్నాయి. ప్రగతినగర్, లేక్వ్యూ కాలనీ, నిప్పో సెంటర్, ఆచారి వీధి, కాపువీధి, మండపాలవీధి, చిన్నబజారు, శివాజీ సెంటర్‌లతోపాటు పలు సెంటర్లలో భారీ విగ్రహాలు నెలకొల్పుతున్నారు.



శివాజీ సెంటర్‌లో..

ఉద్యోగపర్వం

వైద్య సేవలు మెరుగుపరచండి

● అరుంధతీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేవూరు రవికుమార్

"జిల్లా ప్రధాన కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు మెరుగుపరచాలని అరుంధతీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేవూరు రవికుమార్ ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఆర్.లక్ష్మీపతికి వినతిపత్రం అందించారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన లక్ష్మీపతిని కలిశారు. మెడికల్ కళాశాల, వైద్యశాలల్లో డాక్టర్‌ల కొరత తీవ్రంగా ఉందని తెలియజేశారు. మందులు అందుబాటులో లేవని, డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు."

- నెల్లూరు (క్యాంపస్)



లక్ష్మీపతికి పుష్పగుచ్ఛం ఇస్తున్న రవికుమార్

తమిళనాడుకు అభ్యుదయ రైతుల పయనం

నెల్లూరు (వ్యవసాయం) : జల వనరుల లభ్యత, వాటి సంరక్షణ, వినియోగంపై తమిళనాడులో జరిగే ఐదు రోజుల అంతర్రాష్ట్ర విజ్ఞాన యాత్రకు జిల్లాకు చెందిన 10 మంది అభ్యుదయ రైతులతో పాటు కొందరు అధికారులు సోమవారం పయనమయ్యారు. తమినాడు రాష్ట్రం ఉదగ మండలంలో ఐకార్ సంస్థ ఆధ్వర్యాన ఈ యాత్ర జరగనుంది. ఆత్మ ప్రాజెక్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనానికి ఆత్మ పీడీ ఆనందకుమారి పచ్చజెండా ఊపి వాహనాన్ని సాగనంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 6 వ్యవసాయశాఖ డివిజన్ల నుంచి అభ్యుదయ రైతులను ఎంపిక చేసి విజ్ఞాన యాత్రకు పంపామన్నారు. సాగు నీటి లభ్యత, సంరక్షణ, వినియోగంపై నిపుణులతో అవగాహన కల్పిస్తారని తెలిపారు. అక్కడ అవగాహన పొందిన వారు ఇక్కడ శిక్షణ ఇస్తారని తెలిపారు.



పచ్చజెండా ఊపుతున్న ఆత్మ పీడీ ఆనందకుమారి

ఎన్‌బీకేఆర్‌లో మళ్లీ ఉద్రిక్తత

● చైర్మన్ పదవిపై పోటాపోటీ

కోట: విద్యా సంస్థల చైర్మన్‌గా నేనంటే నానంటూ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, నేదురుమల్లి పద్మనాభరెడ్డి పోటీ పడటంతో సోమవారం మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జీవితకాలం చైర్మన్ నేనేనంటూ పద్మనాభరెడ్డి కరస్పాండెంట్ కుర్చీని ఆక్రమించే ప్రయత్నం చేయగా ఆ మేరకు కోర్టు నుంచి ఉత్తర్వులు అందితే తానే స్వచ్ఛందంగా తప్పుకుంటానని నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. దీంతో రాత్రి పొద్దుపోయే వరకు పద్మనాభరెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోనే ఉండి వెళ్లిపోయారు.

కోర్టు ఉత్తర్వులతో వస్తే స్వచ్ఛందగా తప్పుకుంటా..

తన పెద్దనాన్న నేదురుమల్లి పద్మనాభరెడ్డికి ఎన్‌బీకేఆర్ విద్యా సంస్థలకు కరస్పాండెంట్, హరిజన విద్యార్థి ఉదారక సంఘం చైర్మన్‌గా కొనసాగమని కోర్టు ఉత్తర్వులు ఇచ్చి ఉంటే తాను స్వచ్ఛందంగా తప్పుకోవడమే కాకుండా ఆయనను సాదరంగా ఆహ్వానిస్తానని నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. విద్యానగర్ ఎన్‌బీకేఆర్ కళాశాలల్లో సోమవారం రాత్రి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి విలేఖర్లతో మాట్లాడారు. ప్రశాంతమైన కళాశాల వాతావరణంలో ఇలాంటి ఆ సౌకర్య వాతారణ పరిస్థితులను సృష్టించడం మంచి పద్ధతి కాదన్నారు. ఆయన విద్యాసంస్థలో చైర్మన్‌గా కొనసాగేందుకు కోర్టు నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేవన్నారు. అలా ఉంటే బహిరంగంగా సూచించాలన్నారు. 2013 సంవత్సరంలో పద్మనాభరెడ్డి తాను చైర్మన్ అని కోర్టుకు వెళ్లారన్నారు. 2014లో ఆ అభియోగాన్ని పక్కన బెట్టి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో యథావిధిగా విద్యాసంస్థలు కొనసాగాలని స్పష్టంగా స్టేట్స్‌కో ఇచ్చిందన్నారు. దానిపై కూడా పద్మనాభరెడ్డి కోర్టుకు వెళ్లారన్నారు. 2015లో ఎలాంటి కోర్టు ఉత్తర్వులు లేకుండా కళాశాలలో పద్మనాభరెడ్డి ప్రవేశించి ఈ రోజులాగానే ఆ రోజు కూడా ఎవరెవరికో నియామక పత్రాలు ఇచ్చారన్నారు. ఆ తరువాత ఆయన వెళ్లిపోవడంతో ఆ నియామకాలు చెల్లని విషయం విదితమే అన్నారు. 2015 నుంచి 2017 వరకు కొత్తగా కోర్టు ఉత్తర్వులు ఏమైన ఇచ్చి ఉంటే ఆయన చూపాలన్నారు. కోర్టు నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఈ కొత్త నియామకాలు ఎలా చెల్లుబాటు అవుతాయని ప్రశ్నించారు. సమస్కారం లేకుండా ఆరేళ్లుగా కళాశాల డైరెక్టర్‌గా ఉన్న విజయకుమార్‌రెడ్డిని భౌతికంగా దుర్భాషలాడి ఇబ్బంది పెట్టడం హేయమైన చర్య అన్నారు. పద్మనాభరెడ్డి వయసుకు తగిన విధంగా ప్రవ ర్తించాలని, ప్రశాంతమైన వాతావరణంలో ఇలాంటి చర్యలకు పూనుకోవడం సమస్కారం కాదన్నారు.

నేనే జీవితకాలం చైర్మన్..

చట్టం ప్రకారం తాను బతికి ఉన్నంత కాలం ఎన్‌బీకేఆర్ విద్యా సంస్థలకు చైర్మన్‌గా కొనసాగాలని, అందుకు విరుద్ధంగా ప్రస్తుతం జరుగుతుందని నేదురుమల్లి పద్మనాభరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విద్యాసంస్థల కరస్పాండెంట్ కుర్చీలో రెండవ సారి కూర్చున్నారు. ఆయనతో పాటు ఆయన కుమారుడు నేదురుమల్లి రంజన్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకున్నారు. హరిజన విద్యార్థి ఉదారక సంఘం పేరుతో ఎంబీకేఆర్ విద్యా సంస్థలు ఉన్నాయన్నారు. ఈ సంస్థలకు మొదటి నుంచి తాను చైర్మన్‌తో పాటు కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్నానన్నారు. అయితే నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి దౌర్జన్యంగా విద్యా సంస్థలోకి ప్రవేశించి తాను చైర్మన్ అని పెత్తనం చలాయిస్తున్నారన్నారు. తాను చైర్మన్ హోదాలో కొత్తగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా మోహనయ్యను నియామించానని తెలిపారు.

రాపూరు డిగ్రీ కళాశాలలో విచారణ

రాపూరు: రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన అవకతవకలపై సోమవారం గుంటూరు రీజనల్ జాయింట్ డైరెక్టర్ వరప్రసాద్ విచారణ చేపట్టారు. ఇక్కడ గతంలో యూజీసీ నిధులు దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టారు. గతంలో ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వరప్రసాద్, ప్రస్తుత ప్రిన్సిపాల్ దేవకుమారి, అధ్యాపకులు విచారణకు హాజరయ్యారు. ఈ విషయమై ఆర్జేడీ మాట్లాడుతూ విచారణ పూర్తి చేసి మూడు రోజుల్లో వివరాలు అందిస్తామని విలేఖరులకు తెలిపారు.


కళాశాలలో విచారణ చేపడుతున్న ఆర్‌జేడీ

కార్పొరేట్‌కు దీటుగా

ప్రభుత్వ వైద్యశాలలో సేవలు

ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఆర్.లక్ష్మీపతి

నెల్లూరు (క్యాంపస్) : కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.లక్ష్మీపతి చెప్పారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు మూడున్నరేళ్ల పాలనలో వైద్య రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. పేదలకు మంచి వైద్యం అందించే దిశగా రెండు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాలు, పారిశుధ్యం, మందుల కొనుగోలు వంటి వాటి కోసం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలలలో ఓపీల సంఖ్య అధికంగా పెరిగిందని, దీన్నిబట్టి ప్రభుత్వ వైద్యశాలల స్థాయి అర్థం చేసుకోవచ్చన్నారు. త్వరలోనే మహా ప్రస్థానం పథకాన్ని అమలులోకి తీసుకొస్తున్నామని, వైద్యశాలల్లో మరణించిన వారి మృతదేహాలను ఈ పథకం ద్వారా ఇళ్లకు పంపించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం బీజేపీ నాయకులు లక్ష్మీపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, పెద్ద రోశయ్య, నగరాధ్యక్షుడు మండవ ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరి, నాయకులు శ్రీనివాసగౌడ్, మిడతల రమేష్, కందుకూరు సత్యనారాయణ, కె.మధు, గిరికుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. కాగా, నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నూతన విభాగాన్ని సోమవారం ఆర్ లక్ష్మీపతి పరిశీలించారు. ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన పరికరాలు కూడా ఆయన పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.


లక్ష్మీపతిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

నిరుపేదలకు శ్రీవారి దివ్యదర్శనం

కావలిరూరల్: కావలి, రూరల్ మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలలోని నిరుపేదలకు దేవాదాయ ధర్మదాయశాఖ తిరుమల శ్రీవారి దర్శనాన్ని కల్పిస్తుందని సమరసత సేవా సంస్థ మండల ధర్మ ప్రచారక్ కాటంగారి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 7 గంటలకు పట్టణంలోని కలుగోళమ్మ ఆలయం నుంచి మూడు ఆర్టీసీ బస్సులు 135 మంది భక్తులతో మూడు రోజుల పాటు తిరుమల, తిరుచానూరు, ఒంటిమిట్ట, శ్రీశైలం, నర్రవాడలకు ఉచితంగా తీసుకువెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. పేద హిందువులకు దైవదర్శనం కల్పించడం కోసం దేవదాయ ధర్మదాయశాఖ ఈ ఏర్పాటు చేసిందన్నారు.

• ఇంటర్వ్యూ



ఆర్టీసీ రాయితీలు వినియోగించుకోండి

అసిస్టెంట్ మేనేజర్ బసవయ్య

? : ఆర్టీసీ ఇస్తున్న రాయితీలేంటి.

! : విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు, తెల్లరేషన్‌కార్డు ఉన్నవారికి వనితా ప్యామిలీ కార్డు రాయితీపై అందిస్తున్నాం.

? : వనితా ప్యామీలీ కార్డుకు ఎంత కట్టాలి.

! : రూ. 100లు కట్టి వనితా ఫ్యామిలీ కార్డు పొందవచ్చు.

? : ఈ కార్డు ఎంత మందికి వర్తిస్తుంది.

! : కుటుంబంలో ఐదుగురు సభ్యులకు ఈ కార్డు వర్తిస్తుంది.

? : ప్యామిలీ సభ్యులకు విడివిడిగా కార్డులు ఇస్తారా.

! : కార్డుకు రూ. 20 చొప్పన చెల్లించి కుటుంబ సభ్యులు విడివిడిగా కార్డులు తీసుకోవచ్చు.

? : ఈ కార్డును ఏ రకం బస్సులకు ఉపయోగించవచ్చు.

! : 10 శాతం రాయితీతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎక్కడ నుంచి ఎక్కడికైన ప్రయాణించవచ్చు.

? : అదనపు సౌకర్యాలు ఏమైనా ఉన్నాయా

! : లక్ష రూపాయల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారు.

? : వనితా కార్డు ఎలా పొందాలి.

! : తెల్ల రేషన్‌కార్డు జెరాక్స్ కాపీతో ప్యామిలీ గ్రూపు ఫొటోలు, లేక విడివిడి ఫొటోలతో వచ్చి కార్డు పొందవచ్చు.

- కావలిటౌన్

సినిమా గైడ్

కావలి

మానస :	ఫిదా
లత ఏ/సీ :	ఆనందో బ్రహ్మ
స్రవంతి:	జయ జానకి నాయకా
ఎస్పీ వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాసుపత్రులు

- ఏపీఎం ఎస్ఐడీ చైర్మన్ లక్ష్మీపతి

కావలిటౌన్: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాసుపత్రులు పటిష్ఠ పరుస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆర్ లక్ష్మీపతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్య, వైద్యంతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని గతంలో ప్రభుత్వాసుపత్రులకు వెళ్లేందుకు ప్రజలు భయపడేవారని ప్రస్తుత ఆ పరిస్థితి లేదన్నారు. ప్రతి ప్రభుత్వాసుపత్రిలో మూడు నెలలకు సరిపడ మందులు అందుబాటలో ఉంటున్నాయన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతుల కల్పన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తికొండ కిషోర్ ప్రతిపాదన మేరకు కావలి ఆసుపత్రిలో డయాలిస్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుకూరి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో లక్ష్మీపతికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు పాదర్తి నాగరాజు, ద్రోణాదుల వెంకటరావు, బీజేపీ నేతలు మస్తాన్, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎం ఎస్ఐడీ చైర్మన్ లక్ష్మీపతి

పంచభూతేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కావలిరూరల్: కావలిరూరల్ మండలం గౌరవరంలో వేంచేసిన పార్వతీ సమేత పంచభూతేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య శ్రావణ మాస ఆఖరి సోమవారం కావడంతో స్వామివారి ఆలయాలన్ని పచ్చతోర ణాలతో ముస్తాబు చేసి విశేష పూజలు చేశామని ఆలయ అర్చకులు కచ్చి వెంకటశివకుమార్ తెలిపారు. ఉదయం పంచాంబృతాభిషేకం, సాయంత్రం పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తీర్థప్రసాదలు స్వీకరించారు

ఆదుపులో పేకాటరాయుళ్లు

కావలి(క్రైం): కావలి గాయత్రినగర్ ప్రధానవీధిలోని ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న నలుగురిని 1వపట్టణ ఎస్ఐ నాగరాజు సోమవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.14,650 స్వాధీనం చేసుకున్నారు.

ఎస్ఐ కొట్టాడని ఫిర్యాదు

కావలి(క్రైం): సివిల్ కేసులో జోక్యం చేసుకుని తన భర్తను, తనను కొట్టి, భర్తను తప్పుడుకేసులో ఇరికించాడని ఎస్ఐ ముత్యాలరాజుపై దుత్తలూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన భోగ్యం వెంకటప్రసాద్‌రావు భార్య భోగ్యం శ్రీలక్ష్మి కావలి డీఎస్పీ రాఘవరావుకు సోమవారం సాయంత్రం ఫిర్యాదుచేశారు. తిమ్మాపురం గ్రామస్థులతో కలసి వచ్చిన ఆమె డీఎస్పీ రాఘవరావును ఆయన కార్యాలయంలో కలసి ఎస్ఐ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

చీటింగ్ కేసులో నిందితుడి అరెస్టు

కావలి(క్రైం): కేబుల్ టీవీ కనెక్షన్ల పంపకాల్లో మోసం చేశారని షేక్ హజరత్‌ని రెండో పట్టణ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. కావలి పట్టణానికి చెందిన వెంకటరామిరెడ్డి, హజరత్ భాగస్వామ్యంలో కేబుల్ టీవీని నడుపుతుండగా కనెక్షన్ల విషయంలో మోసం చేసినట్లు వెంకటరామిరెడ్డి ఫిర్యాదు చేయగా హ జరత్‌ను అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

48 పందుల కాల్చివేత

కావలి(క్రైం): కావలిలో పందుల కాల్చివేత కార్యక్రమం సోమవారం కూడా కొనసాగింది. 48 పందులను కాల్చివేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. యజమానులు పందులను పట్టణానికి దూరంగా తరలించాలని చెప్పామని, వారు పట్టించుకోక పోవడంతో పందులను కాల్చివేసే కార్యక్రమం చేపట్టామన్నారు. వారం రోజుల్లో పట్టణానికి దూరంగా పందుల పెంపకానికి స్థలాన్ని కేటాయిస్తామన్నారు.

కొత్త పింఛను వద్దని గోడపత్రిక ఆవిష్కరణ

కావలిటౌన్: కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏపీసీపీఎస్) సోమవారం ప్రభుత్వాసుపత్రిలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మహిళా విభా గం కార్యదర్శి ఎస్‌కె ఆయేషా బేగం మాట్లాడుతూ ఏపీసీపీ ఎస్ఈఏ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న విజయవాడలో జరగనున్న మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గోడ పత్రికలను ఆవిష్కరించి ఉద్యోస్తులను సమాయత్తం చేస్తున్నామన్నారు. విజయవాడలోని పుచ్చలపల్లి కళాక్షే త్రంలో విషబ్ హజరత్తయ్య బాలికోన్న పాఠశాల వరకు జరిగేభారీ ర్యాలీలో ఉ ద్యోగులందరు పాల్గొనాలని కోరారు. కొత్త పింఛను విధానంతో ఇబ్బందులు, పాత పింఛను విధానం అమలుపై చర్చిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీధర్, పరంజ్యోతి, ముఖ్య అతిథులుగా పాల్గొని గోడ పత్రికలను ఆవిష్కరించారు. కావలి మండల నాయకులు పి మురాజ్, సభ్యులు పాల్గొన్నారు.

పరీక్ష విధానంపై ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

కావలిరూరల్: కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యా యులకు టెలీకాన్ఫరెన్స్ జరిగింది. ప్రధానోపాధ్యాయులు జీవీ రంగాచార్యులు మాట్లాడుతూ అభ్యాసన ఫలితాలు, అక్టోబర్‌లో జరగబోయే నాస్ పరీక్ష విధానంపై బోధన పద్ధతులను టెలీకాన్ఫరెన్స్ ద్వారా వివరించారన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఎస్సీఈఆర్‌టీ(స్టేట్ కౌన్సిల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ట్రైనింగ్) ప్రొఫెసర్ రాజ్యలక్ష్మీ, టీవీఎన్ రమేష్ తదితరులకు టెలీ అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమంలో చెన్నాయపాలెం, నందిమపురం, పాముగుంటపాలెం, ప్రధానోపాధ్యాయులు రంగాచార్యులు, కె.నరసింహారావు, లక్ష్మీ, ఉపాధ్యాయులు జి. చిట్టిబాబు, సీహెచ్ రమణయ్య, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగేంద్ర, సీఆర్‌పీ మాధవ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించండి

కావలిటౌన్: ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ కె. విజయకుమార్‌రెడ్డి విద్యుత్‌శాఖ అధికారులు. సిబ్బందికి సూచించారు. సోమవారం సబ్‌డివిజన్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆయన అధికారులతో సమావేశమయ్యారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి, విద్యుత్ సమస్యలపై, రెవెన్యూ వసూళ్లపై ప్రధానంగా చర్చించారు. అనంతరం తుమ్మలపెంట,బోగోలు సబ్‌స్టేషన్లను తనికీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో డీఈ. రాఘవేంద్ర, ఏడీఈ కె.సురేష్, ఏఈలు నరసింహరావు, తీర్థం రెడ్డి, గోవిందరెడ్డి, ఎఎఒ చింపురయ్య, సబ్‌ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ముంగిట్లో ఆర్టీసీ సేవలు

కావలిటౌన్: దివ్యాంగుల ముంగిట్లో ఆర్టీసీ సేవలన్న నినాదంతో ఆర్టీసీ ముందుకు సాగుతోందని కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ బసవయ్య తెలిపారు. సోమవారం డీఎం కార్యాలయంలో దివ్యాంగుల సేవా సంస్థ అధ్యక్షుడు టీసీ మాల్యాద్రినాయుడుతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులయిన దివ్యాంగులకు రాయతీ పాస్‌లు ఆగస్టు నెలలో వివిధ మండలాల్లో ఇస్తామని దివ్యాంగులు ఫొటోలు, సదరన్ కార్డు, ఆ ధార్‌కార్డు తీసుకురావాలన్నారు. దివ్యాంగులు కావలి రాలేరని వారి ఇంటివద్దనే ఆర్టీసీ సేవలు అందిస్తామన్నారు.ఈ నెల 23 దగదర్తి మండలం, 24 కొండాపురం మండలం, 25 కావలి మండలం, 26 కలిగిరి మండలం, 27 బోగోలుమండలం, 28 జలదంకి మండలాల్లో దివ్యాంగుల పాస్‌లతో పాటు తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 10 శాతం రాయితీ తో కూడిన వనితాకార్డులను ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఇస్తారన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎంయూ డిపో కార్యదర్శి మస్తాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ బసవయ్య



ఆర్డీవోను అభినందిస్తున్న టీడీపీ నాయకులు

ఆర్డీవో దృష్టికి నివేశన స్థలాల సమస్యలు

కావలి: కావలిలో ఇళ్ల నస్థలాల సమస్యలు పరిష్కరించాలని టీడీపీ నేతలు ఆర్డీవో భక్తవత్సలరెడ్డిని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్డీవో ఉత్తమ సేవా అవార్డును అందుకున్న సందర్భంగా ఆయనను సోమవా రం ఆర్డీవో చాంబర్‌లో కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రజల అభిమానం, సహాయసహకారాలతోనే పాలన సజావుగా సాగుతుంద న్నారు. అనంతరం టీడీపీ నాయకులు ఇళ్ల స్థలాల సమస్యను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. గతంలో పట్టణంలో అన్నపుగుంట నుంచి పాపిరెడ్డి చెరువు వరకు వరవ కాలువకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి వారికి స్థలాలు ఇచ్చారన్నారు. గతంలో ఆ స్థలాలు కొందరి ఆక్రమణలలో ఉండటంతో వివాదాలు ఏర్పడుతున్నాయన్నారు. దీని పై స్పందించిన ఆర్డీవో త్వరలో ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరైన వారందరికి వారి కుటుంబ సభ్యుల వివరాల ను సేకరించి ఆధార్‌ను అనుసంధానం చేస్తే వివాదాలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తి కొండ క్రిషోర్, జ్యోతి బాబూరావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, కవితా ప్రసా ద్, కొమరా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

దాడి చేశారని ఫిర్యాదు

దగదర్తి: మండలంలోని కాట్రాయపాడు గ్రామానికి చెందిన గన్నవరపు పద్మ కుటుంబ స భ్యులపై అదే గ్రామానికి చెందిన కంచర్ల రమేష్, కంచర్ల రామూర్తి, కంచర్ల దొరసానమ్మ, కంచర్ల రమణమ్మ, కంచర్ల కల్యాణి, కంచర్ల నాగయ్య దాడి చేశారని బాధితురాలు దగదర్తి పోలీసుస్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు ఫిర్యాదు తీసుకున్నారేగానీ కేసు నమోదు చేయలే దు. ఈ విషయమై ఎస్ఐ విజయశ్రీనివాస్‌ను వివరణ కోరగా పూర్తి స్థాయిలో విచారణ అనంత రం కేసు నమోదు చేస్తామన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

దగదర్తి: మండలంలోని తడకలూరు గ్రామంలో గిరిజన కాలనీలో స్థానిక ఏఎన్ఎం ఆధ్వర్యంలో సోమవారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచు జలదంకి శ్రీహరినాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏఎన్ఎం హైమావతి మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చి నీటిని తాగాలని, తాజా ఆహార పదార్థాలను తీసుకుకోవాలన్నారు. అనారోగ్యం పాలైనపుడు అశ్రద్ధ చేయకుండా సమీపంలోని వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవిచంద్ర, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

బొట్లగుంట అభివృద్ధి పనులు పరిశీలించిన అధికారులు

కావలి: కావలి ఉదయగిరి రోడ్డు పక్కనే ఉన్న బొట్లగుంట అభివృద్ధి పనులను సోమవారం సాయంత్రం అధికారులు ప రిశీలించారు. బొట్లగుంట బ్యూటీఫికేషన్‌లో భాగంగా సుమా రు కోటి రూపాయలతో అభివృద్ధి చేసేందుకు అక్కడున్న ఆక్రమణలు, చెట్లతొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆక్రమణల తొలగింపు విషయమై హద్దులు నిర్ధారించేందుకు కావలి ఆర్డీవో ఐ భక్తవత్సలరెడ్డి, తహసీల్దార్ కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు, డీఈ మదర్‌సా ఆలీ, టీపీవో రాజశేఖర్ సర్వేయర్ శ్రీనివాసులరెడ్డి తదితరులు అక్కడ పనులను పరిశీలించి హద్దులు చూపించారు. ఆర్డీవో మాట్లాడుతూ బొట్లగుంట చుట్టూ ట్రాక్ బండకు అడ్డంగా ఉన్న ఇళ్లలో కొంత భాగాన్ని తొలగించి ట్రాక్ బండ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అక్కడ మద్యం దుకాణం వెనుక భాగంలో ఉన్న రూంలను తొలగించారు. త్వరలో మద్యం దుకాణం కూడ అక్కడ నుంచి మరో ప్రాంతానికి మార్చాలని నిర్వాహకులకు తెలిపారు. బొట్లగుంట ట్రాక్‌బండ్‌కు అడ్డుగా వస్తున్న విద్యుత్ స్తంభాలను కూడ మార్చాలని ట్రాన్స్‌కో అధికారులను ఆర్డీవో కోరారు. బొట్లగుంటను పూర్తిగా అభివృద్ధి చేసి చిన్నసైజు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు ప్రణాళికలను రూపొందించారన్నారు.


పనులు పరిశీలిస్తున్న అధికారులు, తదితరులు

ప్రజా విజ్ఞప్తుల దినానికి 27 వినతులు

దగదర్తి: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినానికి 27 వినతులు వచ్చాయని తహసీల్దార్ జయప్రకాష్ తెలిపారు. ఈ వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత వీఆర్వోలను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవీంద్ర, సీనియర్ అసిస్టెంట్ బరత్, సర్వేయర్ రాము, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురంలో తొమ్మిది వినతులు


అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ప్రమీల

కొండాపురం: ప్రజావిజ్ఞప్తుల దినం సందర్భంగా సోమవారం 9 వినతులు అందాయని తహసీల్దార్ ప్రమీల తెలిపారు. కలెక్టర్‌తో నేరుగా జరిగే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కే.వీ రమణారావు, ఎంపీడీవో వీ. నాగరాజకుమారితో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కుటుంబసభ్యుడిగా నమోదు చేయాలని 1, పట్టాదారు పాసుపుస్తకం కోసం 1, అడంగల్‌లో పేరుమార్చాలని 7 అర్జీలు అందాయన్నారు. పరిష్కారం కోసం సంబంధిత గ్రామ వీఆర్వోలకు అర్జీలు అందచేశామని ఆమె తెలిపారు.

ఉపాధి కూలి ఇవ్వాలని ధర్నా

కావలిటౌన్: ఉపాధి కూలీలకు నగదు చె ల్లించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డ్వామా పీడీ హరిత, తహసీల్దార్ కృ ష్ణారావులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి తాళ్ళూరి మాల్యాద్రి మాట్లాడుతూ కావలి మండల పరిధిలోని మన్నంగిదిన్నె, ఆనెమడుగు, సర్వాయపాలెం, గౌరవరం, చలంచర్ల గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు ఇంత వరకు నగదు చెల్లించలేదన్నారు. కావలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన ప్రకారం 150 రోజులు పని కల్పించాలని జ్వర పీడితులకు వైద్య సాయం అందించాలని మినరల్ వాటర్ క్యాన్లు ఇంటికి రెండు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో పందులు దోమల బెడద ఎక్కువగా ఉందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు,. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి టీ పెంచలయ్య, పీ. కాలేషా, అమీర్‌బాష, జాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం ధర్నా

బిట్రగుంట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రచారం, ఆర్భాట ప్రకటనలకు పరిమితమయ్యాయని సీపీఎం మండల అధ్యక్షుడు నరహరి ఆరోపించారు. మూడేళ్లుగా ఈ ప్రభుత్వాలు ప్రజలకు చేసింది శూన్యమన్నారు. బోగోలు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. గ్రీవెన్ సెల్‌లో ఇన్‌చార్జీ తహసీల్దార్ జూలియాబాయ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బోధనాభ్యసన కృత్యాలు ఎంతో ముఖ్యం


మాట్లాడుతున్న అవధాని సూర్యనారాయణమూర్తి

కొండాపురం: గణిత బోధనలో బోధనాభ్యసన కృత్యాలకు ఎంతో ప్రాముఖ్యం ఉందని అవధాని సూర్యనారాయణమూర్తి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆదర్శపాఠశాలలో బోధనాభ్యసన కృత్యాలపై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. రాష్ట్రపతి నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఆయన సమస్య, వారగణన, దత్తాంకం, నిషిద్ధాంకం, మనస్సంకల్పం, ఘనమూలం, ఆవృతదశాంకం, సరసప్రసంగం తదితర ఎనిమిది అంశాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు పెన్ను, పేపరు ఉపయోగించకుండా క్షణాల్లో సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమం పూర్తయిన అనంతరం అంతకుమునుపు ఎవరెవరు ఏఏ ప్రశ్నలు అడిగారో తిరిగి అవధాని చెప్పడంతో కరతాళ ధ్వనులు మిన్నంటాయి. విద్యార్థులతో సదస్సులు నిర్వహించి వారి సృజన వెలికితీయడం ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులలో జ్ఞాపకశక్తిని పెంచేందుకు గణితంపై వారిలో ఉన్న కష్టాన్ని ఇష్టంగా మార్చేందుకు పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సరస శ్రీనివాసకుమార్ సొంత నిధులతో కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకుమార్, సర్వశిక్ష అభియాన్ ఏఎస్‌వో పీ.వీ.రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, మండలపరిధిలోని అన్ని పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్వోబీ మెట్లు నిర్మించాలి

కావలి: స్థానిక ఉదయగిరి రోడ్డుపై ఉన్న ఆర్వోబీ ట్రాక్‌కు తూర్పు వైపున ఉన్న మెట్లు గతంలో తొలగించినందున వాటి స్థానంలో కొత్తవి నిర్మించి ప్రమాదాలు జరగకుండా చూడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు కె. భాస్కర్ కోరారు. సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు కావలి ఆర్డీవో ఐ భక్తవత్సలరెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. వంతెనకు మెట్లు లేనందు వలన విద్యార్థులు కళాశాలలకు వెళ్ళేందుకు రైల్వే ట్రాక్‌ను దాటుతున్నారని దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో అక్కడ గూడ్సు రైలు ఆగి ఉండడంతో విద్యార్థులు కళాశాలలకు వెళ్లే సమయం దాటి పోతుండవతో గూడ్సు రైలు కింద దూరి పోతూ ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి మెట్లు నిర్మించి ప్రమాదాలను నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మనోజ్, పవన్, నవీన్, వినయ్, నాని, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ఉపాధ్యాయులకు శిక్షణ

కొండాపురం: నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కే.రవికుమార్ మాట్లాడుతూ అక్టోబర్ మొదటి వారంలో జాతీయస్థాయిలో విద్యార్థుల సర్వే జరుగుతుందన్నారు. దీనిపై ఉపాధ్యాయులు పాటించవలసిన నియమాలపై ప్రభుత్వం టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తుందన్నారు. మండలంలో ప్రాథమిక స్థాయిలో 137 మంది ఉపాధ్యాయులుండగా మొదటిరోజు 60 మంది శిక్షణలో పాల్గొన్నారు. మంగళవారం మిగిలిన ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందని, బుధవారం ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారన్నారు. అలాగే ఇటీవల జరిగిన బదిలీలలో మండలం నుంచి 42 మంది సాధారణ బదిలీపై, మరో ముగ్గురు ప్రిపరెన్షియల్ కేటగిరీ కింద బదిలీపై బయటకు వెళ్లారన్నారు. ఇప్పటివరకు 42 మంది మండలానికి బదిలీపై వచ్చారనీ ఆయన తెలిపారు. ఇద్దరు బదిలీ ఆర్డర్లు పొందినప్పటికీ ఇంకనూ మండలంలో జాయిన్ కాలేదన్నారు. రేషనలైజేషన్‌లో భాగంగా పొట్టిపల్లి, గుడవళ్లూరు పాఠశాలల్లో రెండు పోస్టులు తొలగిపోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.


టెలికాన్ఫరెన్స్‌కు హాజరైన ఉపాధ్యాయులు

రాయితీ రుణాలకు రేపు ఇంటర్వ్యూలు

దగదర్తి: మండలంలోని 2017- 18 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ రాయితీ రుణాలకు బుధవారం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టి. పరంధామయ్య సోమవారం తెలిపారు. రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో హాజరు కావాలన్నారు. ఈ ఇంటర్వ్యూలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొంటారని, కనుక లబ్దిదారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

కొండాపురం: 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ రుణాల లబ్ధిదారుల ఎంపిక 23వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో వీ.నాగరాజ.కుమారి తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని గతంలో దరఖాస్తుచేసుకున్నవారు కులము, ఆధార్, రేషన్‌కార్డు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు పాస్‌పోర్టుసైజ్ ఫోటోతో దరఖాస్తుదారులు హాజరుకావాలన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడటం చట్టరీత్యా నేరం

కొండాపురం: ఈవ్‌టీజింగ్‌కు పాల్పడడం చట్టరీత్యా నేరమని కొండాపురం ఎస్ఐ రమేష్‌బాబు హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి జూనియర్లు, సీనియర్లు కలసి మెలసి ఉండాలన్నారు. సెల్‌ఫోన్ వాడకం తగ్గించి విద్యలో రాణిస్తే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందన్నారు. అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే తమ దృష్టికి తీసుకువచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి భా దితులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యకమ్రంలో కళాశాల ప్రిన్సిపాల్ వేదవతి, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు ఫోర్జరీ చేశారు!

నెల్లూరు (క్రైం) : సోమవారం నెల్లూరులో పోలీస్ గ్రీవెన్స్‌లో అధికారులకు పలువురు బాధితులు అర్జీలు ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ 1, 2లు శ్రీనివాసులు, సుధాకర్ ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు.

కొండాపురం మండలంలోని గొట్టిగుండాల గ్రామానికి చెందిన విజయ భూ సమస్యపై అర్జీ ఇచ్చింది. గ్రామంలో తనకున్న 19 సెంట్ల భూమిలోని తొమ్మిది అంకణాలలో ఇల్లు నిర్మించుకున్నానని, ఈ భూమికి సంబంధించిన కంప్యూటర్‌లో అడంగల్, 1-బీ కూడా ఉన్నాయంది. అయితే అదే గ్రామానికి చెందిన పావులూరి ఆదినారాయణ, పావులూరి బాల చెన్నమ్మ, వింజం చెన్నకృష్ణయ్య, ఆదెమ్మ, బ్రహ్మానాయుడు, వెంగమ్మ నకిలీ డాక్యుమెంట్లు పుట్టించి తన స్థలాన్ని ఆక్రమించుకుని అదేమని ప్రశ్నించిన తనపై దౌర్జన్యం చేస్తున్నారని, దీనిపై పూర్తి విచారణ చేసి న్యాయం చేయాలని ఆమె అధికారులకు అర్జీ ఇచ్చింది.

వినాయక చవితికి

నిబంధనలు పాటించాల్సిందే!

● విగ్రహ కమిటీలదే పూర్తి బాధ్యత ● అతిక్రమిస్తే చర్యలు ● పోలీసుల హెచ్చరిక

నెల్లూరు (క్రైం) : వినాయక చవితికి పోలీసుశాఖ పెట్టిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. ఇందుకు విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీలు పూర్తి బాధ్యత వహించాలి. అతిక్రమిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

- వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించే నిర్వాహకులు కమిటీలుగా ఏర్పడి సంబంధిత అధికారుల వద్ద అనుమతి తీసుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీలే పూర్తి బాధ్యత వహించాలి.
- నిర్వాహకులు విగ్రహాలకు సంబంధించిన ఎత్తు, నిమజ్జన తేదీ, నిమజ్జనం రూటు, నిమజ్జనం జరిగే ప్రదేశం తదితర వివరాలన్నీ కూడా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో తెలియచేయాలి. డీఎస్పీ కార్యాలయంలో అనుమతి తీసుకునే సమయంలో అన్ని వివరాలు తెలియపరచాలి.
- విగ్రహాలు ప్రతిష్ఠించే స్థలాలు వివాదస్థలం కాకుండా ఉండాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉండాలి. ప్రార్థనామందిరాలకు వెళ్లే దారిలో విగ్రహాలు ఉండకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వినాయక మండపాల్లో నిర్వాహకుల పేర్లు, కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, అడ్రస్‌లు ఏర్పాటు చేయాలి.
- ట్రాన్స్‌కో నుంచి తప్పనిసరిగా తాత్కాలిక విద్యుత్ కనెక్షన్‌కు అనుమతి తీసుకోవాలి.
- ప్రతి మండపం వద్ద కనీసం ఇద్దరు వ్యక్తులు వలంటీర్లుగా, కమిటీ సభ్యులు 24 గంటలు ఉండేలా చూసుకోవాలి.
- చవితి చందాలు బలవంతంగా వసూలు చేయరాదు.
- రోడ్డుమీద షామియానాలు, డెకరేషన్లతో ప్రజలకు అంతరాయం కలిగించకూడదు.
- విగ్రహాల వద్ద చిన్న స్పీకర్లు పెట్టుకుని తక్కువ సౌండ్ వినియోగించా లి. రాత్రి 10 గంటలలోపు అన్ని కార్యక్రమాలు పూర్తి చేయాలి. ఆసుపత్రి , విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న సమయంలో విగ్రహాల వద్ద వారికి ఇబ్బందులు కలగకుండా లౌడ్ స్పీకర్లు వినియోగించాలి.
- విగ్రహాల వద్దకు వచ్చే స్త్రీలు అప్రమత్తంగా ఉండేలా దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌ల గురించి వారిని మైక్‌లలో అప్రమత్తం చేస్తూ ఉండాలి. పోలీసుల నిఘా కూడా ఉంటుంది.
- అల్లరిమూకలు, ఆకతాయిలు, ఈవ్‌టీజర్స్‌పై నిఘా ఉంచి స్త్రీలకు, యువతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.
- ఇతర మత పెద్దలతో కూడా చర్చించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరమత సహనం పాటించాలి.
- నిమజ్జనం సమయంలో మద్యం సేవించకూడదు. బాణసంచా పేల్చకూడదు.
- ఊరేగింపులో అందరి పేర్లను కమిటీ సభ్యుల వద్ద ఉంచుకోవాలి. స్త్రీలను, పిల్లలను నిమజ్జనం ప్రదేశంలోకి రాకుండా చూసుకోవాలి.
- నిమజ్జనం సమయంలో నిర్వాహకులు పూర్తిగా పోలీసులకు సహకరించాలి.
- ప్రతి విగ్రహానికి కూడా ఊరేగింపు సమయంలో ఒక కానిస్టేబుల్ ఉంటాడు.
- విగ్రహ మండపాల వద్ద, ఊరేగింపుల సమయాల్లో రికార్డు డాన్సులు, అశ్లీల నృత్యాలు ఉండకూడదు.
- విగ్రహాల వద్ద భక్తికి సంబంధించిన పాటలు, హిందూ సాంప్రదాయ బద్ధమైన నృత్యాలకు మాత్రమే పోలీసులు అనుమతి ఇస్తారు.
- విగ్రహాల వద్ద పాయింటు పుస్తకాన్ని ఏర్పాటు చేయాలి. వాటిని రాత్రి, పగలూ గస్తీ తిరిగే పోలీసులు ప్రతిరోజూ పాయింటు పుస్తకంలో సంతకాలు చేస్తారు.
- నిమజ్జనం జరిగే ప్రదేశంలో తగినన్ని క్రేన్స్, విద్యుత్ ఏర్పాట్లు, జనరేటర్‌లను సంబంధిత అధికారులు ఏర్పాటు చేస్తారు.
- ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంచుతారు.
- నీటిపారుదలశాఖ కూడా నిమజ్జనానికి కావాల్సిన నీటిని సమృద్ధిగా విడుదల చేస్తుంది.
- విగ్రహాలు వీలైనంత చిన్నవిగా, మట్టితో తయారు చేసినవై ఉండే బాగుంటుంది.
- నిమజ్జనానికి వచ్చేవారు పాత చెక్‌పోస్టు నుంచి వచ్చి నిమజ్జనం పూర్తయిన తరువాత అదే రూటులో వెనుతిరగకుండా రంగనాయకుల పేట రూటులో వెళ్లిపోవాలి.



రైలుకిందపడి ఒకరి బలవన్మరణం



పట్టాలపై మృతదేహం

నెల్లూరు (క్రైం) : ఓ వ్యక్తి రైలుకింద పడి బలవన్మరణం చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు 45 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి ఆదివారం రాత్రి వర్షంలో గొడుగు వేసుకుని ఎస్-2 ఎదురుగా ఉన్న రైలు పట్టాల వద్దకు చేరుకున్నాడు. అక్కడే మద్యం సేవించి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం ఉదయం పట్టాలపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. హెచ్‌సీ జోసఫ్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించాడు. మృతుడు ఒంటిపై తెల్లచొక్కా, సిమెంటురంగు లుంగీ ధరించి ఉన్నాడు. కొంత దూరంలో పచ్చగొడుగు, వాటర్‌బాటిల్ లభ్యమయ్యాయి. ఇతర వివరాలేమీ లభించలేదు. దీంతో మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

బీమా సొమ్ము వడ్డీ సహా చెల్లించాలని తీర్పు

నెల్లూరు (లీగల్) : నెల్లూరు వినియోగదారుల ఫోరం కోర్టు సోమవారం ఒక కేసులో సంచలన తీర్పునిచ్చింది. జలదంకి మాజీ ఎంపీపీ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) నెల్లూరులో గురురాఘవేంద్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ నిర్వహిస్తున్నారు. ఆ సంస్థకు చెందిన ఏపీ 26టీఏ 8608 నెంబరు కాంక్రీటు మిక్సర్ 2013వ సంవత్సరం సెప్టెంబర్ నెల 3వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురైంది. బజాజ్ అలైన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సంస్థ బీమా సొమ్ము చెల్లించక ఇబ్బంది పెట్టింది. దీంతో గురు రాఘవేంద్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థ వినియోగదారుల ఫోరంను ఆశ్రయించింది. ఈ కేసుకు సంబంధించి వాదోపవాదాలు, పూర్వాపరాలు పరిశీలించిన పిమ్మట, బజాజ్ సంస్థ బీమా సొమ్ము రూ.8,20,0000, ప్రమాదం జరిగిన రోజు నుంచి 12శాతం వడ్డీతో ఫిర్యాదు సంస్థకి చెల్లించాలని తీర్పునిచ్చింది.

మాజీ సర్పంచుకు మూడేళ్ల జైలు

కావలి(క్రైం): ఫోర్జరీ సంతకం చేసి బెదిరించిన కేసులో అడిషనల్ సోమవారం జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పీ .చైతన్య మాజీ సర్పంచు, మరొకరికి మూడేళ్ల జైలు, వారికి సహకరించిన మరో ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.4వేలు జరిమానా విధించారు. కావలి రూరల్ ఎస్‌ఐ జీ పుల్లారావు వివరాల మేరకు కావలిరూరల్ మండలం తాళ్లపాలెంకు చెందిన మాజీ సర్పంచ్ తాళ్లపాలెం సుధీర్‌రెడ్డి, పాతపాటి గోవిందరెడ్డి, పాల శ్రీనివాసులు, మక్కె హరి రాజకీయకక్షలతో పాతపాటి గోవిందరెడ్డికి చెందిన ఎ. 2.19సెంట్లు పొలాన్ని ఫోర్జరీ సంతకంతో డాక్యుమెంట్లు తయారుచేసి స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ఈ కేసును పీపీ లావణ్య వాదించారు. 1998లో నమోదైన ఈ కేసుకు సంబంధించి 2017లో తీర్పు వెలువడింది.

ముందుకు సాగని పసుపు కేసు

ఉదయగిరి: రాజకీయ వత్తిళ్ల కారణంగానే పసుపు దందా కేసులో 23 రోజులు గడుస్తున్నా పురోగతి కనిపించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పసుపు కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారంటూ 17 మంది వైసీపీ, టీడీపీ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఇప్పటిదాకా పోలీసులు ఇద్దరిని మాత్రమే అరెస్టు చేశారు. మిగిలిన వారంతా ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారని చెబుతుండడంతో కేసు నీరుగారిందన్న భావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. కేసుల్లో సెక్షన్లు మార్చి నలుగురు నిందితులకు హైకోర్టు నుంచి రెండు రోజుల్లో బెయిల్ తెప్పించేందుకు యత్నిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇందుకు అధికారులు సహకారం అందిస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కేసుల మాట అటుంచితే బొక్కేసిన రూ.14 కోట్లు రికవరీ అవుతుందా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

నిధుల స్వాహాపై డీఎల్‌పీవో విచారణ

ఓజిలి: ఓజిలి మండలం పెద్దపరియ పంచాయతీలో 50 లక్షల రూపాయల నిధులు స్వాహా జరి గాయని వచ్చిన ఆరోపణలపై డీఎల్ పీవో వీరయ్యచౌదరి సోమవారం విచారణ చేశారు. పెద్దపరియలోని పంచాయతీ కార్యాలయంలో జరిగిన విచారణలో ఆరోపణలు చేసి వారి తోపాటు సర్పంచి కొండూరు సునీత, ఆసుపత్రి కమిటీ చైర్మన్ సుబ్రమణ్యం రాజులు ఉన్నారు. మూడు సంవత్సరాలలో పంచాయతీకి అంత మొత్తం నిధులను ప్రభుత్వం ఇంత వరకు మంజూచేయలేదని డీఎల్‌పీవో తెలిపారు. ఈనేపథ్యంలో 50 లక్షల రూపాయలు స్వాహా జరిగాయని ఆరోపించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలకు సీసీ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో సర్పంచుకు సూచించారు. ఎస్సీ కాలనీలకు సీసీ రోడ్లను ఏర్పాటు చేయకుండా గ్రామంలోనే చేపట్టడంపై ఫిర్యాదులు ఉన్నాయని దీనికి సమాధానం ఇవ్వాల్సి ఉందన్నారు. సర్పంచి మాట్లాడుతూ ఎస్సీ కాల నీలకు సీసీ రోడ్లు ఏర్పాటుచేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కాలనీలకు సబ్‌ప్లాన్ నిధులు మరింత ఎక్కువగా వస్తాయని ఆ ప్రాంతం వారు తెలపడంతో పంచాయతీ నిధులను అక్కడ వెచ్చించలేదన్నారు. ఈ సందర్భంగా పెద్దపరియ పంచాయతీ రికార్డులను తమ ముందు ఉంచాలని ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ బాలాజీని ఆదేశించారు.

చెట్టుకు ఢీకొన్న టాటా ట్రక్కు

● ఆరుగురికి తీవ్ర గాయాలు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట శ్రీహరికోట మార్గం లో కేఆర్‌పాళెం వద్ద సోమవారం రాత్రి ఓ టాటా ట్రక్కు చెట్టుకు ఢీకొనడంతో ఆరు గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు..సూళ్లూరుపేట నుంచి ఈ ట్రక్కు వేనాడుకు వెళుతుండగా ఎనిమిది మంది ప్రయాణికులు ఎక్కారు. డ్రైవర్ నాగరాజు మద్యం సేవించ డంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వేనాడుకు చెందిన పుదిరి సుబ్రహ్మణ్యం (60) అతని భార్య పుదిరి సరోజనమ్మ (50), ఆయన తల్లి పుదిరి రాజ్యమ్మ (80), కోట శ్రీనివాసులు (52)మాణికల మస్తాన్ (50), నిమ్మల కోదండపాణి (45) తీవ్ర గాయాలపాలయ్యారు. 108 వాహనంలో పేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం సుబ్రహ్మణ్యం, సరోజనమ్మల పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో చెన్నైకు తరలించారు. కాగా డ్రైవర్ నాగరాజు పరారీలో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కాళంగినదిలో

యాచకురాలి మృతి

సూళ్లూరుపేట : కాళంగినదినీటిలో ఓ 80 ఏళ్ల యాచకురాలు మృతి చెంది ఉండగా సోమవారం గుర్తించారు. మృతదేహాన్ని అగ్నిమాపక సిబ్బంది వెలికితీశారు. చిత్తూరుజిల్లా వరదయ్యపాళెంకు చెందిన అంకమ్మ అని నిర్ధారించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదే హాన్ని బంధువులకు అప్పగించారు. ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో గేదెల మృతి



విద్యుదాఘాతంతో మృతిచెందిన గేదెలు

మర్రిపాడు: మర్రిపాడులో విద్యుదాఘాతానికి గురై ఐదు గేదెలు సోమవారం మృతిచెందాయి. మర్రిపాడు గ్రామానికి చెందిన శాకమూరి నారాయణ, సోమల నాగిరెడ్డి, షేక్ బీబీజాన్, కె.శ్రీనివాసులుకు చెందిన ఐదు గేదెలు సమీపంలోని పొలంలో మేతకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి. దీంతో దాదాపు రూ.6 లక్షల మేరకు నష్టం సంభవించిందని రైతులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

పైసలిస్తేనే పదోన్నతి

- 'గుర్తింపు' పాఠశాలల్లో వసూళ్ల పర్వం
- కాసులిస్తేనే పదోన్నతి జాబితాలో టీచర్ల పేర్లు
- యజమాన్యాల నిర్వాకంపై గగ్గోలు

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తయినా జిల్లాలో ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ ముందుకు కదలడం లేదు. జిల్లాలో 115 ప్రాథమిక ఎయిడెడ్ పాఠశాలలు, 14 ఉన్నత పాఠశాలలు, మూడు సంస్కృత పాఠశాలలు ఉండగా, 300 మందికిపైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరిలో సెకండ్రీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ), స్కూల్ అసిస్టెంట్ (ఎస్‌ఏ), హెడ్‌మాస్టర్ (హెచ్‌ఎం) వంటి స్థాయిల్లో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులు చివరిగా 2003లో జరిగాయి. వివిధ కారణాలతో 14 ఏళ్ల నుంచి పదోన్నతులకు మోక్షం కలగలేదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం జీవో నెంబర్ 40, 90 జారీ చేస్తూ పదోన్నతులు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. అందుబాటులో ఉన్న ఖాళీలను బట్టి సీనియారిటీ జాబితా సిద్ధం చేసి దాని ప్రకారం పదోన్నతులు కల్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నెల 14 లోపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. ఇందుకు ముందు ఆయా ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు వారి పాఠశాలల్లోని ఖాళీల వివరాలు, ఉపాధ్యాయుల సీనియారిటీ వివరాలు విద్యాశాఖాధికారులకు అందజేయాలి. రోస్టర్ పద్ధతిలో సీనియారిటీ జాబితా సిద్ధమైన తర్వాత అర్హులకు పదోన్నతులు కల్పించాలి. కానీ ఇంతవరకూ ఒక్క ఉన్నత పాఠశాల మినహా మిగతా యాజమాన్యాల నుంచి విద్యాశాఖాధికారులకు వివరాలు అందలేదు. ఉద్దేశపూర్వకంగానే వివరాలు పంపడంలో జాప్యం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సీనియారిటీ జాబితాను అందజేయాలంటే 'స్కూల్ డెవలప్‌మెంట్'కు కొంత నగదు ఇవ్వాలని పలు యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరితో పలువురు అధికారులు కూడా జత కలుస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. కాగా ఒకే యాజమాన్యం కింద పలు పాఠశాలలు ఉంటే వాటన్నింటిని ఒకే ప్రాతిపదికన తీసుకోవాలి. ఆ పాఠశాలలన్నింటిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ ఒక యూనిట్‌గా తీసుకొని సీనియారిటీ జాబితా తయారు చేయాలి. కానీ కొన్ని యాజమాన్యాలు తమకు కావలసిన వారి కోసం ఒక్కో పాఠశాలను ఒక యూనిట్‌గా చేస్తూ అక్కడ పని చేస్తున్న వారిలోనే సీనియారిటీని తీసి అధికారులకు అందజేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కాగా ప్రస్తుతం జిల్లాలో ఉన్న పరిస్థితులను బట్టి సుమారు 40మందికిపైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిస్తాయని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. అయితే విద్యాశాఖ ఉన్నతాధికారులు మాత్రం 20 మందికి మించి పదోన్నతులు లభించే అవకాశం లేదని అంటున్నారు. అంటే ఈ విషయంలో కూడా ఎవరికీ స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియ కూడా ఇటీవల గందరగోళంగా జరిగిన బదిలీల ప్రక్రియగా మారుతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



● అడుగడుగునా వసూళ్లు

ఈ పదోన్నతుల ప్రక్రియలో అడుగడుగునా వసూళ్లు జరుగుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. తొలుత జాబితాను పంపడంతో ప్రారంభమయ్యే వసూళ్ల విద్యాశాఖాధికారుల కార్యాలయాల్లో సర్వీస్ రికార్డు (ఎస్ఆర్)లు తనిఖీ చేసే వరకు సాగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సాధారణంగా పదోన్నతులు కల్పించే సమయంలో ఆయా ఉపాధ్యాయుడి ఎస్ఆర్‌ను తనిఖీ చేస్తారు. వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్నది పరిశీలిస్తారు. అయితే ఇలా తనిఖీ చేసేందుకు ఉపాధ్యాయుల నుంచి పలువురు రూ. 5 వేల నుంచి రూ.10 వేల వరకూ వసూలు చేస్తున్నట్లు సమాచారం. కాగా ఈ వసూళ్లపై ఎవరైనా ఉపాధ్యాయులు ప్రశ్నిస్తే 'మాకూ అవకాశం వస్తుంది. అప్పుడు చూస్తాం' అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా అటు యాజమాన్యాలు, ఇటు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. ఇదే సమయంలో ఉపాధ్యాయులు అధికారుల చుట్టూ తిరుగుతుండటంతో ఆ ప్రభావం విద్యార్థులపై పడుతోంది.

డబ్బులడిగితే ఫిర్యాదు చేయవచ్చు

పదోన్నతుల ప్రక్రియలో ఉపాధ్యాయులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎవరైనా అలా డిమాండ్ చేస్తే మాకు ఫిర్యాదు చేయవచ్చు. ప్రభుత్వం పేర్కొన్న నిబంధనల ప్రకారమే పదోన్నతులు కల్పించాలి. నిబంధనలు అతిక్రమించి జాబితా పంపితే తిరస్కరిస్తాం. ఇప్పటివరకూ నెల్లూరు జిల్లా నుంచి రెండు స్కూళ్లకు సంబంధించిన జాబితా మాకు అందింది. అందులో ఒకటి నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో తిరస్కరించాం. మా దగ్గరకు వచ్చిన ఫైల్‌ను రెండు రోజుల్లో క్లియర్ చేస్తున్నాం.

- కె.శ్రీనివాసులరెడ్డి, ఆర్‌జేడీ

యాజమాన్యాలు జాబితాలు పంపలేదు

ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఇప్పటివరకూ జాబితాలు అందజేయలేదు. రెండు స్కూళ్ల వివరాలు అందితే వాటిని ఆర్‌జేడీకి పంపాం. నిబంధనల ప్రకారమే పదోన్నతులు కల్పిస్తాం. కొన్ని యాజమాన్యాలు ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను విడివిడిగా అందజేశాయి. అయితే ఆ స్కూళ్లలోని ఉపాధ్యాయులందరినీ ఒకే ప్రాతిపదికన లెక్కించాల్సి ఉండటంతో వాటిని తిరస్కరించాం. డబ్బులు డిమాండ్ చేస్తున్న అంశంపై పరిశీలన జరుపుతాం. యాజమాన్యాలు జాబితా అందజేసిన వెంటనే వాటిని ఆర్‌జేడీకి పంపుతాం.

- మువ్వా రామలింగం, డీఈవో

ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నెల్లూరు (కలెక్టరేట్) : కలెక్టరేట్ వద్ద సోమవారం డిమాండ్ల పరిష్కారం కోరుతూ పలు పార్టీలు సంఘాల నాయకులు ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ ధర్నాలకు వందలాది మంది రావడంతో కలెక్టరేట్ దద్దరిల్లింది.

ఇళ్ల మధ్య మద్యం దుకాణాలు వద్దు

ప్రార్థనా స్థలాలు, పాఠశాలలు, వైద్యశాలలు, ఇళ్ల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దని కోరుతూ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా నాయకులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు ఫయాజ్ మాట్లాడుతూ నగరంలోని వీబీఎస్ కల్యాణ మండపం వద్ద దేవాలయాలు, పాఠశాలలు ఉండే దగ్గర మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని, అలా ఏర్పాటు చేయవద్దని కోరారు. ఈ ధర్నాలో సయ్యద్ ఖాసిఫ్, టీడీపీ నాయకులు జాఫర్ మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం చూపండి

వెంకటేశ్వరపురంలో రోడ్డు మార్జిన్‌లలో ఉండే వారిని, రోడ్డు విస్తరణలో భాగంగా ప్రత్యామ్నాయ స్థలాలు చూపి, ఇళ్లు నిర్మించిన తరువాత తొలగించాలని కోరుతూ సీపీఎం నాయకులు కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహిళలు ధర్నా నిర్వహించారు.

రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రజకుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నాయకులు, రజకులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేశించి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ రజకుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి రజక కుటుంబానికి 90 శాతం సబ్సిడీపై రూ.2లక్షల రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 27 ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఈ ధర్నాలో నాయకులు సి.గురుశేఖర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల మధ్య బ్రాందీషాపులు వద్దని ధర్నా చేసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా

అధిక ధరలను అరికట్టాలి:

అధిక ధరలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అధిక భారాలు మోపాయన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. బ్యాంకు రుణాలు లేవని చెప్పారు. రుణమాఫీ నామమాత్రమైందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు లేవన్నారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారని, ఆ ఉద్యోగాలు ఇవ్వకపోగా, 2లక్షల మంది కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఊడబెరికారన్నారు. ఈ ధర్నాలో సీపీఎం నగర కార్యదర్శి మూలం రమేష్, నాయకులు ఎస్.కె.మస్తాన్‌బీ, అజయ్‌కుమార్, జి.నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ధర్నా

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఈ సంఘం నెల్లూరు డివిజన్ కార్యదర్శి ఎం.డి.ఇస్మాయిల్ మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు అన్నీ వసతులు కల్పించాలని 5 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

వ్యవసాయ కార్మిక సంఘం సత్యాగ్రహం

జిల్లాలోని అన్నీ మండలాల్లో కరువు నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కలెక్టరేట్ వద్ద సోమవారం సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలో కరువు దృష్ట్యా కూలీలు, రైతులు ఉపాధి కోల్పోయారన్నారు. వారు వలసబాట పట్టారన్నారు. కరువు మండలాల్లో కరువు నివారణ చర్యలు చేపట్టి కూలీలకు, రైతులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.రమణయ్య, ప్రభాకర్, లీలామోహన్, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రజక వృత్తిదారుల సంఘం నాయకులు

మల్టీనేషనల్ పరిశ్రమలను అడ్డుకోవాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ మధు పిలుపు

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట మండలంలో యాగర్ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా స్థాపించిన మల్టీనేషనల్ పరిశ్రమలను అడ్డుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ మధు పిలుపునిచ్చారు. సోమవారం అఖిల పక్ష రైతు సంఘం పిలుపు మేరకు ఆయన మండలంలోని ఆక్వా పరిశ్రమలు చేస్తున్న మోసాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఆయన పరిశీలించారు. కొన్నేళ్ల నుంచి ఆక్వా పరిశ్రమల్లోని వ్యర్థనీరు, మురుగునీరు, రసాయనిక నీళ్ల వాటర్, వ్యవసాయ కాలువల్లోకి వదులుతుండడంతో ఆ నీళ్ల వాడుతున్న రైతులు పంటలను కోల్పోతున్నారని వివరించారు. రైతులు కొంతకాలం నుంచి ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. మల్టీనేషనల్ కంపెనీలకు అమ్ముడుపోయారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చట్ట విరుద్ధంగా నడుస్తున్న ఆక్వా పరిశ్రమలను మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా రైతు సంఘం నాయకులు చంద్ర రాజగోపాల్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



రైతులతో కలసి పరిశ్రమలను పరిశీలిస్తున్న మాజీ ఎంపీ మధు

క్రికెట్ బెట్టింగ్‌రాయుళ్ల అరెస్టు

నెల్లూరు (క్రైం): క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఐదుగురిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. నెల్లూరులోని రాజరాజేశ్వరిగుడి సమీపాన పోలీస్‌కాలనీలో నివాసం ఉండే చోడబోయిన త్రిలోక్‌రాజ్, రిత్విక్ఎన్‌క్లేవ్‌కు చెందిన పుచ్చ తుమ్మరాజు వంశీకృష్ణ, వేదాయపాళెం చైతన్యపురి కాలనీకి చెందిన తిరుమలపూడి రవి, పొదలకూరురోడ్డు సుజాతమ్మకాలనీలోని లీలా ఫ్రైడ్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే గుడిపాటి శ్రీనివాసక్వప్ప, జేవీఆర్‌కాలనీలో నివాసం ఉండే చమర్తి రమణరాజు క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో వీరిపై నిఘా ఉంచిన పోలీసులు సోమవారం త్రిలోక్‌రాజ్ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతుండగా వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుంచి రూ.5వేల నగదు, 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదుచేసి, కోర్టుకు హాజరు పరిచారు.



విచారణేనా.. అరెస్టులా?

- నేడు వైసీపీ ఎమ్మెల్యేల విచారణ
- మరో ఇద్దరు ఎమ్మెల్యేలకూ నోటీసులు?

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో సంచలనం సృష్టించిన క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంలో ఇప్పటి వరకు సూత్ర, పాత్రధారులుగా వ్యవహరించిన క్రికెట్ బుకీలు, పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక రాజకీయ నాయకుల పాత్రలను గుర్తించే ప్రక్రియ మొదలు పెట్టిన పోలీసులు తొలిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సిటీ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌లకు నంద్యాలలో శనివారం పోలీసులు నోటీసులు అందించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ శరత్‌బాబు ఆధ్వర్యంలో తొలిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిని గంట పాటు విచారించనున్నారు. ఆ తరువాత 12 గంటలకు సిటీ ఎమ్మెల్యే అనిల్‌ను ఏఎస్పీ విచారించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ నోటీసులు జారీ చేయడం వెనుక పక్కా సమాచారం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. కృష్ణసింగ్‌తో పాటు పలువురు బుకీలు అందించిన సమాచారం మేరకు వారితో ఎమ్మెల్యే అనుచరులకు ఉన్న లింకులపై ప్రధానంగా విచారణ సాగనున్నది. ఎమ్మెల్యేలకు తెలిసి జరిగిన అంశాలపై కూడా ఈ విచారణలో సేకరించనున్నారు. ఆర్థిక లావాదేవీలపై దృష్టిపెట్టి కొంత సమాచారాన్ని పక్కాగా సేకరించిన పోలీసులు ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు.

ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వారికి నోటీసులు జారీ చేయాలంటేనే ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకనే పూర్తి సమాచారం సేకరించిన తరువాతే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేసి విచారణకు పిలిచారు. విచారణ అనంతరం ఇద్దరు ఎమ్మెల్యేలను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రధాన క్రికెట్ బుకీలతో ఎమ్మెల్యే అనుచరులు ఎంతో సఖ్యతగా ఉంటూ ఎన్నో సెటిల్‌మెంట్‌లు చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించిన సంగతి తెలిసిందే. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి ముఖ్య అనుచరుడు బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, ఇందూధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఇక సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు రూపుకుమార్ యాదవ్, ఎస్కే షంషేర్‌తో పాటు పలువురు ముఖ్య బుకీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇవన్నీ పరిగణ లోకి తీసుకునే పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

విచారణకు హాజరవుతాం

మంగళవారం జరిగే పోలీసు విచారణకు హాజరవుతామని వైసీపీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, అనిల్ ప్రకటించారు. సోమవారం మీడియాతో మాట్లాడిన కోటంరెడ్డి క్రికెట్ బెట్టింగ్‌ల పేరుతో రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారని, ఎమ్మెల్యేల పాత్ర లేదని ఎస్పీ పదే పదే చెప్పినా ఈ నోటీసులు జారీ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పోలీసు వర్గాలు మాత్రం ఎమ్మెల్యేల పాత్ర లేదని ఎస్పీ చెప్పలేదని, బుకీల అరెస్టు సమయంలో ఎమ్మెల్యేల పాత్ర ప్రస్తుతానికి లేదని మాత్రమే ఎస్పీ చెప్పారని పేర్కొంటున్నాయి. ఎవరున్నా వదలమనే ఎస్పీ ఆ నాడు మీడియాకు వెల్లడించారని, తదుపరి విచారణలో ఎమ్మెల్యేల పాత్రపై అనుమానాలు రావడంతో విచారణకు పిలిచారని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యేలు మాత్రం వ్యక్తిగతంగానే హాజరవుతామని ప్రకటించారు. ఒకవేళ అరెస్టులు చేయాల్సి వస్తే పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశాలు ఉండడంతో ముందస్తుగా పోలీసులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసుల విచారణ తరువాత అరెస్టులు ఉంటాయా లేదా మరోసారి విచారణకు ఆహ్వానిస్తారా అన్న చర్చ సాగుతోంది.

● మరో ఇద్దరు ఎమ్మెల్యేల పాత్రపై అనుమానాలు

సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ప్రధాన బుకీగా పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. ఆయన సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైసీపీ నేతగా పార్టీ వ్యవహారాల్లో పాల్గొంటూ ఎమ్మెల్యే సంజీవయ్యతో సన్నిహితంగా ఉండేవాడని సమాచారం. ఈ నేపథ్యంలో నెల్లూరులోని సెంట్రల్ జైల్లో ఉన్న అనిల్ కుమార్‌రెడ్డితో ఈనెల 8న ఎమ్మెల్యే సంజీవయ్య ములాఖత్ అయ్యారు. ఇలా కలవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఎమ్మెల్యే మాత్రం పార్టీ సానుభూతి పరుడు కావడంతోనే పరామర్శించానే తప్ప క్రికెట్ బెట్టింగ్‌లు అంటే తెలియవని వెల్లడించారు. ముత్తుకూరులో మరో వైసీపీ ఎమ్మెల్యేకు ముఖ్య అనుచరుడుగా వ్యవహరించే నాయకుడికి కృష్ణసింగ్‌తో బాగా పరిచయాలు ఉన్నాయి. ఆ ఎమ్మెల్యేకు అన్నీ తానై వ్యవహరించే ఆ నాయకుడు ఇటీవల రూ. 1.70 కోట్లు కృష్ణ సింగ్‌కు అప్పుగా ఇచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. రూ. 5 వడ్డీతో కృష్ణసింగ్‌కు అవసరం వచ్చినప్పుడు ముత్తుకూరు నేత సర్దుబాటు చేసేవాడని సమాచారం. ఇదే పంథాలో ఇటీవల కృష్ణసింగ్‌కు క్రికెట్ బెట్టింగ్‌ల కోసం రూ. 1.70 కోట్లు సర్దుబాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇదే కాకుండా కొందరు బుకీలతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవని, అందుకనే ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను కూడా విచారణకు ఆహ్వానించాలనే ఆలోచనలో పోలీసులున్నారు. తొలిగా సిటీ, రూరల్ ఎమ్మెల్యేల విచారణ తరువాత ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయనున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

నేతలకు 'బెట్టింగ్' ఫీవర్

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఈనెల 3న ప్రధాన బుకీ కృష్ణసింగ్, మరో ఎనిమిది మందితోపాటు సబ్ బుకీలు, పంటర్లను పోలీసులు అరెస్టు చేశారు. వీరిచ్చిన సమాచారం మేరకు జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించి క్రికెట్ బెట్టింగ్‌లకు సహకరిస్తున్న వారిని ఇప్పటి వరకు 85 మందిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇలా క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంలో మొత్తం 205 మందిని అరెస్టు చేయడం జిల్లా చరిత్రలోనే ఓ రికార్డు. ఇంకా ఒకరిద్దరు బుకీల కోసం పోలీసుల వేట సాగుతూనే ఉంది. బుకీలు, పంటర్లు అందించిన సమాచారంలో కొందరు టీడీపీ, వైసీపీ నేతల సహకారం ఉందని వెల్లడైంది. ఇటీవల బుకీ బ్రహ్మంనాయుడును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించి కొన్ని వివరాలు రాబట్టారు. టీడీపీకి సానుభూతి పరులుగా వ్యవహరిస్తున్న శరత్ చంద్ర, ఆయన తనయుడు సుభాష్ పోలీసులకు లొంగిపోవాలని మొదట ఆలోచించారు. అయితే, కేసులు లేకుండా రాజీ మార్గంలో చేసిన ప్రయత్నాల్లో వారికి టీడీపీ నేతల నుంచి స్పష్టమైన హామీ లభించలేదు. దీంతో శరత్‌చంద్ర, సుభాష్‌లు సింగపూర్‌కు పరారైనట్లు పోలీసు నిఘా వర్గాలు పసిగట్టాయి. అవసరమైతే ఇంటర్‌పోల్ సహకారంతో వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఆ ఇద్దరిని అరెస్టు చేస్తే ఇక బుకీలు, పంటర్లు పూర్తిగా పోలీసుల అదుపులో ఉన్నట్లుగానే చెప్పవచ్చు.

● ఆ తొమ్మిది మంది చుట్టే..!

జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంలో ప్రధాన సూత్రధారి దేవళం కృష్ణసింగ్‌గా పోలీసులు పేర్కొంటున్నారు. ఆయన సహకారంతో రోజుకు జిల్లాలో రూ. 50 కోట్ల వరకు బెట్టింగ్‌లు నడిచేవని సమాచారం. క్రికెట్ ఆడే సమయంలో బెట్టింగ్‌లతో పాటు పేకాటలు కూడా జోరుగా సాగేవి. పోలీసులు అరెస్టు చేసిన తొమ్మిది మంది ప్రధాన బుకీల చుట్టే ఈ బెట్టింగ్‌ల వ్యవహారం సాగుతూ వస్తోంది. కృష్ణసింగ్, ఎస్కే షంషేర్‌లు వైసీపీ నేతలకు అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తున్నారు. సూళ్లూరుపేట కు చెందిన అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి ఆ నియోజకవర్గ వైసీపీ నేతగా చెలామణి అవుతున్నారు. పొదలకూరుకు చెందిన మన్నెం శ్యాంప్రసాద్ ప్రకాశం జిల్లాలోని వైసీపీ నేతలతో బంధుత్వం ఉండడంతో పాటు ఆ నేతలతో సన్నిహితంగా ఉండేవాడు. బుచ్చికి చెందిన నంద్యాల అరుణ్ కుమార్ ఓ మంత్రి ముఖ్య అనుచరుడికి ఎంతో దగ్గరగా ఉంటూ ఆయన అండదండలతో వ్యవహారాలు నడిపేవారని సమాచారం. కావలికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు, ఆ నియోజకవర్గ టీడీపీ నేతకు దగ్గరగా ఉండేవాడు. కొండూరు అనిల్ బాబు అధికార పార్టీ ఎమ్మెల్సీకి అత్యంత సన్నిహితుడు. తుంగా ఇందూధర్‌రెడ్డి, లేబూరు శ్రీధర్ రెడ్డి, బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిలు రూరల్ ఎమ్మెల్యేకు ముఖ్య అనుచరులు. రూపుకుమార్‌యాదవ్ సిటీ ఎమ్మెల్యేకుఅత్యంత సన్నిహితుడు. బుకీగా వ్యవహరిస్తున్న బ్రహ్మంనాయుడు నగరంలోని టీడీపీ నేతకు ముఖ్య అనుచరుడు. ఇలా అరెస్టు అయిన ప్రధాన బుకీలందరూ అధికార, ప్రతిపక్ష నేతల ముఖ్య అనుచరులేనని పోలీసులు గుర్తించారు. ఈ బెట్టింగ్‌లలో రాజకీయ నాయకుల పాత్ర ఏమిటన్న అంశంపై పోలీసులు ఆరా తీసి వీరి ద్వారా కూడా సమాచారం రాబట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఎప్పుడు ఎవరికి నోటీసులు అందుతాయో నన్న ఆందోళన నేతల్లో కనిపిస్తోంది.

జిల్లాలో పదేళ్లుగా సాగుతున్న క్రికెట్ బెట్టింగ్‌లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా, తెలిసో, తెలియకో నేతలు సహకారం అందించారన్నది అక్షర సత్యం. ఇప్పుడు ఆ నేతల మెడకు బెట్టింగ్‌ల కేసులు ఉచ్చులా బిగిస్తుండడంతో తమ రాజకీయ భవిష్యత్ ఏమిటన్న ఆందోళన కనిపిస్తోంది. ప్రధానంగా వైసీపీ నేతలే ఎక్కువ మంది బుకీలకు సహాయ సహకారాలు అందించినట్టు దర్యాప్తులో తేలగా, తమపైనే గురిపెట్టి దర్యాప్తు సాగించడంపై రాజకీయ కుట్రగా వైసీపీ నేతలు అభివర్ణిస్తున్నారు. మరోవైపు టీడీపీ నేతల అనుచరులపైనా పోలీసులు ఆరా తీస్తూ పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

రాజకీయ భవిష్యత్ ఏమిటి?

ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసి విచారణకు ఆహ్వానించడం వెనుక పోలీసుల వద్ద పక్కా సమాచారం ఉందని ఆ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది పోలీసు శాఖకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైన విషయం. విచారణలో ఏమీ లేకుండా పోతే వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు పోలీసు శాఖనే టార్గెట్ చేసి విమర్శలు చేసే అవకాశాలు ఉన్నాయి. జిల్లా ఎస్పీ ప్రతి అంశాన్ని ఎంతో కీలకంగా తీసుకుని అడుగులు వేస్తూ జిల్లాలో బెట్టింగ్‌లు అన్న మాట ఇక వినపడకూడదన్న ప్రయత్నం చేస్తున్నారు. ఇక విచారణలు ముగిశాయన్న భావిస్తున్న తరుణంలో నేతలకు నోటీసులు జారీ చేయడంలో మళ్లీ క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారం సంచలనమైంది.

సర్కారు బడుల్లో కంప్యూటర్ విద్యను పునఃప్రారంభిస్తామని ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభంలో అధికారులు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సాంకేతిక విద్య అందించాలని ఏర్పాటు చేసిన కంప్యూటర్లు, ఇన్‌స్ట్రక్టర్లు లేకపోవడంతో మూలన పడ్డాయి. దీంతో కోట్లాది రూపాయలు వృథా కావడంతో పాటు లక్ష్యం నీరుగారిపోయింది.

– సంగం



పాఠశాలల్లో మూలనపడిన కంప్యూటర్లు

- ప్రభుత్వ పాఠశాలల్లో ఆ విద్యకు గ్రహణం
- నాలుగేళ్లుగా బోధకుల కరువు
- రూ.15 కోట్ల సామగ్రికి బూజు
- పట్టించుకోని విద్యా శాఖ

కాంప్యూటర్!

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రాథమిక దశలోనే కంప్యూటర్ విజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో, ప్రభుత్వం జిల్లాలోని 302 ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 2003లో కంప్యూటర్ విద్యను ప్రారంభించింది. రూ. 15కోట్లు వ్యయం చేసి ప్రతి పాఠశాలకు రూ.2.5 లక్షల ఖరీదు చేసే 11 కంప్యూటర్లు, ఐదు యూపీఎస్‌లు, ఒక ప్రింటర్ సరఫరా చేసింది. మరో రూ.2.5 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్‌లో సీలింగ్, మ్యాట్లు, 4 ఫ్యాన్‌లు, ఒక జనరేటర్ ఏర్పాటు చేసింది.

● ఉపాధి కోల్పోయిన శిక్షకులు

కంప్యూటర్ విద్య బోధన బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం తొలుత ఎవరాన్ అనే స్వచ్ఛంద సంస్థకు అప్పగించింది. ఆ సంస్థ ప్రతి పాఠశాలలో ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను నియమించి, వారి ద్వారా బోధన, అభ్యసన కార్యక్రమాలు నిర్వహించింది. ఆ సంస్థ కాంట్రాక్టు గడువు ముగియడంతో, బాధ్యతలను ఎన్ఐసీటీ అనే సంస్థకు అప్పగించింది. అప్పటి నుంచి 2013-14 విద్యా సంవత్సరం వరకు కంప్యూటర్ విద్యా బోధన సజావుగానే సాగింది. ఇచ్చిన ఐదేళ్ల గడువు ముగియడంతో ఆ సంస్థ కార్యకలాపాలు నిలిపివేసింది. దీంతో శిక్షకులు రోడ్డున పడగా, పాఠశాలల్లో కంప్యూటర్ విద్య విద్యార్థులకు దూరమయింది.



సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



వెంకటగిరిలో..

● మ్యాథ్స్, సైన్స్ ఉపాధ్యాయులకు బాధ్యత

స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చిన గడువు ముగియడంతో కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ, బోధన బాధ్యతలను ప్రభుత్వం ఆయా పాఠశాలల్లో మ్యాథ్స్, సైన్స్ ఉపాధ్యాయులకు అప్పగించింది. అందుకు అవసరమైన శిక్షణ కూడా ఇప్పించింది. కానీ, ఉపాధ్యాయులు తమ తమ సబ్జెక్టుల బోధన, లక్ష్యాల సాధనలో ఒత్తిళ్ల కారణంగా కంప్యూటర్ విద్యా బోధనపై దృష్టి పెట్టలేకపోయారు. దీంతో కంప్యూటర్ ల్యాబ్ తలుపులు తీసేవారు కరువయ్యారు. పాఠశాలలోని కంప్యూటర్లు మూలనపడ్డాయి. వాటి కోసం ఏర్పాటు చేసిన జనరేటర్, ప్రింటర్లు మరమ్మతులకు గురై మూలకు చేరాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. కోట్లాది రూపాయల నిధులు వృథా అయ్యాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కంప్యూటర్లకు మరమ్మతులు చేయించి, శిక్షకులను నియమించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

● ఉపాధి కోల్పోయిన శిక్షకులు

జిల్లాలోని సక్సెస్ పాఠశాలల్లో కంప్యూటర్ ఆపరేటర్, ఇన్‌స్ట్రక్టర్లుగా పని చేస్తున్న 604 మంది జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. శాశ్వత ప్రాతిపదికన కంప్యూటర్ ఆపరేటర్లు, ఇన్‌స్ట్రక్టర్లను నియమిస్తే, వారందరికీ ఉపాధి లభించడంతోపాటు, విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలన ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తల్లిదండ్రులు అంటున్నారు.



అవగాహనలేదు

నేను 8వ తరగతి చదువుతున్నా. కంప్యూటర్‌పై ఎలాంటి అవగాహన లేదు. నేర్పించేవారుంటే నేర్చుకోవాలని ఆసక్తిగా ఉంది. పాఠశాలలో కంప్యూటర్లున్నా నిరుపయోగంగా ఉన్నాయి. నాతోపాటు చాలా మంది విద్యార్థులు కంప్యూటర్ నేర్చుకోవాలని ఎదురుచూస్తున్నారు.

– మణికంఠ, విద్యార్థి, 8వ తరగతి



నేర్పేవారే లేరు

ఇన్‌స్ట్రక్టర్ లేకపోవడంతో కంప్యూటర్ విద్య నేర్పేవారు లేరు. దీంతో కంప్యూటర్‌పై అవగాహనలేకుండా పోయింది. నేర్చుకోవాలని ఉన్న నేర్పేవారు లేరు.

– భవాని, విద్యార్థిని



బోధకులను నియమించాలి

కంప్యూటర్ విజ్ఞానాన్ని ఉపాధ్యాయులే బోధించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఒక్కో ఉపాధ్యాయుడు ఐదారు తరగతులకు బోధిస్తున్నారు. దీంతో కంప్యూటర్ విద్యా బోధన అదనపు భారంగా మారింది. ఇందుకోసం ప్రత్యేకంగా బోధకులను నియమించాలి.

– పీవీ రత్నం, ప్రధానోపాధ్యాయుడు, మర్రిపాడు

ఉన్నతాధికారులకు నివేదించాం

పాఠశాలల్లో మరమ్మతులకు గురైన కంప్యూటర్లను బాగుచేయించి కంప్యూటర్ నియమించాలని ఉన్నతాధికారులకు నివేదించాం. వారి నుంచి ఇంకా ఆదేశాలు అందలేదు. ఈ విద్యా సంవత్సరంలో శిక్షకులను ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ విద్య బోధించేలా కృషి చేస్తాం.

– రవీంద్ర, డిప్యూటీ డీఈవో, కావలి.

జీవనోపాధి కోల్పోయాం

2009లో సక్సెస్ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య ప్రవేశ పెట్టడంతో కాంట్రాక్ట్ బేసిస్‌పై కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్‌గా చేరా. 2013 వరకు పని చేశా. కాంట్రాక్టు ముగియడంతో, కార్యకలాపాలు నిలిచిపోయాయి. నాతో పాటు జిల్లా వ్యాప్తంగా 604 మంది జీవనోపాధి కోల్పోయారు. మళ్లీ తీసుకుంటారని ఎదురుచూస్తున్నాం.

– సుబ్రహ్మణ్యంరెడ్డి, ఇన్‌స్ట్రక్టర్ల యూనియన్ నాయకుడు



ప్రత్యేక అలంకారంలో ఉన్న మూలవిరాట్‌ను దర్శించుకుంటున్న భక్తులు

పేట శివాలయం కిటకిట

శ్రావణమాసంలో సోమవారం అమావాస్య రావడంతో సూళ్లూరుపేట శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

– సూళ్లూరుపేట

- మల్లి మస్తానన్నే స్ఫూర్తిగా..
- కష్టాలు కళ్లకు కట్టాయి
- ఎవరెస్టును అధిరోహించడమే లక్ష్యం
- స్వగ్రామంలో పర్వతారోహకుడు సూర్యప్రకాష్‌కు ఘన స్వాగతం

ఆమె పోసిన ప్రాణాలతోనే.. కిలిమంజారో పర్వతారోహణ



కిలిమంజారో పర్వతం అధిరోహించినందుకు ప్రభుత్వం ఇచ్చిన ధ్రువపత్రంతో పాటు కిలిమంజారో పర్వతంపైనుంచి తెచ్చిన రాయితో సూర్య ప్రకాష్

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రత.. ఎముకలు కొరికే చలి.. శరీరం గజగజ వణుకుతోంది.. పట్టు తప్పుతోంది... నీరసం ఆవహించింది.. పండ్లు ఉన్నా తినే శక్తీ, ఓపికా లేవు.. గొంతెండు పోతోంది.. గుక్కెడు నీళ్లుంటే ప్రాణాలు నింపుకోవచ్చన్న స్థితి.. మరో 140 మీటర్లు అధిరోహిస్తే కల సాకారం అవుతుంది. అడుగు ముందుకు వేయలేని నిస్సహాయ పరిస్థితి.. అప్పటికే తోటి వారు లక్ష్యాన్ని చేరుకొని తిరుగు ప్రయాణం... ప్రాణాలు పోతాయన్న హెచ్చరించినా లక్ష్య పెట్టలేదు.. సహకరించాలని రెండు కాళ్లు పట్టుకొని పోర్టర్‌ను వేడుకున్నా కనికరం చూపలేదు.. చివరికి ఓ మహిళ ఇచ్చిన నీళ్లతో దాహం తీర్చుకున్నాడు.. శక్తినంతా కూడగట్టుకొని ఏడు పర్వతాలను అధిరోహించి ప్రపంచ రికార్డు సృష్టించిన మల్లి మస్తాన్‌బాబు స్ఫూర్తితో పయనమయ్యాడు.. కిలిమంజారో పర్వతంపై జాతీయ జెండాను ఎగురేశాసి సాహస యాత్ర చేశాడు ఎర్వతారోహకుడుకోరికల వెంకటసూర్య ప్రకాష్. ఎన్నో కష్టాల నడుమ, ప్రాణాలకు తెగించి కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి దిగ్విజయంగా తిరిగొచ్చిన పర్వతారోహకుడు కోరికల వెంకటసూర్య ప్రకాష్‌కు సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిలా బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లిలో ఘన స్వాగతం లభించింది. హైస్కూలు విద్యార్థులు, ఇన్‌చార్జి హెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు, పర్వతారోహణకు సహాయ సహకారాలు అందించిన ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యుడు బద్దిపూడి రవీంద్రబాబు, బుచ్చిరెడ్డిపాలెం స్పోర్ట్‌క్లబ్ అధ్యక్షుడు ఎల్లసిరి దేవా, సురేంద్ర, స్థానిక సర్పంచు కుండా స్వప్న, గ్రామ పెద్దలు తాళ్లవెంకయ్య, గెద్దెరమణయ్య, శ్రీనివాసులు, నారాయణతోపాటు స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైస్కూలులో ఏర్పాటు చేసిన సమావేశంలో పర్వతారోహకుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ కిలిమంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించి జాతీయ జెండాను ఎగురవేయాలన్న తన ఆశయాన్ని పట్టుదలతో నెరవేర్చానన్నారు. 'దేశంలో నేను ఓ ప్రత్యేకత సాధించాలనీ, నా సంతకం ఓ ఆటో గ్రాఫ్ కావాలన్నదే చిన్నప్పటి నుంచి నా ఆశయమని వెల్లడించాడు.



మేళతాళాలు పుష్పాభిషేకంతో పర్వతారోహుడు సూర్య ప్రకాష్‌కు స్వాగతం పలుకుతున్న పెనుబల్లి హైస్కూలు విద్యార్థులు

చావుబతుకుల మధ్య సాహస యాత్ర

'మరో 140 మీటర్లు అధిరోహిస్తే నా కల సాకారం అవుతుంది. స్టెల్లాపాయింట్‌లో 5,756 మీటర్ల వద్దకు వచ్చేసరికి నా శరీరం సహకరించలేదు. అక్కడి నుంచి మైనస్ 20 డిగ్రీల వాతావరణం. ఎముకులు కొరికే చలి. నావద్ద కొద్దిపాటి పండ్లు మాత్రమే ఉన్నా తినే ఓపిక లేదు. దప్పికతో అల్లాడిపోతున్నా. నాకన్నా ముందు నలుగురు పర్వతాన్ని అధిరోహించి తిరిగి నేనున్న పాయింట్‌కు చేరుకున్నారు. ముందు ప్రాణాలు కాపాడుకో ..ఎక్కలేవు.. చనిపోతావు.. అని హెచ్చరించారు. ఎలాగైనా అధిరోహించాలనే పట్టుదలతో కేవలం 140 మీటర్లున్న పర్వతంపై చేరుకునేందుకు సహాయం చేయాలని పోర్టర్‌ను బతిమాలా. ఆయన సహకరిచలేదు. గొంతు ఎండిపోతుండడంతో తట్టుకోలేక అక్కడున్న భారత సంతతికి చెందిన న్యూయార్క్‌లో ఉంటున్న ఓ మహిళను మంచినీళ్లు ఇవ్వాలని అభ్యర్థించా. 'నీవు పర్వతాన్ని అధిరోహించలేవు.. ఈసారి ప్రయత్నం చెయ్యి.. ఖర్చంతా నేను భరిస్తా' అని హామీ ఇచ్చింది. ప్రపంచ స్థాయిలో ఏడు పర్వతాలు ఎక్కి రికార్డు సృష్టించిన మల్లి మస్తాన్‌బాబన్న స్ఫూర్తితో బయలు దేరిన నేను తిరిగి రావాలనుకోలేదు. ఆఖరికి ఆ మహిళ ప్రాణమా.. పర్వతారోహణా అని తేల్చుకోవాలని చెబుతూనే ఆమె వద్ద ఉన్న నీళ్లను (వెయ్యిరూపాయల విలువ చేసే) ఉచితంగా ఇచ్చింది. ఆ పానీయమే నాకు ప్రాణం పోసింది. కాస్త ఊపిరి వచ్చినట్టయింది. వెంటనే పోర్టరు రెండు కాళ్లూ పట్టుకుని మరోసారి బతిమాలాను. ఆయన ఎట్టకేలకు సహక రించడంతో కిలిమంజారో పర్వతాన్ని ఎక్కి ఆగస్టు 15న మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశాను' అని దగ్గద స్వరంతో ప్రకాష్ అన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడమే తన లక్ష్యమన్నారు. దాతలు సహకరించాలని కోరాడు. స్థానిక ప్రజలు, స్నేహితులు, అభిమానులు, ఆత్మీయులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



తల్లితోపాటు కోరికల వెంకటసూర్య ప్రకాష్‌ను సన్మానించిన విద్యార్థులు, నాయకులు, అభిమానులు

కిలిమంజారో పర్వతంపై పెనుబల్లి కీర్తి

పెనుబల్లి కీర్తిని కిలిమంజారో పర్వతంపై ఎగుర వేసిన సాహసోపేతుడు కోరికల వెంకటసూర్య ప్రకాష్ అని రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యుడు బద్దిపూడి రవీంద్రబాబు అన్నారు. ఓ సామాన్య కుటుంబంలో పుట్టి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పర్వతారోహణ చేసి జిల్లాతోపాటు స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావడం సూర్య ప్రకాష్ ఘనత పట్టుదలకు నిదర్శనమని అభినందించారు. ప్రాణాలతో చలగాటమని తెలిసినా, ఒక వైపు కడుపు తీపి ఉన్నా కన్నబిడ్డను ఆశీర్వదించి పంపిన ప్రకాష్ తల్లిదండ్రులు నిజంగా ఎంతో గొప్ప వారని శ్లాఘించారు. భవిష్యత్తులోనూ ఆయన ఆశయానికి తమవంతు పూర్తి సహాయసహకారాలు అందజేస్తామని తెలిపారు.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2 2) 1 3) 5 4) 3 5) 1
6) 1 7) 3 8) 5 9) 2 10) 1
11) 1 12) 4 13) 3 14) 1 15) 1
16) 5 17) 1 18) 1 19) 1 20) 2 21) 2
22) 1 23) 3 24) 1 25) 4 26) 5 27) 2
28) 3 29) 1 30) 2 31) 2 32) 5 33) 4

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు


హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^5 J బి) 36 x 10^5 ev
సి) 36 x 10^6 J డి) 36 x 10^3 J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్‌ఇ/ సిఎస్‌ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

వైభవంగా పల్లకీసేవ

కోవూరు: శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారికి పల్లకీసేవ, ప్రభాతసేవ, రుద్రాభిషేక పూజల్ని ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘవాచార్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. పూలంగిసేవ, పల్లకీసేవ కార్యక్రమాల్ని అర్చకులు శ్రీకాంతాచార్యులు, శేఖర్ పూర్తిచేశారు. ఉభయకర్తలుగా నెల్లూరు ధనుంజయరెడ్డి దంపతులు, పొబ్బారెడ్డి మల్లిఖార్జునరెడ్డి దంపతులు వ్యవహరించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

24న లబ్ధిదారుల ఎంపిక

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట మండలంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో లబ్ధిదారులను ఎంపి కార్యక్రమం గురువారం జరుగుతుందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, క్రిస్టియన్ అన్ని వర్గాలకు చెందిన ఎంపిక ప్రక్రియ ఉదయం 10 గంటల నుంచి జరుగుతుందని అభ్యర్థులందరూ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

ప్రతి నెలా జీతాలు చెల్లించాలి



మాట్లాడుతున్న ఖాదర్‌బాష

కోవూరు: పారిశుధ్య కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వాలు, పంచాయతీ పాలకులు వారికి ప్రతినెలా జీతాలు చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఖాదర్‌బాష కోరారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం పంచాయితీ కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. ప్రతినెలా ఒకటో పంచాయితీ కార్మికులకు జీతాలు చెల్లించాల్సిందిగా ఆయన డిమాండు చేశారు. సబ్బులు, కొబ్బరినూనె, యూనిఫారం, ఈఎస్ఐ వర్తించే విధంగా ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఆందోళనలో సీపీఎం నాయకులు గండవరపు శేషయ్య, మారుబోయిన సుబ్బారావు, కరకంబాక రామయ్య మాట్లాడారు.

పరిశ్రమల నిర్మాణాల తనిఖీ

ఇందుకూరుపేట : డేవిస్‌పేట గ్రామంలో అక్రమ లేఅవుట్‌లు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పరిశ్రమను సోమవారం మండల అధికారులు తనిఖీ చేశారు. అక్రమంగా వేసిన లేఅవుట్‌లో ఈ పరిశ్రమకు పంచాయతీ అనుమతిగానీ, పొల్యూషన్, పరిశ్రమల శాఖ ఎలాంటి అనుమతులు లేకుండానే ఇక్కడ పరిశ్రమను ఏర్పాటు చేయడంపై అధికారులు ప్రశ్నించారు. దీంతో అక్కడ సిబ్బంది ఎలాంటి జవాబులు చెప్పకుండా, ఎలాంటి రికార్డులు అందజేయక నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి నోటీసులు జారీ చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈవోఆర్డీ జలజాక్షి ఆధ్వర్యంలో మండల అధికారులు, పంచాయతీ, రెవెన్యూ గుమస్తాలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రచారం లేక వెలవెలబోయిన గ్రామ సభ

ఇందుకూరుపేట : డేవిస్‌పేట గ్రామంలో సోమవారం అధికారులు ఏర్పాటు చేసిన గ్రామ సభ వెలవెలబోయింది. ఈవోఆర్డీ జలజాక్షి, పంచాయతీ కార్యదర్శ జగదీష్, సర్పంచు వెంకటరమణమ్మ హాజరైనా గ్రామంలో ప్రచారం లేకపోవడంతో ప్రజలు ఎవరూ హాజరు కాలేదు. గ్రామసభలు ప్రచారం లేకుండా ఏర్పాటు చేయడం ఎందుకని కేవలం అధికారులు రికార్డుల్లో నమోదు చేసుకునేందుకు ఏర్పాటు చేసుకున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజల అవసరాలు, సమస్యలను పట్టించు కోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న అవినీతిపై సర్పంచుని ప్రశ్నిస్తారని ఎలాంటి సమాచారం ముందుగా ఇవ్వడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

రుణాలకు 24న ఇంటర్వ్యూలు

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: మండలంలో బ్యాంకు రుణాలకోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనారిటీ, కాపు వర్గాలకు చెందిన దరఖాస్తుదారులందరూ ఈ నెల 24వతేదీ ఉదయం 9గంటలకు బుచ్చిరెడ్డిపాళెం ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఎంపీడీఓ సుజాత సోమవారం తెలిపారు. బ్యాంకర్లు హాజరవుతారని అర్హులను ఎంపిక చేస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

కొడవలూరు: ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గోనె దయాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా అలాగే ఉన్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఎన్నడూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. అంతేకాకుండా అధిక ధరల నియంత్రణ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, రుణమాఫీ, కనీస వేతనాలు ఇలా అనేక అంశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. కొడవలూరు మండలంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని రాచెర్లపాడులో ఇఫ్కో సమస్య, చంద్రశేఖరపురంలో పారిశ్రామికవాడ సమస్య, పెయిలిపాళెంలో దళితులు సాగు చేసుకొంటున్న 42 ఎకరాల భూ సమస్య, ఉపాధిహామీ పథకంలో చేసిన పనులకు కూలీలు సక్రమంగా చెల్లించకపోవడం ఇలా అనేక సమస్యలు ఉన్నాయని తెలియజేశారు. భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బట్టేపాటి శ్యాముల్, కాంతారావు, తలారి నరసింహులు, బీ బుజ్జమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్మికులు

నాస్ పరీక్షలకు సిద్ధంకండి

బుచ్చిరెడ్డిపాళెం: అక్టోబరులో జరిగే నాస్ పరీక్షలకు 3, 5వ తరగతులకు చెందిన విద్యార్థులు సన్నద్ధం కావాలని రాష్ట్ర విద్యా, శిక్షణ, పరిశోధనా సంస్థ సంచాలకులు ఎంవీ రాజ్యలక్ష్మి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంతోపాటు బాలికోన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆమె మాట్లాడారు. 3వ తరగతి పూర్తయ్యేనాటికి విద్యార్థులు సాధించాల్సిన లక్ష్యాలు, 5వ తరగతి పూర్తయ్యేలోపు తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం తదితర విషయాల్లో విద్యార్థులు ఎలాంటి లక్ష్యాలు కలిగి ఉండాలో ఉపాధ్యాయులకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,5 తరగతుల విద్యార్థులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే అక్టోబరులో నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధంచేసి ప్రతి విద్యార్థి ఏ-గ్రేడ్ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ధర్నా

బుచ్చిరెడ్డిపాళెం: పోలీసుల స్వాధీనంలో ఉన్న వాహనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు బుచ్చిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు తనిఖీల పేరుతో పోలీసులు 250 వాహనాలను స్వాధీనం చేసుకున్నారన్నారు. వాటి విడుదలకు సంబంధించి తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. వాహనాలను విడిపించు కునేందుకు పోలీస్, కోర్టు చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి ఉపయోగం లేదన్నారు. పోలీసులే అపరాధ రుసుమును కట్టించుకొని వెంటనే వాహనాలను విడుదల చేయాలన్నారు. వాహనాలపై దాడులను సత్వరమే నిలిపి వేయాలన్నారు. విద్యార్హతతో సంబంధంలేకుండా నైపుణ్యత ఆధారంగా లైసెన్స్‌లు, బ్యాడ్జీలు మంజూరు చేయాలన్నారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ వెంకటస్వామిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లిఖార్జున, జానీబాషా,ఆటో యూనియన్ నాయకులు రాజయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

జొన్నవాడ ఆలయంలో ప్రత్యేక పూజలు

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: మండలంలోని జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేకంగా రుద్రాభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా శివుడికి ముఖ్యమైన సోమవారానికితోడు శ్రావణమాసం సోమవారం కావడం, అందులోనూ అమావాస్య రావడం విశేషమని పండితులు తెలిపారు, ఆలయానికి అధికసంఖ్యలో వచ్చిన భక్తులు స్వామి వారికి అధికసంఖ్యంలో రుద్రాభిషేకాలు నిర్వహించుకుని అమ్మవారికి నవావరణ, కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.



శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది

చైర్మన్ దంపతులకు శుభాకాంక్షలు

జొన్నవాడ కామాక్షితాయి ఆలయ కమిటీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది చైర్మన్ దంపతులకు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎన్నికల హామీలు వెంటనే నెరవేర్చాలి

బుచ్చిరెడ్డిపాళెం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో పలువురు మహిళలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కూరగాయలతోపాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని వాటిని నియంత్రించాలని మహిళలు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. అనంతరం వారు తహసీల్దార్ రవీంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తాళ్ల వెంకయ్య, తంబి రమణయ్య, గండవరపు మల్లిఖార్జున, దామరమడుగు సర్పంచు సురేష్, ఖాదర్‌బాషా, జానీబాషా, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

అధికంగా వసూలు చేస్తున్నారు

బుచ్చిరెడ్డిపాళెం: ప్రజలకు గ్యాస్ సిలిండర్లను డెలివరీ బాయ్‌లు అధిక ధరలకు అందజేస్తున్నారని సోమవారం మాల మహానాడు మండల అధ్యక్షుడు జూగుంట రాజశేఖర్ తహసీల్దార్ రవీంద్ర బాబుకు ఫిర్యాదుచేశారు. వినతిపత్రం అందజేశారు. సిలిండర్ ధర కంటే రూ. 40 అదనంగా వసూలు చేస్తున్నారని తెలియజేశారు.

దేవస్థాన హుండీకి సీల్

కొడవలూరు: మండలంలోని నార్తురాజుపాళెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి లక్ష్మీప్రసన్న ఆలయానికి దేవస్థాన ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ సోమవారం సీల్ వేశారు. దేవస్థానానికి చెందిన 22 సెంట్ల భూమి వేలంపాట నిమిత్తం సోమవారం దేవస్థాన ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ వచ్చారు. దేవస్థానం ఆదాయంపై అభ్యంతరాల దృష్ట్యా హుండీకి సీల్ వేశామన్నారు.

ఎన్ఎంయూ స్వర్ణోత్సవాలు

కోవూరు: పడుగుపాడులోని ఆర్టీసీ రీట్రేడింగ్ ఎదుట సోమవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నాన్ ఆపరేషన్ గౌరవాధ్యక్షులు గాదిరాజు అశోక్‌కుమార్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్మిక నాయకుడు రామమోహన్‌రావు ఎన్‌ఎమ్‌యూను స్థాపించారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

కోనేరును కాపాడండి

నెల్లూరు (కలెక్టరేట్) : ఆక్రమణల నుంచి కోనేరును కాపాడాలని కొడవలూరు మండలం చామదల వాసులు జేసీకి వెంకటసుబ్బారెడ్డికి విన్నవించారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో వారు జేసీని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాంతంలోని శివాలయం వద్దనున్న కోనేరు ఆక్రమణలకు గురవుతోందన్నారు. వెంకట్రామిరెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దీపపు ఎరలతో బిళ్లపురుగు నివారణ

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: వరిపొలంలో బిళ్లపురుగు కనిపించిన వెంటనే దీపపు ఎరలు ఏర్పాటు చేయడం ద్వారా వాటి సంఖ్యను తగ్గించుకోవచ్చని ఏవో నీరజ అన్నారు. రేబాల, కాళయకాగొల్లు గ్రామాల్లో సోమవారం వరిపొలాలను పరిశీలించారు. వరిలో సుడిదోమ, బిళ్లపురుగు, కాండంకుళ్లు గుర్తించి పలు సూచనలు చేశారు. వ్యవసాయ విస్తరణాధికారి అనూషా, రైతులు పాల్గొన్నారు.

పరమశివుడికి ప్రత్యేక పూజలు

ఉదయగిరి రూరల్: శ్రావణ మాసం చివరి సోమవారం, పోలాల అమావాస్య, సూర్యగ్రహణం సందర్భంగా సోమవారం భక్తులు పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి రోజు 40 ఏళ్లకోసారి వస్తుందని, ఈ రోజున పరమేశ్వరునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తే సకల సౌభాగ్యలు కలగడంతోపాటు పాపాల నుంచి విముక్తి పొందవచ్చని అర్చకులు తెలియచేశారు. గుడినరవ, కుర్రపల్లి, లింగాలదొన, అప్పసముద్రం, వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి, జడేదేవి గ్రామాలోని శివాలయాల్లో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

కో-ఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తులు

వరికుంటపాడు: నార్త్‌కృష్ణంరాజుపల్లి, వరికుంటపాడు పంచాయతీల్లో ఖాళీగా ఉన్న నాలుగు గ్రామ కోఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మండల కోఆర్డినేటర్ డీవీ రమణయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనేవారు పదో తరగతి పాసై, 18-30 సంవత్సరాలలోపు వయసు కలిగిన వారు, ఆ పంచాయతీకి చెందిన వారై ఉండాలన్నారు. అర్హులైన వారు ఈనెల 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రిసోర్సుపర్సన్ ప్రసాద్‌రావు

వింజమూరు: ఘన వ్యర్థాల నుంచి సంపద సృష్టి అంశంపై స్థానిక బైపాస్ రోడ్డులోని కేంద్రంలో సోమవారం ఉదయగిరి నియోజకవర్గంలోని ఐదు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. బాపట్ల జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ శిక్షణ కేంద్రం రిసోర్సుపర్సన్ కె.ప్రసాద్‌రావు మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ నాటికి అన్ని పంచాయతీలను చెత్తరహితంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. హరిత రాయబారులు ప్రతి ఇంటి నుంచి వ్యర్థాలను సేకరించాలన్నారు. వీటితో వర్మీ కంపోస్టును తయారుచేసి పంచాయతీలకు ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ రిసోర్సుపర్సన్ సత్యనారాయణ, సర్పంచ్ బాలకృష్ణారెడ్డి, జడ్పీటీసీ పీవీ నారాయణరెడ్డి తదితరులున్నారు.

గ్రీవెన్స్‌డేకు అధికారులంతా హాజరు కావాలి

సీతారామపురం: తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌డేకు మండలంలోని అధికారులందరూ విధిగా హాజరు కావాలని మండల ప్రత్యేకాధికారి విశ్వనాథ్ ఆదేశించారు. ఆయన సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయుల టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు స్థానిక కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎంఈవో మస్తాన్‌వలి, తహసీల్దారు కోటేశ్వరరావు, కేజీబీవీ ఎస్‌వో జయంతి, ఏవో వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

ఉదయగిరి: విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చొరవ చూపాలని ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ సంధ్యారాణి సూచించారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఉపాధ్యాయులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. అభ్యాసన ప్రక్రియలో విద్యార్థుల వెనుకబాటుకు కారణాలను ఉపాధ్యాయులు తెలుసుకోవాలన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన



భూములు పరిశీలిస్తున్న అధికారులు

సీతారామపురం: చిన్నాగంపల్లి, చింతోడు, నెమళ్ళదిన్నె గ్రామాల్లో రిజర్వు ఫారెస్టు సమీపంలోని ప్రభుత్వ భూములను సోమవారం ఉదయగిరి రేంజ్ అధికారి షేక్ అల్లాబక్షు పరిశీలించారు. సోమశిల ప్రాజెక్టుకు అటవీ భూములను కేటాయించడంతో ప్రత్యామ్నాయంగా మండలంలోని 2500 ఎకరాల ప్రభుత్వ భూమిని అటవీ అధికారులకు అప్పచెబుతుండడంతో, సోమశిల ప్రాజెక్టు అధికారులు, సర్వేయరు రత్నం, డీఆర్వో సునీల్‌కుమార్, అటవీ సిబ్బంది భూములను పరిశీలించారు.

నిధుల వ్యయంపై ఆడిట్

ఉదయగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆడిట్ నిర్వహించారు. సీనియర్ ఆడిటర్ సురేంద్రబాబు మాట్లాడుతూ 2016-17 ఆర్థిక సంవత్సరానికి జిల్లా పరిషత్, ప్రభుత్వం నుంచి మండల పరిషత్‌కు విడుదలైన నిధులు జమాఖర్చులపై ఆడిట్ నిర్వహిస్తున్నామన్నారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ ఫణిపవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంచం పట్టిన గుడినరవ

● జ్వరాల విజృంభణ ● ఏఎన్ఎం లేక అవస్థలు ● ప్రైవేటు వైద్యశాలలకు పరుగు



జ్వరంతో బాధపడుతున్న వెంకటేష్

ఉదయగిరి రూరల్: ప్రతి ఏటా వర్షాకాలంలో జ్వరాలు పట్టి పీడిస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో గుడినరవ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు మందు బిళ్ల ఇచ్చే వారు సైతం లేక పోవడంతో, ప్రైవేటు వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పారిశుధ్యం అధ్వానంగా మారింది. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, సిమెంటు రోడ్లు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై చేరి నిలిచిపోతోంది. అందువల్లే తరచూ వ్యాధు లబారిన పడుతున్నామని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలోని ప్రతి ఇంట్లో ఒకరో, ఇద్దరో జ్వర పీడితులున్నారు. బాలిబోయిన శ్రీనివాసులు, పెనుగొండ అంజలి, మట్ల అంకమ్మ, మద్దూరి వెంకటేష్, పెనుగొండ రమణమ్మ, బాలిబోయిన వీరమ్మ, వెంకటేశ్వర్లు, అంబటి భార్గవరెడ్డి, శ్రీనివాసులు తదితరులు జ్వరంతో మంచం పట్టారు. అంజలి అనే చిన్నారికి వారం రోజులుగా జ్వరం వస్తుండడంతో వింజమూరు తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు.

కనిపించని వైద్య సిబ్బంది

గ్రామంలో ఉన్న ఏఎన్ఎం బదిలీ కాగా, ఆ స్థానంలో ఎవరినీ నియమించకపోవడంతో మందుబిళ్ల ఇచ్చే నాథులు కూడా కరువయ్యాయి. దీంతో మిగిలిన వారు ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాల్లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కొంతమందికి జ్వరం తగ్గి, మళ్లీ వస్తుండడం, జలుబు, దగ్గు, ఆయాసం కూడా ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. వైద్యులు ఇవి వైరల్ జ్వరాలని, తాగునీటి కాలుష్యమే కారణమంటున్నారని, గ్రామస్థులు చెబుతున్నారు. ప్రతి ఏడాది జ్వరాలు సోకుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి జ్వరాల అదుపునకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జ్వరం వస్తూ పోతుంది



వారం రోజులుగా జ్వరం వస్తూ పోతోంది. జ్వరంతోపాటు దగ్గు, జలుబు ఉండడంతో ఆరోగ్యం క్షీణించింది. మా ఇంట్లో అందరూ జ్వరంతో బాధపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జ్వరాలను అదుపు చేయాలి.

\- పెనుగొండ రమణమ్మ

మందుబిళ్ల ఇచ్చే వారు లేరు



గ్రామంలో మందుబిళ్ల ఇచ్చేవారు కరువయ్యారు. ఏఎన్ఎం బదిలీ కావడంతో ఆమె స్థానంలో ఎవరినీ నియమించలేదు. దీంతో జ్వరంతో బాధపడుతున్న ప్రైవేటు వైద్యశాలలకు ఆశ్రయిస్తున్నారు.

\- బాలిబోయిన వీరమ్మ



వీధుల్లో మురుగునీరు

కరువు సహాయక చర్యలు చేపట్టండి

ఉదయగిరి: మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు కాకు వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించి, పని చేసిన వారికి కూలి వెంటనేచెల్లించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, కరువు మండలాల్లో రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పసుపు రైతులకు డబ్బులు అందేవిధంగా చూడాలన్నారు. పసుపు యార్డును పర్మనెంట్ చేయాలని, కరువు సమస్యలపై అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారు టి.వెంకటసునీల్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అమీర్, కామాక్షమ్మ, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, విజయమ్మ, వెంకటరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు

దుత్తలూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధరల పెరుగుదలకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై అసహనం వ్యక్తం చేశారు. తహసీల్దారు రామకృష్ణకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రచార కార్యదర్శి గుజ్జుల మల్లికార్జున, రైతు సంఘం నాయకులు సింహాద్రి, పచ్చవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరి: ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వింజమూరు: మెట్ట ప్రాంతాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. రాజవోలు నుంచి ఎత్తిపోతల ద్వారా వింజమూరు చెరువులకు నీటిని నింపి తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధిక ధరల నియంత్ర, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి మంజూరు, కనీస వేతనాలు, వ్యవసాయ కార్మికులకు నివేశన స్థలాలు తదితర సమస్యలు పరిష్కరించాలని తహసీల్దారు మస్తానయ్యకు వినతిపత్రం అందచేశారు. సీపీఎం నాయకులు లక్ష్మీనరసయ్య, తిరుమలయ్య పాల్గొన్నారు.

మూత లేని బోరు బావులను గుర్తించండి



అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ఉదయగిరి: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు టి.వెంకటసునీల్ మాట్లాడుతూ మండలంలోని మూత లేని బోరు బావులను గుర్తించి, మూసివేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గుడినరవలో ఇటీవల వేసిన సిమెంట్‌రోడ్డు కారణంగా వర్షపు నీరు ఇళ్లల్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండల ఉపాధ్యక్షుడు బాలిబోయిన శ్రీనివాసులయాదవ్ ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో వీరాస్వామి, ఎంఈవో పి.మోహన్‌రావు, పీఆర్ ఏఈ దయాళ్, వ్యవసాయాధికారి షేక్ జహీర్, ఏపీఎం కాంతారావు, ఈవోపీఆర్డీ కళాధర్ పాల్గొన్నారు.

వరికుంటపాడు: మండలంలో నిరుపయోగంగా బోరు బావులను తక్షణమే పూడ్చి వేయాలని ఎంపీడీవో జహీర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించి గ్రామాల్లో ఉన్న అలాంటి వాటిని గుర్తించాలన్నారు. వాటి యజమానులతో చర్చించి, పూడ్చివేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

సీతారామపురం/వరికుంటపాడు/దుత్తలూరు: సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులకు బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీడీవోలు కిరణ్‌కుమార్, జహీర్, నరసింహారావు సోమవారం తెలిపారు. అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

వింజమూరు: స్థానిక రవి పాఠశాలలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు కరస్పాండెంట్ జీ.శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

డీఆర్వోకు పదోన్నతి



సునీల్‌కుమార్

సీతారామపురం: సీతారామపురం మండల డీఆర్వో కేసీ సునీల్‌కుమార్‌కు ఫారెస్టు రేంజ్ అధికారిగా పదోన్నతి లభించింది. ప్రకాశం జిల్లా దోర్నాల రేంజ్‌కు ఇతన్ని కేటాయించినట్లు అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. సునీల్‌కుమార్ గత మూడు నెలల క్రితం సీతారామపురం డీఆర్వోగా బాధ్యతలు చేపట్టారు. 1998లో డీఆర్వోగా అటవీ శాఖలో ప్రవేశించిన ఆయనకు 19 ఏళ్ల తరువాత పదోన్నతి లభించింది.

కారు బోల్తా : ఇద్దరికి గాయాలు

దుత్తలూరు: చీరాల నుంచి పొద్దుటూరుకు వెళుతున్న కారు చింతలకుంట వద్ద సోమవారం అదుపుతప్పి బోల్తాపడింది. కారులో ప్రయాణిస్తున్న శ్రీనివాసులకు స్వల్ప గాయాలు కాగా, ఆయన సతీమణి శాంతికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ వెంకటరాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చుక్కల భూములకు రిజిస్ట్రేషన్లు జరిగేనా?

నెల్లూరు (హరనాథపురం): జిల్లాలో చుక్కల భూముల తాజా రికార్డులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అందకపోవడంతో వాటి రిజిస్ట్రేషన్లు జరగటం లేదు. ఇటీవల కలెక్టర్ జిల్లాలో చుక్కల భూముల లెక్కలను తేల్చి చెప్పారు. ఆ భూములను పక్కాగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వీలు కల్పిస్తామని చెప్పారు. దీంతో చుక్కల భూములను అనుభవిస్తున్న వారు రిజిస్ట్రేషన్లు చేయించుకోను సిద్ధమయ్యారు.

చుక్కల భూముల క్రమబద్ధీకరణ

1916లో సర్వే సెటిల్‌మెంట్ నిర్వహణ జరిగిన తర్వాత ఏ రిజిస్టర్ (దీనినే డైగ్లాట్ లేదా ఆర్ఎస్ఆర్) తయారు చేశారు. ఈ ఆర్ఎస్ఆర్ రిజిస్టర్‌లో 16వ కాలములో పట్టాదారు పేరు నమోదు అయిన చోట చుక్కలు పెట్టారు. ఇలాంటి భూములను చుక్కల భూములుగా పరిగణిస్తున్నారు. 2009 నుంచి ఇవి నిషేధిత భూములుగా పేర్కొన్నారు. ఈ భూముల క్రమబద్ధీకరణ చేయడానికి 10/2017 చట్టాన్ని ప్రభుత్వం గత మేలో తీసుకొచ్చింది. ఈ చట్టానికి సంబంధించిన నియమాలను జీవో నెంబర్ 298లో పేర్కొంది. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో 12లేదా ఎక్కువ సంవత్సరాలు (2017 మే 1కి ముందు) చుక్కల భూములు ఉంటే, ఆధీనంలో ఉండే వ్యక్తి మీసేవ ద్వారా ఫారం -3లో క్లెయిమ్ నమోదు చేసుకోవాలి. ఈ క్లెయిమ్‌ను సంబంధిత మండల తహసీల్దార్ ప్రాథమిక విచారణ తర్వాత, ఆ భూములకు సంబంధించిన వ్యక్తులకు తమ అభ్యంతరాలు తెలుపమని నోటీసులు కూడా పంపారు. నోటీసు, గ్రామంలో విచారణ తర్వాత జిల్లా కలెక్టర్ తమకు వచ్చిన అభ్యంతరాలు, సాక్ష్యాలు, ఆధారాలు, రికార్డుల పరిశీలన తర్వాత ఉత్తర్వులు జారీ చేస్తారు.

కార్యాలయాలకు అందని వివరాలు

అందని రికార్డులు

జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రర్ ఆఫ్‌హోల్డింగ్స్, గ్రామ లెక్కలు 10(1), ఆర్‌వోఆర్ రికార్డులు ఉండాలి. తాజా రికార్డులను తహసీల్దార్‌లు ఆ కార్యాలయాలకు అందచేయాలి. కానీ ఇంత వరకు అందచేయలేదు. జిల్లాలో 3.70 లక్షల ఎకరాల చుక్కల భూములు ఉన్నాయి. జిల్లాలో పట్టా, ప్రభుత్వ, అటవీ భూములన్నీ కలిపి 31.98 లక్షల ఎకరాలు ఉన్నాయి. 3.70 లక్షల ఎకరాల చుక్కల భూములలో క్రమబద్ధీకరణకు వీలున్న భూములను 1,31,603 ఎకరాలు ఉన్నట్లు జిల్లా అధికారులు గుర్తించారు. 2,38,297 ఎకరాల భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించారు. క్రమబద్ధీకరణకు అనుకూలంగా ఉన్న భూములను రిజిస్ట్రర్ చేసుకునే వీలుంది. క్రమ విక్రయాలు జరపుకోవచ్చు. అయితే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చుక్కల భూములకు సంబంధించి రెవెన్యూశాఖ నుంచి సమగ్ర సమాచారం లేదు. దీంతో ఆ భూములను రిజిస్టర్ చేయటం వీలు కావడం లేదు.

వివరాలు ఉంటే రిజిస్ట్రేషన్లు చేస్తాం

చుక్కల భూములకు సంబంధించి వివరాలు అందాల్సి ఉంది. సమగ్ర వివరాల నివేదిక అందిన తర్వాత పరిశీలించి రిజిస్ట్రేషన్లు చేస్తాం.

-జగన్మోహన్‌రావు, సబ్‌రిజిస్ట్రార్

అటల్ టింకరింగ్ ప్రయోగశాలకు దరఖాస్తు చేసుకోండి

నెల్లూరు (క్యాంపస్): విద్యార్థులు సాంకేతికపరమైన, సృజనాత్మకమైన ఆవిష్కరణలు చేసేలా అటల్ టింకరింగ్ ప్రయోగశాలను నెలకొల్పేందుకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో మువ్వా రామలింగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రయోగశాలకు రూ.20లక్షలను అందజేస్తారన్నారు. ప్రయోగశాల నెలకొల్పేందుకు కనీస సౌకర్యాలు కలిగిన అన్ని యాజమాన్యాలకు చెందిన ప్రతి ఉన్నత పాఠశాల దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం niti.gov.in వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 79955 0 3030 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేటి నుంచి ఎంసెట్ (బైపీసీ) చివరి కౌన్సెలింగ్

నెల్లూరు (క్యాంపస్): ఎంసెట్ బైపీసీ రాసిన విద్యార్థులకు మంగళవారం నుంచి చివరి దఫా కౌన్సెలింగ్ జరగనుంది. మంగళ, బుధవారాల్లో మొదటి ర్యాంకు నుంచి చివరి ర్యాంకు వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. నగరంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో ఈ కౌన్సెలింగ్ జరుగుతుంది. కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు ఈనెల 24వ తేదీ సాయంత్రం 6గంటల పైన ఆప్షన్‌లు పెట్టుకునే అవకాశం ఉంది.

అంతరాయం లేకుండా పోస్టల్ సేవలు

నెల్లూరు (సాంస్కృతికం): జిల్లా డాక్ సేవకుల సమ్మెతో పోస్టల్ సేవలకు అంతరాయం లేకుండా చూస్తామని నెల్లూరు పోస్టల్ సూపరింటెండెంట్ పీ విశ్వనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెయిల్ బ్యాగులు ఆగిపోకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సేవింగ్ బ్యాంకు, సుకన్య సమృద్ధి రికరింగ్ డిపాజిట్లు ఖాతాలకు నగదు చెల్లించదలచిన వారు సమీపంలోని సబ్ పోస్ట్ ఆఫీసుల్లో కానీ, హెచ్ పోస్టాఫీసుల్లో జమ చేసుకోవచ్చన్నారు. తపాలా శాఖకు ఆన్‌లైన్ వ్యవస్థ ఉన్నందున ఖాతాదారులు ఆ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మీ పేరుతో వచ్చిన రిజిస్టరు, మనీయార్డర్లు, మీ పిన్‌కోడ్ ఏరియాలోని సబ్‌పోస్టు ఆఫీసులో సంప్రదించి, తగిన గుర్తింపు కార్డు చూపించి తీసుకోవాలని తెలిపారు.

ఇఫీ జాతీయ ఉపాధ్యక్షుడిగా సూరిబాబు



నెల్లూరు (వేదాయపాళెం): ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఇఫీ) జాతీయ ఉపాధ్యక్షుడిగా దుగ్గిరాల సూరిబాబు ఎన్నిక కావడం హర్షణీయమని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీ రామయ్య, పీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాదులోని సుందరయ్య కళా నిలయంలో ఈఫీ 8వ జాతీయ మహాసభలు జరిగాయన్నారు. ఈ సభల్లో పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సూరిబాబు ఎన్నుకున్నారని పేర్కొన్నారు.

మైనారిటీ ఈడీని కలిసిన నూర్‌బాషా సంఘం నేతలు

నెల్లూరు (వేదాయపాళెం): మైనారిటీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన కే నారాయణను సోమవారం నూర్‌బాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ సలీం ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు కలిశారు. ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఖాదర్‌బాషా, నగర అధ్యక్షుడు బాబర్‌జాన్, సభ్యులు బాబు, హుస్సేన్, షేక్ మస్తాన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

'సింహపురి'కి ఐఎస్‌వో గుర్తింపు



ఐఎస్‌వో గుర్తింపు పత్రాన్ని చూపిస్తున్న రవీంద్రరెడ్డి

నెల్లూరు (వైద్యం): నెల్లూరులోని సింహపురి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి ఐఎస్‌వో గుర్తింపు వచ్చిందని ఆసుపత్రి చైర్మన్ కాటంరెడ్డి రవీంద్రరెడ్డి తెలిపారు. సోమవారం ఆసుపత్రిలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోగులకు అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఐఎస్‌వో సర్టిఫికెట్‌ను అందచేసిందన్నారు. ఐఎస్‌వో 9001 - 2015 ప్రమాణాలకు అనుగుణంగా ఆసుపత్రిలో రోగులకు అత్యున్నత ప్రమాణాలతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యాధుల నియంత్రణలో సింహపురి ఆసుపత్రికి మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ నమ్మకంతోనే జిల్లావ్యాప్తంగానే కాకుండా రాష్ట్రం దేశంలోనే పలు ప్రాంతాల నుంచి ఎంతో మంది రోగులు తమ ఆసుపత్రికి వచ్చి చికిత్సలు చేయించుకుంటున్నారన్నారు. ఐఎస్‌వో గుర్తింపుతో మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. త్వరలో కేన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కంటి విభాగం, మదర్ చైల్డ్ విభాగాలు కూడా ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు.

24న వేమన సాహిత్యంపై సదస్సు

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి) : ఈనెల 24వ తేదీన వర్ధమాన సమాజం ఆధ్వర్యంలో వేమన సాహిత్యంపై సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి మజ్జిగ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆ రోజు సాయంత్రం ఆరు గంటలకు పురమందిరంలోని మినీ హాలులో ఈ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధానవక్తగా ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొంటారని, వంటేరు కృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారన్నారని తెలిపారు.అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా ఎన్నికైన ప్రభాకర్‌రెడ్డిని ఈ సందర్భంగా సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. సాహితీవేత్తలు, విద్యార్థులు సదస్సుకు హాజరు కావాలని ఆయన కోరారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,786
సవర (8 గ్రాములు)	-	22,288
వెండి కిలో ధర	-	42,100
వెండి గ్రాము ధర	-	42.10

చికెన్ ధరలు

వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	84
లేయర్	82
స్కిన్ చికెన్	139
స్కిన్‌లెస్ చికెన్	163
లేయర్ మాంసం	140

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	94
లేయర్ లైవ్	82
స్కిన్ చికెన్	154
స్కిన్‌లెస్	180
లేయర్	140

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.2,500 నుంచి రూ. 3,200 వరకు

పండ్లు: రూ.1,500 నుంచి రూ.2,000 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	6.283 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	------------
అవుట్‌ఫ్లో :	50 క్యూసెక్కులు
ఆవిరి :	50 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికీ ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టోపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w f a k o i x h p k
a i b r e l l i m f
r z s p i n n i n g
t r i c k d l o g q
s k s d f p o t k h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఅక్తి ►
2. డిరాబ ►
3. వియంష ►
4. క్కుఎవ ►


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ►
2. MBOB ►
3. WODO ►
4. DETI ►


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను

లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను

వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ

జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ

జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.



స్వామివారి వాహనాన్ని లాగుతున్న భక్తులు



మూల విరాట్టుకు హారతిస్తున్న అర్చకుడు

- రాత్రికి గజవాహన సేవ
- పోటెత్తిన భక్తజనం

సూర్యప్రభ వాహనంపై వెంకయ్యస్వామి

వెంకటాచలం: గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా సోమవారం గోపూజతో నిత్య పూజలు మొదలయ్యాయి. అనంతరం సుప్రభాత సేవ, అభిషేకం, పూజ,హారతి, ప్రసాద వినియోగం, ఉత్సవ విగ్రహానికి అభిషేకం, సహస్రనామార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సూర్యప్రభ వాహనసేవ ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగింది. నాయుడుపేటకు చెందిన సన్నారెడ్డి కృష్ణారెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. సూర్యప్రభవాహనంపై కొలువైన స్వామివారికి గ్రామస్థులు కర్పూర నీరాజనాలు అందించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



ఉత్సవం ముందు భక్తులు

గజ వాహనంపై వెంకయ్యస్వామి

వెంకయ్య స్వామికి రాత్రి గజ వాహన సేవ నేత్ర పర్వంగా జరిగింది. ఈ సేవను తిలకించడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ సేవకు డీవీ నాయుడు ఉభయకర్తగా వ్యవహరించారు. నాట్యాచార్యులు శ్రీరామచంద్రమూర్తి శిష్యుల భరత నాట్య ప్రదర్శన భక్తులను అలరించాయి.



తలనీలాలు సమర్పిస్తున్న భక్తురాలు

ఉత్సవాల్లో నేడు

ఉత్సవాల్లో ఐదో రోజైన మంగళవారం ఉదయం స్వామి వారికి అశ్వవాహన సేవ జరుగుతుందని ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సేవకు వేమూరు కిషోర్‌కుమార్, గుదె శ్రీధర్ ఉభయకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. రాత్రికి పెదశేషవాహన సేవ ఉంటుందని, ఈదూరు రామ్మోహన్‌రెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరిస్తారని ఆయన వివరించారు.

హిందూ ధర్మం గొప్పది

కమాలనంద భారతి స్వామిజీ



మాట్లాడుతున్న కమాలనంద భారతి స్వామి

వెంకటగిరి(టౌన్): హిందూ ధర్మం చాలా గొప్పదని కమాలనంద భారతి స్వామిజీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతగుంటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రతి రోజు ధూప, దీపారాధన చేయాలని, అప్పుడే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. హిందూ ధర్మం చాలా సాంస్కృతికమైందన్నారు. హిందూ ధర్మంలో పుట్టి మతాలను మార్చడం చాలా అవివేకం అన్నారు. అనంతరం గ్రామస్థులకు దేవుడు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు కేవీకే ప్రసాద్, బీసీ సెల్ జిల్లా ప్రధన కార్యదర్శి తోట రామ చంద్రయ్య, టీడీపీ మండలాధ్యక్షుడు కే. సంజీవయ్య, ఉపాధ్యక్షుడు వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

? నంద్యాలలో ఎవరు గెలుస్తారో చెప్పు దొరా!

! అబ్బే.. నంద్యాలలో ఎవరు గెలుస్తారు... విచారణేనా, అరెస్టులుంటాయా.. ఇట్టాంటి ప్రశ్నలకు నా చిలక జవాబు చెప్పదు దొరా..!!



వీఆర్‌సీ సెంటర్‌లో చిలక జ్యోతిష్యం చెప్పించుకుంటున్న ఓ వృద్ధుడు

\- ఫొటో: గురుప్రసాద్


గురువులంటే ఇలా ఉండాలి




కలెక్టరేట్‌కు వచ్చి గురువు కోసం రూపొందించిన లోగో చూపుతున్న విద్యార్థులు

- స్ఫూర్తిదాయక లోగోలతో వివరణ
- తయారు చేసిన బుచ్చి చిన్నారులు
- అయ్యోర్లకు ప్రత్యేక లోగో కేటాయించాలని జేసీ-2కి వినతి
- ప్రభుత్వానికి నివేదిస్తామన్న అధికారులు

నెల్లూరు (కలెక్టరేట్) : గురువుల వద్ద విద్యా బుద్ధులు నేర్చుకుని, ఉన్నత స్థితికి చేరుకున్న తరువాత తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను మరుస్తున్న రోజులివి. ఇలాంటి రోజులలో తమలాంటి స్ఫూర్తి ప్రదాతలు ఉంటారని నిరూపిస్తున్నారు కొందరు చిన్నారులు. సోమవారం కలెక్టరేట్‌కు ఇలాంటి స్ఫూర్తిదాయక చిన్నారులు వచ్చారు. డాక్టర్లకు ప్రత్యేక లోగో ఉన్నట్లు, ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక గుర్తింపు లోగోలు ఉండాలని కోరుతూ గురువులను గౌరవిస్తూ తీర్చిదిద్దిన పలు రకాల లోగోలను తయారు చేసుకుని వచ్చారు బుచ్చిలోని గుత్తికొండ శ్రీరాములు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు. ఆ లోగోలు గురువుల పట్ల విద్యార్థులకు ఎంత గౌరవముందో తెలియజేస్తున్నాయి. అంతేకాక ఆ లోగోల కింద వివరణ సందేశాత్మకంగా ఉంది.



జాతి గతికి, ప్రగతికి గురువే కారకుడని చెబుతున్న లోగో



సూర్యుడు, ధర్మచక్రం లోగో



తామరపువ్వు, తాబేలు లోగోల ద్వారా వివరణ సందేశం

సూర్యుడి బొమ్మని, ధర్మచక్రాన్ని లోగోగా చిత్రించి అందులో టీచర్ అనే ఆంగ్ల పదం రాశారు. ఇందులో సూర్యుడు ప్రాణకోటికి వెలుగును ప్రసాదించే వాడని రాశారు. ధర్మచక్రం ధర్మానికి చిహ్నం అని రాశారు. సూర్యుడిలా అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టి జ్ఞానమనే ధర్మాన్ని నిలబెట్టే వాడే గురువని, వారిచ్చిన వివరణ అద్భుతం. అరచేతిలో తామరపువ్వు లోగోను చిత్రీకరించి, అరచేయిని గురువుగా అభివర్ణించారు. వికాసానికి చిహ్నంగా కమలాన్ని పేర్కొన్నారు. తాబేలు చిత్రాన్ని లోగోగా చిత్రీకరించి తాబేలును గురుస్వరూపంగా తెలిపారు. జాతి గతికి, ప్రగతికి కారకుడు. తన ధర్మంతో భారతదేశ అభివృద్ధి సాధించవగలడు. అది ఒక్క గురువుకే సాధ్యమని జాతీయ జెండాపై టీచర్ అర్థం వచ్చేలా "టి" అనే అక్షరంలో లోగో చిత్రీకరించారు. ఇలా పలు లోగోలు చిత్రీకరించి తెచ్చారు. ఆ లోగోలను జేసీ-2 వెంకట సుబ్బారెడ్డికి చూపారు. వాటిని చూసిన జేసీ - 2 వెంకట సుబ్బారెడ్డి, డీఆర్‌వో వెంకట సుబ్బయ్యలు విద్యార్థులు సృజనాత్మకతను మెచ్చుకున్నారు. అభినందించారు. లోగోలను ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లోగోలు చిత్రీకరించిన మౌనిక, శ్రీలక్ష్మీ, పవిత్ర, శిల్ప, దీపిక పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

కలిగిరి: ఈ నెల 19న తిరుపతిలో జరిగిన 1200 మీ, 1400 మీ. స్టేట్‌మీట్‌లో స్థానిక కస్తూర్బా విద్యాలయానికి చెందిన విద్యార్థినులు గుడిమెట్ల మల్లీశ్వరి(7వ తరగతి), తిరుమలశెట్టి భవాని(8వ తరగతి), తలపల పావని(9వ తరగ తి) రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి నేషనల్‌మీట్‌లో పాల్గొనటానికి అర్హత సాధించారని కేజీబీవీ ప్రత్యేకాధికారిణి బీ శ్రీలక్షమ్మ తెలిపారు. సోమవారం విద్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 25న ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో కూడా ఈ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ ముగ్గురు విద్యార్థినులు ఢిల్లీకి వెళ్లి రావడానికి అవసరమైన నగదును దాత చేకూరి కొండపనాయుడు సమకూరుస్తున్నారని పాఠశాల సిబ్బంది తెలిపారు.



ప్రతిభ చూపిన విద్యార్థినులతో ఉపాధ్యాయ సిబ్బంది

నేటి నుంచి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

చేజర్ల: భగవాన్ వెంకయ్యస్వామి జన్మస్థలమైన చేజర్ల మండలం నాగలవెల్లటూరులో వెంకయ్యస్వామి 18వ ఆరాధనోత్సవాలు మంగళవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సోంపల్లి రమణయ్యస్వామి తెలియజేశారు. మంగళవారం ఆరాధన, ప్రత్యేక పూజలు, బుధవారం డాక్టర్ టి.రమణయ్య-సుజాతమ్మ దంపతుల ఆధ్వర్యంలో సుప్రభాతం, అభిషేకాలతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

• ఇంటర్వ్యూ



పశుపోషకులు

అప్రమత్తం కావాలి

సుబ్బానాయుడు, పశువైద్యాధికారి

?. ప్రస్తుత సీజన్‌లో పశువులకు ఎలాంటి వ్యాధులు వస్తాయి?

!. ఈ సీజన్‌లో గేదెలకు గొంతువాపు, ఆవులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. వీటి నివారణకు ఈ నెల 26 నుంచి నెల రోజుల పాటు ఉచితంగా టీకాలు వేయనున్నాం

?. సబ్సిడీపై దాణా పంపిణీ చేశారా

!. ఇప్పటి వరకు 520 టన్నులు పంపిణీ చేశాం

?. పశుగ్రాసం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలు

!. 75శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం. 3 టన్నులు గడ్డివిత్తనాలు అందుబాటులో ఉన్నాయి. అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పొలాలకు సంబంధించిన పత్రాల తో పశువైద్యశాలలో సంప్రదించాలి.

- అనంతసాగరం

ప్రభుత్వ విధానాలతో ప్రజలపై భారం

ఆత్మకూరు: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా హామీలు అమలు చేయకపోవడంతో పాటు, ప్రజలపై ఆర్థికభారం మోపాయని సీపీఎం నేతలు ధ్వజమెత్తారు. సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆత్మకూరు తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన అనంతరం తహసీల్దారు బీ.కె.వెంకటేశులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం, సకాలంలో బ్యాంకు రుణాలు అందడం గగనతరంగా మారిందన్నారు. రుణమాఫీ నామమాత్రం కావడంతో, 14 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని ఆశ కల్పించిన నరేంద్రమోదీ ఉద్యోగాలు ఇవ్వకపోగా, రెండు లక్షల మంది అవుట్‌సోర్సు, కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఊడబెరికి ఘనతను చాటుకున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం పడిందన్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ధరలను నియంత్రించి, నిరుద్యోగభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు, 8 గంటల పని విధానం అమలు చేయడంతో పాటు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రుణమాఫీ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, అనుబంధసంఘాల నాయకులు గంటా లక్ష్మీపతి, ఆత్మకూరు నాగయ్య, మాజీ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సి.రామ కృష్ణారెడ్డి, డేవిడ్‌రాజు, సాలారుద్దీన్, నవనీత్, నాగేంద్ర పాల్గొన్నారు.



ఆత్మకూరు తహసీల్దారుకు వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఎం నేతలు



అనంతసాగరం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

అనంతసాగరంలో...

అనంతసాగరంలో సీపీఎంనేతలు బస్టాండ్‌సెంటర్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ నాయకులు లక్ష్మీపతి, పుల్లయ్య ప్రసంగించారు. సీపీఎం నాయకులు అన్వర్‌బాష, సుబ్బరాయుడు, ఫకూర్‌సా, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చని ప్రభుత్వం

మర్రిపాడు: మర్రిపాడు తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ తరుణంలో సీపీఎం నాయకులు మూలి వెంగయ్య మాట్లాడుతూ ఎన్నికల హామీలను ప్రభుత్వం నెరవేర్చడంలేదని దుయ్యబట్టారు. నిరుద్యోగ భృతి నుంచి వ్యవసాయ రుణాలమాఫీ వరకు ఒక్కటి కూడానెరవేర్చిన పాపానపోలేదన్నారు. మర్రిపాడు మండలంలోని నిరుద్యోగులకు, వలస వెళుతున్న కూలీలకు గూడు కల్పించడంతోపాటు హామీలను నెరవేర్చాలని తహసీల్దారు పద్మావతికి వినతిపత్రం అందచేశారు.

ఇళ్ల స్థలాలు ఇప్పించాలి

ఏఎస్‌పేట: నిరుపేద వ్యవసాయకూలీలకు ఇళ్ళస్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు గంటా లక్ష్మీపతి తెలిపారు. సోమవారం ఆయన ఏఎస్‌పేట ఇన్‌చార్జి తహసీల్దారు నాగరాజుకు వినతిపత్రం అందచేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిరుపేదలను ఆదుకోవడంలో విఫలమయ్యాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నా నియంత్రించలేకపోతున్నారని, నిరుద్యోగుల భృతి కల్పించాలని, ఉద్యోగాలు ఇవ్వాలని, ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగయ్య, సయ్యద్ అస్లాం, డేవిడ్, మొగల్ మస్తాన్‌బేగ్, సత్తార్, చిన్నబ్బయ్య, సయ్యద్ గౌస్‌బాషాతదితరులు పాల్గొన్నారు.



ఏఎస్‌పేట: ఇన్‌చార్జి తహసీల్దారుకు వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఎం నేతలు

సబ్సిడీ రుణాలకు రేపు ఇంటర్వ్యూలు

ఆత్మకూరు: సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా స్వయంఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. అభ్యర్థులు వారి కులము, ఆదాయం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులతో హాజరుకావాలని కోరారు.

మర్రిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులకు సబ్సిడీ రుణాలపై ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమేష్‌మోహన్‌బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో 1107 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

అనంతసాగరం: ఈ నెల 23న ఎంపీడీవో కార్యాలయంలో రుణాల మంజూరుకు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు.

చేజర్ల: చేజర్ల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలో ం ఎస్సీలకు 51, ఎస్టీలకు 8, బీసీలకు 30, కాపు 15, మైనార్టీలకు 23 రుణాల యూనిట్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. 728 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేస్తాం

• ఆర్‌అండ్‌బీ ఈఈ శివప్రసాద్

ఆత్మకూరు: పట్టణంలోని ఆర్టీసీ డిపో నుంచి సోమశిలరోడ్డు సెంటర్ వరకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేస్తామని ఆర్‌అండ్‌బీ ఈఈ శివప్రసాద్, డీఈ సురేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం వారు ఆత్మకూరు పట్టణంలో జ ఆర్డీవో, తహసీల్దారు కార్యాలయాల భవన సముదాయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు అధికారులను కలిసి ఏళ్ళ తరబడి రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడంలో అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. ఎవరి నుంచి నజరానాలు ముట్టాయని నిలదీశారు. దాంతో ఈఈ కొంత అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్నంతవరకు రోడ్డు పనులు చేపట్టి, ఆక్రమణలు తొలగించిన తర్వాత, పూర్తి స్థాయిలో రోడ్డు పనులు చేస్తామని తెలపగా, ఆక్రమణలు తొలగించిన తర్వాత, పూర్తిస్థాయిలో రోడ్డు వేయకపోతే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఏఈ గోపి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ సంధాని, పలువురు సీపీఎం నేతలు పాల్గొన్నారు.



ఆర్‌అండ్‌బీ అధికారులతో చర్చిస్తున్న సీపీఎం నేతలు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ గోపీనాథ్

ఏఎస్‌పేట: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. సోమవారం ఆయన అనుమసముద్రం గ్రామంలోని ఎస్టీ కాలనీలో రెమెడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇళ్ల పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తప్పనిసరి అన్నారు. ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెమెడీ సంస్థ కో-కన్వీనర్ ఎల్.జయలక్ష్మి, హైజీన్ ఎడ్యుకేటర్ సుమతి, వాట్సన్ ఆర్గనైజర్ జె.జయలక్ష్మి, ఏఎన్‌ఎంలు పద్మ, షమీమ్, అంగన్‌వాడీ కార్యకర్త ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆత్మకూరు: శ్రావణమాసం చివరి సోమవారం, సూర్యగ్రహణం, అమావాస్య, ఒకే రోజు రావడంతోఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని శివాలయంలో వేకువజాము నుంచే పూజలు ప్రారంభమయ్యాయి. శివున్ని పూజించి అభిషేకం చేయడం ద్వారా పాపాలు హరించుకుపోతాయని భక్తులు అత్యంత విశ్వాసంతో ఆలయంలో బారులు తీరారు. ఆలయ అర్చకులు మేళ్లచెరువు శివకుమార్‌శర్మ శివునికి మహాలింగార్చన, పాలాభిషేకం చేసి భక్తులకు ప్రసాదాలు అందచేశారు.

సీపీఎస్ గోడ పత్రిక విడుదల



గోడ పత్రిక విడుదల చేస్తున్న ఉద్యోగులు

మర్రిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో రమేష్‌మోహన్‌బాబు విజయవాడలోని బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాలలో సీపీఎస్ రద్దు డిమాండ్‌తో నిర్వహించనున్న మిలినీయం మార్చ్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సెప్టెంబర్ 1, 2004 నుంచి ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన దాదాపు 1.50 లక్షల మంది కుటుంబాలకు పాత పెన్షన్ విధానాన్ని కల్పించాలని కోరారు. మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకర్, రసూల్, ఉద్యోగులు ప్రశాంతి, శ్రీనివాసులు, మల్లికార్జున, గోపి, మధు పాల్గొన్నారు.

- తారురోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు
- గ్రామీణ ప్రాంతాలకు ప్రయాణం ఇక సులభతరం
- హర్షం వ్యక్తం చేస్తున్న నేతలు, ప్రజలు


అధ్వానంగా గ్రామీణ రహదారి

గ్రామీణ రహదారులకు మహర్దశ

అనంతసాగరం: గ్రామీణ ప్రాంత రహదారులను తారురోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని రహదారులకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిధులు కేటాయించడంతో త్వరలో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. అనంతసాగరం మండలంలోని కొత్తపల్లి నుంచి వెంగమనాయుడుపల్లి, కచ్చిదేవ రాయపల్లి మీదుగా పాతదేవరాయపల్లి వరకు రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షాలు పడిన సమయంలో ఈ రహదారి బురదమయంగా మారి వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగేది. అధికంగా వర్షాలు కురిస్తే ఆయా గ్రామాల నుంచి రాకపోకలు పూర్తిగా స్తంభిస్తాయి. 7.2 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ రహదారిని తారురోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసింది. మినగల్లు పంచాయతీ పరిధిలోని లక్కరాజుపల్లి, నల్లరాజుపాళెం గ్రామాలకు మట్టిరోడ్డుండడంతో ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. ఈ రహదారిని రూ.4 కోట్లతో తారురోడ్డుగా మార్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అనంతసాగరం నుంచి బెడుసుపల్లి, శ్రీనివాస పురం రహదారి మూడు కిలోమీటర్ల మేర గోతులమయం కావడంతో, దాదాపు రూ.3 కోట్లతో ఈ పనులు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అగ్రహారం నుంచి కడప జిల్లా బద్వేలుకు లింక్ చేసే వడ్డిపాళెం రహదారిని రూ.3 కోట్లతో అభివృద్ధి చేయనుండడంతో గోగులపల్లి, వడ్డిపాళెం, తదితర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు ప్రధాన రహదారి నుంచి వెంకటరెడ్డిపల్లికి, నల్లపరెడ్డిపల్లికి తారురోడ్ల పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అనంతసాగరం లో జరిగిన మండల కార్యకర్తల సమా వేశంలో మాజీ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి ఈ వివరాలు ప్రకటించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శుభపరిణామం



అనంతసాగరం మండలంలోని గ్రామీణ రహదారులను తారురోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం శుభపరిణామం. మండలంలో తారురోడ్ల నిర్మాణంతో పల్లెలకు ప్రయాణం సులభతరమవుతుంది.

- శాకమూరి సుబ్బారావు, మండల టీడీపీ ప్రధానకార్యదర్శి


ప్రయాణ కష్టాలు తీరుతాయి



మినగల్లు పంచాయతీ పరిధిలో లక్కరాజుపల్లి, నల్లరాజుపాళెం గ్రామాలకు తారురోడ్లు లేవు. పంచాయతీ నిధులతో గ్రావెల్‌రోడ్లు ఏర్పాటు చేశాం. ప్రస్తుతం తారురోడ్లు వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉంది.

- రాపూరు జనార్దన్‌రెడ్డి, ఉపసర్పంచు, మినగల్లు

వర్షం పడితే రాకపోకలు కట్



కొత్తపల్లి నుంచి కచ్చిరిదేవరాయపల్లి వరకు రహదారి అధ్వానంగా ఉంది. వర్షాలుపడిన సమయంలో రాకపోకలు నిలిచిపోతాయి. చాలా మంది ప్రమాదాలకు గురయ్యారు. ఈ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

- చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచు, కొత్తపల్లి

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులకు చెక్

సంగం: ఎంఆర్ వ్యాక్సిన్ రెండు వ్యాధులను దూరం చేస్తుందని ఆత్మకూరు డివిజన్ పీఎంపీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు శ్రీహరిబాబు తెలిపారు. సోమవారం మండలంలోని దువ్వూరు పాఠశాల విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. టీకాలు వేయించుకున్న విద్యార్థులకు పీఎంపీ అసోసియేషన్ బిస్కెట్లు, చాకెట్లు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా పీఎంపీ డాక్టర్ శ్రీహరిబాబు మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా రహిత సమాజం నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సులోచన, ఏఎన్ఎం భవాని, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ప్రాణాంతకరమైన మీజిల్స్, రూబెల్లా వ్యాధులను నిర్మూలించే ఒదుకు చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేసి ధ్రువీకరణపత్రాలను అందచేస్తున్నామని మహిమలూరు ఆరోగ్య విస్తరణాధికారి షేక్ జావీద్ తెలిపారు. సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ఉపాధ్యాయులు రామిరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


వెంకట్రావుపల్లి పాఠశాలలో ధ్రువీకరణపత్రాలు అందుకున్న విద్యార్థులు

ఉపాధ్యాయులు సేవా తత్పరులు


సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు

ఏఎస్‌పేట: అంకితభావంతో విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులు సేవాతత్పరులని ప్రధానోపాధ్యాయుడు పి.వి.రమణయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుడిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎనిమిదేళ్లుగా పాఠశాలలో పని చేస్తున్న గణితం ఉపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసులు, భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు సీహెచ్ గోపి, పీఈటీ సాయిక్రిష్ణ బదిలీపై వెళ్ళగా, ఆయా స్థానాల్లో కె.వెంకటరమణయ్య, పి.రవిబాబు, ఎం.వాసు పాఠశాలల్లో బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.అనీల్‌కుమార్, టి.ప్రసాద్‌రావు, సీహెచ్ మహేంద్ర, ఈ.నిర్మలమ్మ, పి.గీతాలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి నుంచి బోరుగుంతల పరిశీలన

ఏఎస్‌పేట: మండలంలో నిరుపయోగంగా ఉన్న బోరు గుంతలను మంగళవారం నుంచి పరిశీలించనున్నట్లు ఎంపీడీవో రమణయ్య తెలిపారు. తహసీల్దారు, వ్యవసాయశాఖాధికారి, గ్రామ స్థాయి అధికారులతో కలిసి మంగళవారం నుంచి 25వ తేదీ వరకు నిరుపయోగంగా ఉన్న బోరుగుంతలు గుర్తించి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

విద్యార్థులకు బస్సుపాసులు పంపిణీ

అనంతసాగరం: అనంతసాగరం మండల ఉపాధ్యక్షుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి దాతృత్వంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉచితంగా బస్సుపాసులను అందచేశారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో ఆర్టీసీ సిబ్బంది పాసులు పంపిణీ చేశారు. రాపూరు వెంకటసుబ్బారెడ్డికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

మోటార్లకు రిమోట్ కంట్రోల్‌పై అవగాహన


రైతుల నుంచి ఆధార పత్రాలు స్వీకరిస్తున్న అనిల్‌కుమార్

సైదాపురం: వ్యవసాయానికి ఉపయోగించే 5 హెచ్‌పీ విద్యుత్ మోటార్లకు రిమోట్ కంట్రోల్ వినియోగంపై సోమవారం చకవోలులో రైతులకు ట్రాన్స్‌కో అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో డీఈఈ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వాడుకలో ఉన్న మోటార్లను తొలగించి రిమోట్ సిస్టంతో 5హెచ్‌పీ మోటార్లను అందజేస్తామన్నారు. పాత మోటర్లను ఈఈఎస్ఎల్ కంపెనీవారు తీసుకుని కొత్త మోటర్లను సిమ్ కార్డుతో ఉపయోగపడే విధంగా ఉచితంగా ఇస్తారన్నారు. రాత్రి వేళల్లో మోటర్లు వేసేందుకు పొలాల్లోకి వెళ్లి రైతులు విషపురుగుల కాటుకు గురవకుండా ఇంటి నుంచే రిమోట్‌కంట్రోల్ ద్వారా మోటర్ను ఆన్, ఆఫ్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. చీకవోలు, అన్నంరాజుపల్లి, ఆర్‌వైజీ పాళెం, లింగసముద్రం. తిప్పిరెడ్డిపల్లి, తోకలపూడి, రాగనరామాపురం గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించి రైతు ఆధార పత్రాలను స్వీకరించామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ ఏడీఈ అమీర్‌జాన్, ఏఈ మల్లికార్జున్, ఈఈఎస్ఎల్ కంపెనీ కోఆర్డినేటర్ సందీప్, సిబ్బంది, సర్పంచు సజ్జారు రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుల పరిశీలన

సంగం: సంగంలో రూ. 59.5 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు సోమవారం పరిశీలించారు. సంగంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 59.5 లక్షలతో వెంకయ్యస్వామి ఆలయం వద్ద, తిరుమనతిప్పలో రెండు వాటర్ ట్యాంకులను నిర్మించి పైపు లైన్లు ఏర్పాటు చేశారు. ఈ పనుల నాణ్యతపై క్వాలిటీ కంట్రోలు డీఈ అబ్దుల్ మదీన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు తనిఖీ చేశారు. వారి వెంట ఏఈ గౌస్ అహ్మద్, కాంట్రాక్టర్ ఉన్నారు.


ట్యాంకు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

కోటేశ్వరాలయం కిటకిట

చేజర్ల: మండలంలోని కోటితీర్థంలో ఉన్న కోటేశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసంలో సూర్య గ్రహణం, అమావాస్య, సోమవారం ఈ నాలుగు ఒకే రోజు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివార్లను దర్శించుకున్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

అనంతసాగరం: సోమశిలలో అర్హులైన మాదిగలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆ గ్రామానికి చెందిన కొందరు అనంతసాగరం రెవెన్యూ కార్యాలయంలో అధికారులకు విన్నవించారు. సోమశిలలోని గిరిజనకాలనీ వద్ద తమకు గతంలో లేఅవుట్లు వేశారని, అయితే ఇంతవరకు స్థలాలు ఇవ్వలేదని వాపోయారు. గ్రీవెన్స్‌డేలో తహసీల్దారు లేకపోవడంతో డీటీ మధుసూదన్‌రావుకు వినతిపత్రం అందచేసి త్వరితగతిన పట్టాలు ఇచ్చేలా చూడాలని వారు కోరారు.


విద్యార్థులకు మిఠాయిలు పంచుతున్న సుబ్బయ్య

ఆదర్శప్రాయుడు రాజీవ్‌గాంధీ

అనంతసాగరం: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ ఆదర్శప్రాయుడని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ ఉద్యోగ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు బల్లి సుబ్బయ్య తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సోమవారం సోమశిల ఉన్నతపాఠశాలలో ఆయన విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి సేవలను విద్యార్థులకు వివరించారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

అనంతసాగరం: అనంతసాగరం ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాల్లో ఇస్తున్న శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు తెలుగు, గణితం, ఆంగ్లం, సైన్సు సబ్జెక్టులపై శిక్షణ ఇస్తున్నట్లు ఎంఈవో చలమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీ చంద్రశేఖర్‌రెడ్డి, పీఆర్‌పీ మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై అధికారుల దాడులు

రాపూరు: కొండకింద గ్రామమైన పంగిలిలో నిర్వహిస్తున్న బెల్టుషాపులపై సోమవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మద్యం విక్రయిస్తున్న సుబ్బారావును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రమణ తెలిపారు. మండలంలో ఎక్కడైనా మద్యం విక్రయాలు సాగిస్తుంటే తమకు సమాచారం అందించాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఊరటనిచ్చిన వర్షం

చేజర్ల: రెండు రోజులుగా కురుస్తున్న వర్షం మెట్టప్రాంత రైతులకు కొంతమేర ఊరటనిచ్చింది. ఆదురుపల్లి, చిత్తలూరు, కొల్లపనాయుడుపల్లి, పరిసర గ్రామాల్లోని ఉద్యానవన పంటలు పూర్తిగా ఎండిపోయే సమయంలో శని, ఆదివారం రాత్రివేళల్లో కురిసిన వర్షానికి రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

గూడూరు(టౌన్): స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రవూఫ్ మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పలు సూచనలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్‌బాబ్జి, శివకుమార్, ఆదిలక్ష్మి, సుమలత, సౌజన్య, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలే వినియోగించాలి

గూడూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన అన్నారు. సోమవారం స్థానిక టవర్‌క్లాక్ కూడలిలో జై భారత్ సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. ముందుగా స్థానిక డీఆర్‌డబ్ల్యు కళాశాల నుంచి విద్యార్థినులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించి టవర్‌క్లాక్ కూడలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టో ప్యారిస్‌తో


గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన

తయారు చేసిన వినాయక విగ్రహాలలో రసాయనిక పదార్థాలు ఉండటం వలన నిమజ్జన సమయంలో నీటిని కలుషితం చేస్తాయన్నారు. మట్టి విగ్రహాలను వినియోగించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. తన వంతుగా మట్టి వినాయక విగ్రహాలు ప్రజలకు అందజేసేందుకు పడివేల అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బారావు, సంస్థ ప్రతినిధులు నాగరాజు, నారాయణ, బాలసుబ్రహ్మణ్యం, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

26న వైసీపీ నియోజకవర్గస్థాయి సమావేశం

గూడూరు: స్థానిక సీఆర్‌రెడ్డి కల్యాణ మండపంలో ఈ నెల 26న వైసీపీ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మేరిగ మురళీధర్ కోరారు. సోమవారం స్థానిక వైసీపీ రాష్ట్ర నాయకుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి నివాసంలో బూత్ లెవల్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యకర్తలు పనిచేయాలన్నారు. 26న జరిగే సమావేశంలో వీటిపై చర్చించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ నవరత్నాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నాశిన నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్, మెట్టా రాధాకృష్ణారెడ్డి, చోళవరం గిరిబాబు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బూత్ కమిటీల సమావేశం


మాట్లాడుతున్న మేరిగ మురళి

చిల్లకూరు: మండలంలోని వరగలి క్రాస్‌రోడ్డు వద్ద వైసీపీ నాయకుడు మేరిగ మురళి ఆధ్వర్యంలో బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 39 బూత్ కమిటీలకు సంబంధించి ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ ప్రతిష్ఠతకు పాటుపడేవారికి కమిటీలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నంరెడ్డి పరంధామరెడ్డి, ఓడూరు బాలకృష్ణారెడ్డి, యల్లంటి వేణురెడ్డి, బూతు సుబ్రహ్మణ్యం, చిట్టేటి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పట్టణ అధ్యక్షుడు గున్నయ్య మృతి

కోట: టీడీపీ కోట పట్టణ అధ్యక్షుడు మరి గున్నయ్య (47) సోమవారం సాయంత్రం మృతి చెందారు. కొంత కాలంగా గున్నయ్య గుండె జబ్బుతో బాధ పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ కార్పొరేటర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గున్నయ్య మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆయన పార్టీలో కొనసాగుతున్నారు.

నిఘా నిస్తేజం!

● నిరుపయోగంగా సీసీ కెమెరాలు ● దాతల దాతృత్వం వృథా


బనిగిసాహెబ్‌పేట ప్రాంతంలో సీసీ కెమెరాలు

> గూడూరు
> పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ధ్రుతరాష్ట్రుడ్ని మరిపిస్తున్నాయి. పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరుపయోగంగా మారాయి. కెమెరాలు కనిపిస్తున్నాయి తప్ప అందులో ఏ దృశ్యం రికార్డు కావడం లేదు. దీంతో నిఘా నేత్రాలకు దాతల దాతృత్వం వృథా అయిందన్న విమర్శలు వ్యక్తమవుతోన్నాయి. వీటిపై పర్యవేక్షణ, మెయింటెనెన్స్ లేకపోవడంతో మూడే ళ్లుగా నిఘా నేత్రాలు నిర్వీర్యంగా మారాయి.
> - గూడూరుటౌన్

గూడూరు పట్టణంలో నిఘా పటిష్టం చేసేందుకు మూడేళ్ల క్రితం పలువురు దాతలు లక్షలాది రూపాయలు వ్యయంతో పట్టణంలో వివిధ ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యత పోలీసు శాఖపై చేపట్టింది. ఒకటో పట్టణ పరిధిలో టవర్‌క్లాక్ కేంద్రం, రైతుబజారు, గాంధీబొమ్మ, కుమ్మరవీధి, ఆసుపత్రి రోడ్డు, రైల్వేస్టేషన్, సాధుపేట, బనిగిసాహెబ్‌పేట, వివేకానందరోడ్డు ప్రాంతాలతోపాటు రెండో పట్టణ పరిధిలోని జీఎస్‌రాయులు సెంటర్, కోర్టు సెంటర్, మాళవ్యనగర్ సెంటర్ తదితర ప్రాంతాలలో సుమారు 65 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే వీటి పర్యవేక్షణ కొరవడటంతో సీసీ కెమెరాలు పలు ప్రాంతాల్లో పనిచేయడం లేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దెబ్బతిన్న సీసీ కెమెరాలను మరమ్మతులు చేయించలేదు. పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు ఫ్లెక్సీలు, జెండాలు అడ్డుగా ఉండటంతో వాటి వలన ప్రయోజనం లేకుండాపోయింది. సీసీ కెమెరాలను అన్నింటికి అనుసంధానం చేసే ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. దీంతో ఎంతో ఉపయోగకరంగా ఉండే సీసీ కెమెరాలు నిరుపయోగంగా మారాయి. పట్టణంలో ఇటీవల చోటు చేసుకుంటున్న వరుస చోరీలకు పాల్పడే వారిని గుర్తించేందుకు వీలు లేకుండా పోయింది. ఇకనైనా అధికారులు సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకువచ్చి పట్టణాన్ని నిఘా నీడలో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



రైల్వేస్టేషన్ ముఖద్వారం వద్ద..

కర్మాగారంతో పర్యావరణానికి ముప్పు


ధర్నా చేస్తున్న మేగనూరు గ్రామస్థులు

గూడూరు: మండలంలోని మేగనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కర్మాగారం నుంచి వెలువడే వాయువుల వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడి అవస్థ పడుతున్నామని సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట మేగనూరు గ్రామస్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు కేవీ కృష్ణయ్య మాట్లాడుతూ మేగనూరు సమీపంలో రెండేళ్ల క్రితం ఓ కర్మాగారాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కర్మాగారం నుంచి విషవాయువులు దుర్వాసనతో వస్తున్నాయన్నారు. దీంతో గ్రామస్థులు వివిధ రకాల వ్యాధులను గురవుతున్నారన్నారు. ఈ కర్మాగారం వలన ప్రజారోగ్యం దెబ్బతింటుందన్నారు. అధికారులు స్పందించి విచారణ నిర్వహించి గ్రామస్థులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం ఆర్డీవో అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెంచలరావు, రవీంద్ర, శివకుమార్, సురేష్, రాజమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు


ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వాగ్దానాలు అమలు చేయాలి

బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు, పింఛన్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, కార్మికులకు కనీస వేతనాలు అందించాలన్నారు. ప్రధాన మంత్రి మోదీ దేశవ్యాప్తంగా 2 కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని తెలిపారన్నారు ఉద్యోగాలు ఇవ్వకపోగా రెండు లక్షల కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించారన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనంతరం ఆర్డీవో అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశవులు, వీవీ రమణయ్య, ము త్యాలయ్య, పామంజి మణి, చంద్రయ్య, పద్మావతి పాల్గొన్నారు.

బార్‌పై ఎక్సైజ్ అధికారుల దాడి

గూడూరు(టౌన్): స్థానిక ఆసుపత్రి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ బార్‌పై సోమవారం విజయవాడకు చెందిన ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సూపరింటెండెంట్ రమణ ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారని ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. బార్‌లో మద్యాన్ని ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయించడంతోపాటు మద్యం బాటిల్ పార్శిల్ ఇచ్చినందుకు కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు.

ఎస్‌బీఐ ఉద్యోగుల నిరసన

గూడూరు(రూరల్): బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం స్థానిక స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఉద్యోగులు స్థానిక బ్యాంకు వద్ద భోజన విరామ సమయంలో నల్లబాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని తమ న్యాయమైన డిమాండ్లు సాధించుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ మంగళవారం సమ్మెకు దిగుతామన్నారు. అందులో భాగంగా ఈ నిరసన తెలుపుతున్నామన్నారు.

సీఎం హామీలు నెరవేరేలా చూడండి

గూడూరు(రూరల్): చెన్నూరు గ్రామాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు నెరవేరేలా అధికారులు చొరవ చూపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చేవూరు విజయమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయమోహన్‌రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు గ్రామంలో స్టేడియం, కల్యాణ మండపాలు నిర్మించాల్సి ఉందన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చెన్నూరుకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు పలు హామీలు ఇచ్చారని, వాటిని అధికారులు కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న చేవూరు

సినిమా గైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	నేనే రాజు నేనే మంత్రి
సుందరమహల్:	జయ జానకి నాయక
సీవీ :	ఫిదా
సంగం:	లై

కోట

ఆర్ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	జయ జానకి నాయక
అరుణ:	నేనే రాజు నేనే మంత్రి

ఆటో ఢీకొని ఒకరికి గాయాలు

చిల్లకూరు: మండలంలోని బూదనం గ్రామ సమీపంలో సోమవారం వేకువజామున ఆటో ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. నాయుడుపేట మండలం అయ్యప్పరెడ్డిపాళెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు బూదనంలోని బంధువుల ఇంటికి వచ్చి తిరిగి గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ఆటో శ్రీనివాసులను ఢీకొంది. దీంతో శ్రీనివాసులకు గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్త గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'ఎన్‌బీకేఆర్' విద్యార్థుల శ్రమదానం



పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

వాకాడు: గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పరిశుభ్రతే లక్ష్యంగా కోట మండలం విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఆ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్‌రావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని జాంగ్రపేట గ్రామంలో సోమవారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జాంగ్రపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులకు ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమం వారం రోజులపాటు జరుగుతుందని, జాంగ్రపేట గ్రామాన్ని పరిశుభ్రత గ్రామంగా తీర్చిదిద్దాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థులు పాఠశాల ఆవరణంలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీహరిరెడ్డి, రాజా పాల్గొన్నారు.

ఆసుపత్రిలో అటకెక్కిన టీవీలు!



గూడూరు ఏరియా ఆసుపత్రిలో పనిచేయని టీవీ, డీవీడీ

- పర్యవేక్షణ కరువు
- రూ.లక్షల ప్రజాధనం వృథా

గూడూరు : నయంకాని వ్యాధి హెచ్ఐవీపై అవగాహన లేక పోవడంతో ఎందరో మృత్యువాత పడుతున్నారు. దీనిపై ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆసుపత్రుల్లో టీవీ ప్రోగ్రాం ప్రారంభించింది. దీనిపై పర్యవేక్షణ కరువై ఈ కార్యక్రమం అటకెక్కింది. గత ప్రభుత్వ హయాంలో కాథలిక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో 24 గంటలు పని చేసే 28 ప్రభుత్వ వైద్యశాలల్లో ఒక్కో వైద్యశాలకు రూ.25వేలు విలువ చేసే టీవీ, డీవీడీ ప్లేయర్‌ను అందజేసింది. సీడీల ద్వారా పలు అంశాలను రూపొందించింది. ఎయిడ్స్ సోకడానికి గల కారణాలు, వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి సంక్రమించే విధానాలు తదితర వాటి గురించి టీవీల ద్వారా ఆసుపత్రుల్లో జనానికి అవగాహన కల్పించేవారు. వీటి నిర్వహణ ఆ వైద్యశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్, ఏఎన్ఎం చూడాల్సి ఉంది. కానీ వారు సక్రమంగా నిర్వహించకపోవడమే కాకుండా కొన్ని చోట్ల అసలు వీటి ఆలనాపాలనా చూసేవారే కరువయ్యారు. సదరు వైద్యశాల ఇన్‌చార్జి డాక్టర్ కూడా పర్యవేక్షించాల్సి ఉన్నా వారు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో టీవీ ప్రోగ్రాం కొనసాగడంలేదు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రారంభించిన ఈ పథకం ప్రారంభించిన కొద్ది రోజులకే నిరుపయోగంగా మారింది. లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన టీవీలు, డీవీడీ ప్లేయర్లు పనికిరాకుండా పోయాయి. మూడేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగడంతో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోయింది. గూడూరు, కావలి, ఉదయగిరి, కోట తదితర ప్రాంతాలలో టీవీలు, డీవీడీలు నిరుపయోగంగా మారాయి. కొన్ని చోట్ల మరమ్మతులకు గురై మూలన పడ్డాయి. నిర్లక్ష్యం కారణంగా విలువైన పరికరాలు నిరుపయోగంగా మారాయి. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా టీవీలు, డీవీడీలను వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

కోట: ఇసుక తరలింపులో కచ్చితంగా నిబంధనలు పాటించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కేఎం రోజ్‌మాండ్ హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వాల్టా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు స్థానికంగా ఉన్న ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లు, పక్కాగృహాల నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకుండా ఆయా నదుల నుంచి ఇసుకను తరలించుకోవచ్చన్నారు. పరిశ్రమలు, ప్రైవేటు భవనాల నిర్మాణానికి సంబంధించి కచ్చితంగా అనుమతులు పొందాలన్నారు. అనుమతులు పొందిన యజమానులు ఇసుక తరలించే వాహనాలకు జీపీఎస్ సౌకర్యం కలిగి ఉండాలన్నారు. జీపీఎస్ సౌకర్యం లేని వాహనాలను ఎట్టి పరిస్థితులలో అనుమతించమన్నారు. మండలంలోని చల్లకాలువ నది పరిధిలోగల రుద్రవరం, చెందోడు, గూడలి, ఉత్తమ నెల్లూరు ప్రాంతాల నుంచి మాత్రమే ఇసుకను తరలించుకునేందుకు అనుమతులు ఉన్నాయన్నారు. ఎక్కడైనా లోపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బ్రహ్మయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భావనారాయణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు రేపు ఇంటర్వ్యూలు

చిల్లకూరు: స్థానిక మండల కార్యాలయంలో ఈ నెల 23వ తేదీన 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ వర్గాలకు అందించే సబ్సిడీ రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో విజయేంద్రకుమార్ సోమవారం తెలిపారు. మండలంలో అన్ని కేటగిరీలకు సంబంధించి 200 యూనిట్లకు 1400 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను వెంట తెచ్చుకోవాలన్నారు. ఉదయం 10 గంటలకు ఎస్సీలకు మధ్యాహ్నం 2 గంటలకు ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. అభ్యర్థులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

కోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 23న వివిధ కార్పొరేషన్‌ల నుంచి రుణాలు పొందేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో బ్రహ్మయ్య సోమవారం తెలిపారు. మండలంలోని 21 పంచాయతీలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, క్రిస్టియన్ మైనార్టీల అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. గతంలో మీసేవా ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. కొంతమంది నిరుద్యోగులకు వారి మొబైల్ ఫోన్‌లో 22న రుణాల కొరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని మెసేజ్‌లు వచ్చాయన్నారు. దీనిని పరిగణలోకి తీసుకోకుండా 23వ తేదీ ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

మోటారు సైకిల్ కాల్చివేశారని ఫిర్యాదు

చిల్లకూరు: స్థానిక మండల కార్యాలయం సమీపంలో నివాసముంటున్న శ్రీలతకు చెందిన మోటారుసైకిల్‌ను సోమవారం వేకువజామున గుర్తుతెలియని వ్యక్తులు కాల్చివేశారని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్రీలత ఇంటి ముందున్న బైకును నిలిపి ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు బైకుపై పెట్రోలు పోసి కాల్చి వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు గుర్తించి మంటలను ఆర్పి వేశామన్నారు. అయితే అప్పటికే బైకు పెట్రోలు ట్యాంకు కవరు, ముందు భాగం కాలిపోయినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకాలు



ప్రత్యేక అలంకారంలో చంద్రమౌళేశ్వరుడు

కోట: మండలంలోని గూడలిలో కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయం, కర్లపూడిలోని జ్ఞానప్రసూనాంబ చంద్రమౌళేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం రుద్రాభిషేకాలు జరిగాయి. కర్లపూడిలోని జ్ఞానప్రసూనాంబ, చంద్రమౌళేశ్వరస్వామి వార్లను వేదపండితులు ప్రత్యేక అలంకారంలో ఉంచారు. ఆలయ ప్రాంగణంలో సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, హేమకుమారి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. కర్లపూడితో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మణ్ణిలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సన్నారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా గూడలిలోని సంగమేశ్వర ఆలయంలో కామిక్షిదేవి, సంగమేశ్వరులను ఆలయ ప్రధాన అర్చకులు కార్తీక్ స్వామి ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా తిప్పపై వెలసి ఉన్న పర్వతవర్ధిణి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పల్లె మళ్ల విజయసారధిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

వాకాడు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ ముత్యాలరాజు, ఇన్‌చార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి నుంచి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న వాకాడు ఉప ఖజానా అధికారి షేక్ జానీబాషాను సోమవారం కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ఉద్యోగులు, ఎన్‌జీవో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పింఛన్ దారుల సంఘం నాయకులు పంగనామాల యామనరావు మాట్లాడుతూ తోటి ఉద్యోగుల పట్ల జానీబాషా సత్ప్రవర్తనతో మెలుగుతారని, ఖజానా శాఖలో విధుల పట్ల, ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగి పేరుతో సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పలువురు ఆయనను శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో సంఘం నాయకులు దినకర్ బాబు, చిట్టమూరు, వాకాడు ఎంఈవోలు కృష్ణయ్య, బాబు, ప్రధానోపాధ్యాయులు రమణకుమార్, రామచంద్రయ్య, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



జానీబాషాను సన్మానిస్తున్న ఉద్యోగులు

విద్యుత్ మోటార్లకు రిమోట్ కంట్రోల్‌పై అవగాహన

సైదాపురం: వ్యవసాయానికి ఉపయోగించే 5 హెచ్‌పీ విద్యుత్ మోటార్లకు రిమోట్ కంట్రోల్ వినియోగంపై సోమవారం చకవేలులో రైతులకు ట్రాన్స్‌కో అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో డీఈఈ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వాడుకలో ఉన్న మోటార్లను తొలగించి రిమోట్ సిస్టంతో 5హెచ్‌పీ మోటర్లను అందజేస్తామన్నారు. పాత మోటర్లను ఈఈఎస్ఎల్ కంపెనీవారు తీసుకుని కొత్త మోటర్లను సిమ్ కార్డుతో ఉపయోగపడే విధంగా ఉచితంగా ఇస్తారన్నారు. రాత్రి వేళల్లో మోటర్లు వేసేందుకు పొలాల్లోకి వెళ్లి రైతులు విషపురుగుల కాటుకు గురవకుండా ఇంటి నుంచే రిమోట్‌కంట్రోల్ ద్వారా మోటర్‌ను ఆన్, ఆఫ్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. చీకవోలు, అన్నంరాజుపల్లి, ఆర్‌వైజీపాళెం, లింగసముద్రం, తిప్పిరెడ్డిపల్లి, తోకలపూడి, రాగనరామాపురం గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించి రైతు ఆధార పత్రాలను స్వీకరించామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ ఏడీఈ అమీర్‌జాన్, ఏఈ మల్లికార్జున్, ఈఈఎస్ఎల్ కంపెనీ కోఆర్డినేటర్ సందీప్, సిబ్బంది, సర్పంచ్ సజ్జారు రమణయ్య పాల్గొన్నారు.

బెల్టుషాపులపై ఎక్సైజ్ అధికారుల దాడులు

రాపూరు: కొండకింద గ్రామమైన పంగిలిలో నిర్వహిస్తున్న బెల్టుషాపుపై సోమవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మద్యం విక్రయిస్తున్న సుబ్బారావును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రమణ తెలిపారు. మండలంలో ఎక్కడైనా మద్యం విక్రయాలు సాగిస్తుంటే తమకు సమాచారం అందించాలన్నారు.

రేపు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

చిట్టమూరు : చిట్టమూరు మండలంలోని 2017-2018 గాను వివిధ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలుకు దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం చిట్టమూరు మండలపరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం సురేష్‌బాబు తెలిపారు. ఎస్సీలకు 97, ఎస్టీలకు 21, బీసీలకు 35, కాపులకు 35, మైనార్టీలకు కలిపి 170 రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకుగాను 1994 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మల్లాం, గునపాడు, చిట్టమూరు, నాయుడుపేట తదితర బ్యాంక్ మేనేజర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు లబ్ధిదారులను ఎంపిక చేస్తారని అన్నారు.

సాగుభూమికి పట్టాలివ్వండి

నాయుడుపేట : 15 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న భూమికి పట్టాలివ్వాలని పెళ్లకూరు మండలం కానూరురాజుపాళెంకు చెందిన గ్రామస్థులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆర్డీవో శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 60 కుటుంబాలు నిరుపేదలు ప్రభుత్వ, అటవీ మిగులు భూముల్లో దాదాపు 42 ఎకరాలను 65 కుటుంబాలు తీర్చిదిద్దుకున్నామని చెప్పారు. రాళ్లు, చెట్లు, గట్లతో నిండిన భూమిని కష్టపడి బాగుచేసుకున్నామని వివరించారు. ప్రస్తుతం పంటలు సాగుచేసుకొంటూ జీవనోపాధి పొందుతున్నామన్నారు. తమ అనుభవంలో ఉన్న భూములను పరిశీలించి తమకు పట్టాలివ్వాలని ఆర్డీవోను కోరారు. ఆ భూముల స్వభావాన్ని పరిశీలించి ఆమేర ఉన్నతాధికారులకు నివేదిక అందించి చర్యలు తీసుకుంటామని ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. న్యాయం జరిగేలా చూస్తామన్నారు.


అర్జీదారులతో మాట్లాడుతున్న ఆర్డీవో శీనానాయక్

టీడీపీలో వర్గరాజకీయాలకు తావులేదు


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

నాయుడుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఎటువంటి వర్గరాజకీయాలకు తావులేదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పరసారత్నం ఆధ్వర్యంలో సజావుగా ఉందని సహకారసంఘ మాజీ అధ్యక్షులు కొండూరు రామకృష్ణంరాజు అన్నారు. మాజీ మంత్రి పరసారత్నం స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా సూళ్లూరుపేటలో ఇప్పటికీ దాదాపు 20 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పరసారత్నం ఎంతగానో తోడ్పడ్డారన్నారు. అలాగే గురుకుల పాఠశాలలు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 25 సంవత్సరాల ఆయన రాజకీయ అనుభవంతో అన్ని వర్గాలవారికి సమన్యాయం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు పనబాక పోలయ్య, జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్మథరావు, నాయుడుపేట టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దార్ల రాజేంద్ర, కాపులూరు శ్రీనివాసులు, కమలాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాల్లో మొరాయించిన టెలీకాన్ఫరెన్స్


తహసీల్దార్ కార్యాలయంలో పడిగాపులు కాస్తున్న అధికారులు

నాయుడుపేట : కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ సోమవారం ఉండటంతో తహసీల్దార్ కార్యాలయాలలో సోమవారం అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే టెలికాన్ఫరెన్స్ సాంకేతిక లోపంతో ప్రారంభంకాలేదు. నాయుడుపేట ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పెళ్లకూరు, ఓజిలి తహసీల్దార్ కార్యాలయాలలో టెలీకాన్ఫరెన్స్ ప్రారంభంకాకపోవడంతో అన్నిశాఖల అధికారులు గంటల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది.

ఆనంను కలసిన పేట టీడీపీ నాయకులు

నాయుడుపేటరూరల్ : సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ ఆనం జయకుమార్‌రెడ్డిని సోమవారం నెల్లూరులో మర్యాద పూర్వకంగా కలసినట్లు నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి, తెలుగుయువత జిల్లా కార్యదర్శి జలదంకి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఇటీవల జిల్లాపార్టీ నియమించిన కమిటీలలో మండల పార్టీ అధ్యక్షులుగా రాజారెడ్డి ఎంపిక కావడంతో వారు ఆనం జయకుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.


ఆనంకు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న రాజారెడ్డి, మధురెడ్డిలు

చెట్లు ప్రగతికి మెట్లు

నాయుడుపేట : చెట్లతోనే ప్రగతికి మెట్టు వంటిదని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం అన్నారు. నాయుడుపేటలో సోమవారం రైల్వేస్టేషన్, స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతి వ్యక్తి తన జన్మదిన, వివాహ, శుభదినాల్లో మొక్కలను నాటడంతోపాటు వాటి పరిరక్షణ చేపడితే దేశం సస్యశామలంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణతోపాటు వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుందరరావు, విజయభాస్కర్, తదితరులు ఉన్నారు.

చంద్రన్న బీమాతో పేదలకు ధీమా..

నాయుడుపేట : రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రన్నబీమా ద్వారా ఆయా కుటుంబాలకు 5 లక్షల రూపాయల ధీమా ఏర్పడిందని కౌన్సిలర్ శేషం మునిగోపి అన్నారు. నాయుడుపేట 3వ వార్డులో ఇటీవల మృతిచెందిన జువ్వలపాటి మహాభాగ్యమ్మ కుటుంబానికి తక్షణసాయంగా 5 వేల రూపాయలను అందజేశారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన, శాశ్వత క్షతగాత్రుల బాధిత కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని అలాగే సహజ మరణానికి కూడా 2 లక్షల రూపాయలు అందజేయనుందని అన్నారు.


బాధిత కుటుంబానికి నగదు అందిస్తున్న మునిగోపి

ఈ కార్యక్రమంలో బీమామిత్ర హనుమాయమ్మ, మునిమోహన్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

నాయుడుపేట : నాయుడుపేట మండలం విన్నమాల పాఠశాలలో అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు ఏవీకే భారతి, జి. మల్లిఖార్జున్‌రావు, బి. గోపాలకృష్ణ, ఎస్‌కె ఉస్మాన్ అభినందనీయులని విన్నమాల మాజీ సర్పంచ్ వేణుంబాక లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సాధారణ బదిలీలలో వీరు పాఠశాల నుంచి బదిలీ అవడం కొంత బాధాకరమన్నారు. పాఠశాలలో సోమవారం బదిలీ అయిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎంఈవో శ్రీనివాసులు, ఎంపీటీసీ రమణమ్మ, పాఠశాల చైర్మన్ పి. రమాదేవి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు నెల్లూరుపల్లి నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు కెఎల్ఎన్ రాజు, నాగూరయ్య, శేషమ్మ, తదితరులు ఉన్నారు.


టీచర్లను సన్మానిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

దరఖాస్తుదారులతో కార్యాలయాలు కిటకిట

నాయుడుపేట : ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్పొరేషన్, కాపు వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్, రజక, వడ్డెర, కుమ్మరి, శాలివాహన, కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్, ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు వచ్చిన దరఖాస్తుదారులతో సోమవారం నాయుడుపేట నగర పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం కిక్కిరిసిపోయింది. నగర పంచాయతీలో ఎస్సీ 348, ఎస్టీ 12, బీసీ 65, కాపు 30, మైనార్టీ 34 మొత్తం 489 సబ్సిడీ రుణాల లక్ష్యం ఉండగా.. 841 మంది రుణాల ఎంపికకు హాజరైనట్లు మేనేజర్ ఉమామహేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్‌లో సబ్సిడీ రుణాలకు ఎస్సీ కార్పొరేషన్‌కు 953 మంది దరఖాస్తులు చేసుకోగా 240 మంది, ఎస్టీ కార్పొరేషన్‌కు 361 మంది దరఖాస్తులు చేసుకోగా 182 మంది, బీసీ కార్పొరేషన్‌కు 426 మంది దరఖాస్తులు చేసుకోగా 206 మంది, మైనార్టీ కార్పొరేషన్‌కు 35 మంది దరఖాస్తులు చేసుకోగా 20 మంది హాజరైనట్లు ఎంపీడీవో శివయ్య తెలిపారు. సబ్సిడీ రుణాల ఎంపికలో చైర్ పర్సన్ మైలారి శోభారాణి, ఎంపీపీ కన్నెమ్మ, జడ్పీటీసీ శ్రీరాం ప్రసాద్, ఎంపీటీసీలు భూలక్ష్మి, ఏసుదాసు, రుణాల కమిటీ సభ్యులు చిరువెళ్ల మునిరాజ, అడపాల ప్రమీలాదేవి, కువ్వాకుల శ్రీనివాసులు, వేణురెడ్డి పర్యవేక్షించారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తుదన్న ఎంపీడీవో శివయ్య, ఎంపీపీ కన్నెమ్మ, బ్యాంకర్లు

తడలో పట్టపగలే చోరీ

తడ : వేసిన తాళం వేసినట్లే ఉండగా.. ఇంట్లో మాత్రం చోరీ జరిగింది స్థానిక విశ్వనాథం వీధిలో నివాసం ఉంటున్న షామియానాలషాపు యజమాని రవీంద్ర సోమవారం మధ్యాహ్నం సమయంలో పనిమీద బయటకు వెళ్తూ ఇంటికి తాళం వేశాడు. తాళం చెవిని బాతురూము వద్ద దాచి వెళ్లాడు. పనిముగించుకొని తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చాడు. వేసిన తాళం వేసినట్లే ఉంది. లోనికెళ్లి చూడగా బీరువాలోని వస్తువులన్నీ చిందరవందరగా ఉండడాన్ని గమనించాడు. బీరువాలోని మూడు సవర్ల బంగారు ఆభరణాలు, 15,500 రూపాయలు నగదు, వెండి గొలుసులు చోరీకి గురైనట్లు గుర్తించాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను త్వరలో పట్టుకుంటామన్నారు. ప్రజలు కూడా ఇళ్ల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానితుల సమాచారం ఇవ్వాలని కోరారు.

అకారణంగా దాడి చేసి గాయపరిచాడు

తడ : తనపై పెన్న కత్తితో దాడిచేశాడంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది. తిరువళ్లూరుకు చెందిన ఎం. భారతి అరచు వేనాడు అల్లాతాతా దర్గా దర్శనానికి ఆదివారం రాత్రి వచ్చాడు. సోమవారం ఉదయం దర్శనానంతరం దర్గా సమీపంలో ఉండగా చెన్నైకు చెందిన భాస్కర్ అనే వ్యక్తితో చిన్నపాటి గొడవ చెలరేగింది. దీంతో గొడవ ముదరడంతో భాస్కర్ పెన్ను కత్తితో భారతీ అరచుపై దాడిచేసి గాయపరిచాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్ట్


మాట్లాడుతున్న సీఐ రత్తయ్య, ఎస్ఐ రవినాయక్‌లు

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట మండలం కోనేటిరాజుపాళెంలో నివాసం ఉంటున్న పాలెపు రమణమ్మను హత్యచేసిన కేసులో నిందితుడైన ఆమె భర్త పాలెపు శేఖర్‌ను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు నాయుడుపేట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రత్తయ్య తెలిపారు. నాయుడుపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిందితుడిని ప్రవేశపెట్టి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయుడుపేట ఎస్ఐ రవినాయక్‌తో కలసి ఆయన మాట్లాడారు. కోటలోని శ్యామసుందరపురానికి చెందిన రమణమ్మతో కోనేటిరాజుపాళెంకు చెందిన శేఖర్‌కు మూడు సంవత్సరాల కిందట వివాహమైంది. అప్పటి నుంచి వీరి ఇరువురు పరిశ్రమల్లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. వీరికి పిల్లలు లేక పోవడంతోపాటు రమణమ్మపై శేఖర్ అనుమానం పెంచుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ అనుమానంతో ఆగస్టు 18వ తేదీ సాయంత్రం శేఖర్ రోకలిబండతో భార్య రమణమ్మ తలపై కొట్టి హత్య చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. ఆమేరకు నిందితుడైన శేఖర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ కేసులో సహకరించిన హెడ్‌కానిస్టేబుళ్లు సాబ్‌జాన్, కరీంసాహెబ్, కానిస్టేబుళ్లు కోటయ్య, మనోహర్, సునీల్‌కుమార్, హోంగార్డు వెంకటేష్‌లను వారు అభినందించారు.

మద్యం షాపులు వద్దు

తడ : తమ గ్రామ సమీపంలో మద్యంషాపులు వద్దంటూ గ్రామస్థులు ధర్నాకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రామాపురం పంచాయతీలో ప్రభుత్వ అనుమతితో మూడు మద్యంషాపులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే రెండు మద్యంషాపులు ప్రారంభంకాగా.. మూడో మద్యంషాపు ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. దీంతో గ్రామస్థులు తమ గ్రామంలో అసలు మద్యంషాపే వద్దంటూ సోమవారం మద్యంషాపుల వద్ద ధర్నాకుదిగారు. ఉన్నతాధికారులు కల్పించుకొని ఈ మద్యంషాపులను ఎత్తివేయాలంటూ వారు కోరారు.

కంటైనర్‌ను ఢీకొన్న కారు

● ఒకరి పరిస్థితి విషమం.. ఇద్దరికి తీవ్ర గాయాలు


విషమపరిస్థితిలో సుజన్‌కుమార్

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట మండలం పండ్లూరు గ్రామ క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై సోమవారం కంటైనర్‌ను వెనుకవైపు నుంచి కారు ఢీకొంది. ఈ ఘటనలో కారులో ప్రయాణి స్తున్న సుజన్‌కుమార్, నవీన్ కుమార్, రవి బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. మచిలీపట్నంకు చెందిన ఈ ముగ్గురు తమ స్నేహితుడిని చెన్నై ఎయిర్ పోర్టులో దింపి అక్కడ నుంచి స్వగ్రామానికి వస్తుండగా పండ్లూరు వద్ద అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న సుజన్ కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడి పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన ముగ్గురినీ ఉన్నత వైద్య సేవల కోసం నెల్లూరుకు తరలించారు. స్థానిక ఎస్‌ఐ రవినాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ఓజిలి: మాజీ మంత్రి పరసారత్నంను కేవలం ఎస్సీలకు మాత్రమే నాయకుడుగా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఎస్సీ సెల్ మండల నాయకులు సోమవారం తెలియజేశారు. ఈ మేరకు నాయకుల ఓజిలిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాయకుడుగా, నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఆయన అన్ని వర్గాలకు నాయకుడని గుర్తించుకోవాలని హితవుపలికారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లమాకల కమలాకర్‌బాబు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్యదర్శి సాయిరామ్, జిల్లా ఎస్సీసెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మన్మథరావు, ఎస్సీ సెల్ నాయకులు వేణు, మస్తానయ్య, ఏడుకొండలు తదితరులు మాట్లాడారు. సమన్వయకమిటీలో చర్చించిన విషయాలను బహిర్గతం చేయడం కూడా పార్టీ ఉల్లంఘన కిందకే వస్తుందని అన్నారు. ఇది మంచి పద్ధతికాదని వారు హితవు పలికారు.

చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

చిట్టమూరు : మండలంలో వినాయక చవితి ఉత్సవాలకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని ఎస్‌ఐ వేనుగోపాల్ తెలిపారు. మైక్ సెట్ ఎర్పాటు చేసుకొనేవాళ్లు గూడూరు డీఎస్పీ కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు అడ్డంగా వినాయకుడి బొమ్మలు ఏర్పాటు చేయరాదన్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్దంగా చవితి ఉత్సవాలు, నిమజ్జనం కార్యక్రమంలో రికార్డింగ్ డ్యాన్స్‌లు నిర్వహించడం నేరమని అన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన, వివాదాలకు దారి తీసిన చవితి ఉత్సవాల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి ఉత్సవాలకు రోడ్లుకు అడ్డంగా తాడులు, కర్రలు పెట్టి బలవంతపు దండకాలు చేపట్టినా చర్యలు తప్పవన్నారు. చవితి ఉత్సవాలు చేసుకునేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.

సేంద్రియ ఎరువులతో కూరగాయల పంటలు

వెంకటగిరి(టౌన్): మండలంలోని వల్లివేడు గ్రామంలో ఐటీడీఏ, ఉద్యానవన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులతో కూర గాయల పంటలు సాగు చేయనున్నట్లు ఉద్యానవన శాఖ ఏడీ ఉమా దేవి అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా షెడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఆమె క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవజీవన్ అగ్రి అండ్ ఆర్టికల్చర్ వారి సహకారంతో ఈ పంటలు సాగు చేస్తారన్నారు. రైతులు ఆసక్తి కనపరిస్తే 90 శాతం సబ్సిడీతో ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఆనంద్, పెంచలయ్య పాల్గొన్నారు.

షెడ్డును పరిశీలిస్తున్న ఏడీ ఉమాదేవి

ఎన్నికల హామీలు అమలుచేయాలి

సూళ్లూరుపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు అమలుచేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని స్థానిక సీపీఎం నేతలు, కార్యకర్తలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. రైతులకు గిటుబాటు ధరలు కల్పించాలని, రుణమాఫీ చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, 8 గంటల పనివిధానాలు అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. పెట్రోలు, డీజిల్, మద్యంను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. ప్రాణాధార మందులను జీఎస్టీ పరిధి నుంచి తొలగించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ బాధ్యులు పద్మనాభయ్య, పట్టణ కార్యదర్శి ఎస్. అల్లెయ్య, ఇతర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు, కార్యకర్తలు

జొన్నవాడ ఆలయంలో ప్రత్యేక పూజలు

బుచ్చిరెడ్డిపాళెంరూరల్: మండలంలోని జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేకంగా రుద్రాభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా శివుడికి ముఖ్యమైన సోమవారానికితోడు శ్రావణమాసం సోమవారం కావడం, అందులోనూ అమావాస్య రావడం విశేషమని పండితులు తెలిపారు, ఆలయానికి అధికసంఖ్యలో వచ్చిన భక్తులు స్వామి వారికి అధికసంఖ్యంలో రుద్రాభిషేకాలు నిర్వహించుకుని అమ్మవారికి నవావరణ, కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

చైర్మన్ దంపతులకు శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది

జొన్నవాడ కామాక్షితాయి ఆలయ కమిటీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది చైర్మన్ దంపతులకు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మోటారు సైకిల్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట సమీపం గోకుల్ కృష్ణ కాలేజీ వద్ద జాతీయ రహదారిపై సోమవారం రాత్రి మోటారు సైకిల్ ఢీకొని ఓ గుర్తు తెలియని మహిళ తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లిపోయింది. సూళ్లూరుపేట నుంచి వేటగిరిపాళెంకు వెంకటేశ్వర్లునాయుడు, ఆయన భార్య వనజమ్మ మోటారు సైకిల్‌పై వెళుతుండగా ఓ గుర్తు తెలియని మహిళ అడ్డం రావడంతో ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఆ మహిళతోపాటు వెంకటేశ్వర్లు భార్య వనజమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా గుర్తు తెలియని మహిళ ప్రభుత్వ వైద్యశాలలోనే ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కోమాలో గుర్తు తెలియని మహిళ

ముగిసిన ఇంటర్వ్యూలు

ఓజిలి: ఓజిలి మండలంలో ఎస్సీ కార్పొరేషను ద్వారా రుణాలు పొందేందుకు ఓబీఎంఎంస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఓజిలి ఆంధ్రాబ్యాంకు శాఖ మేనేజర్ శ్రీధర్‌తోపాటు ఆరిమేనిపాడు, మేనకూరు, బ్యాంకు శాఖల అధికారులు, ఎంపీడీవో నారాయణ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకతను పాటించేలా ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఎంపిక చేసిన వారి జాబితాను అనంతరం ప్రకటిస్తామన్నారు.

నేడు ఎస్టీ, బిసీ, మైనారిటీలకు ఇంటర్వ్యూలు..

మండలంలోని ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్‌కు సంబంధించిన ఇంటర్వ్యూలు మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నారాయణ తెలిపారు. అభ్యర్థులు తమ ఓబీఎంఎంఎస్ ఫాం తోపాటు ఆధార్, రేషను కార్డులను తీసుకురావాలని ఆయన కోరారు.

చెంగాళమ్మకు చండీయాగం

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట చెంగాళమ్మ తల్లికి సోమవారం భక్తి శ్రద్ధలతో చండీయాగం నిర్వహించారు. శ్రావణమాసం అమావాస్య సందర్భంగా చండీయాగం జరిగింది. నెల్లూరుకు చెందిన వల్లూరు రమేష్ దంపతులు ఉభయ కర్తలుగా యాగం జరిపించారు.

జడ్పీటీసీ కృషితో తాగునీటి బోర్లు


కొత్తగుంటలో వేసిన తాగునీటి బోరు

చిట్టమూరు : జిల్లా పరిషత్ నిధులతో చిట్టమూరు మండలంలో రెండు తాగునీటి బోర్లు ఏర్పాటు చేశారు. జడ్పీటీసీ సభ్యులు దువ్వూరు భారతమ్మ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మల్లాం, కొత్తగుంట గ్రామాల్లో 60 వేల రూపాయలతో బోర్లు ఏర్పాటు చేశారు. ఈ బోర్లులో తాగు నీరు పడడంతో బోర్లు ఏర్పాటుకు కృషి చేసిన జడ్పీటీసీ సభ్యులు భారతమ్మను గ్రామస్తులు అభినందించారు. మూడేళ్లలో తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో బోర్లు మంజూరు చేయించి ప్రజల దాహార్తిని తీర్చారు.

శ్రావణ సోమవార అమావాస్య ప్రత్యేక పూజలు

నాయుడుపేటరూరల్ : వైద్య వీరరాఘవ స్వామి ఆలయంలో శ్రావణ సోమవార అమావాస్య ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. నాయుడుపేట మండలం చలివేంద్రలోని వైద్య వీరరాఘవ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి విశేష అభిషేకాలు, కుంకుమ పూజ, గణపతిహోమం, శ్రావణసోమవార అమావాస్య పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. శ్రావణ మాసంలో అమావాస్యకు ప్రత్యేకత సంతరించుకోవడంతో భక్తులు విశేషంగా స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు ఎస్. శేషగిరిరావు, ఆలయ ధర్మ కర్త రామరాఘవయ్య, పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో వీరరాఘవ స్వామి

రుణాల కోసం బారులు తీరిన జనం

సూళ్లూరుపేట : ప్రభుత్వం ఇచ్చే వివిధ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తుదారులు బారులు తీరారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు సబ్సిడీపై రుణాలు ఇస్తోంది. ఇందుకోసం జనం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. వారి సర్టిఫికెట్లను స్థానిక మున్సిపాలిటీ, మండల కార్యాలయంలో సోమవారం పరిశీలించారు.


రుణాల కోసం విచ్చేసిన దరఖాస్తుదారులు

మండలంలో .

సూళ్లూరుపేట మండల పరిధిలో 195 మందికి ఈ రుణాలు ఇవ్వాల్సి ఉండగా 552 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరి సర్టిఫికెట్లను అధికారులు పరిశీలించారు. ఎంపీపీ షమీమ్, పలువురు ఎంపీటీసీలు, సర్పంచుల సమక్షంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో శివప్రసాద్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ల అధికారులు, వివిధ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించారు.


మున్సిపల్ కార్యాలయం వద్ద దరఖాస్తుదారుల పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

మున్సిపాలిటీలో..

మున్సిపాలిటీలో 418 మందికి రుణాలు ఇవ్వాల్సి ఉండగా 377 మంది మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో 326 మందే ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ నూలేటి విజయలక్ష్మి, కౌన్సిలర్లు సమక్షంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కమిషనర్ రాజగోపాల్‌రావు, ఎస్సీ, బీసీ, కాపు, కార్పొరేషన్ల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

క్లస్టరు భవనాలు సకాలంలో పూర్తిచేయాలి

వెంకటాచలం: క్లస్టరు భవనాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఏపీ మెడికల్ సర్వీస్ డెవలప్‌మెంటు ఛైర్మన్ లక్ష్మీపతి సూచించారు. వెంకటాచలంలో కొత్తగా నిర్మిస్తున్న క్లస్టరు ఆసుపత్రి భవనాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. క్లస్టరు ఆసుపత్రికి కొత్త భవనాలు నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 4.80 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ భవనాల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. జాతీయ రహదారిపై గాయపడిన వారికి సత్వర చికిత్స అందించవచ్చన్నారు. వైద్యులు కూడా ఆసుపత్రి భవనాల నిర్మాణాన్ని పర్యవేక్షించాలన్నారు. నాణ్యతాప్రమాణాల విషయంలో రాజీపడకూడదన్నారు.

ప్యాకేజీ ఇవ్వాలని పంటపాళెం గ్రామస్థుల ధర్నా

ముత్తుకూరు: ప్రభావిత గ్రామంగా గుర్తించి తమకు ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ పంటపాళెం గ్రామస్థులు సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానికతహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం అంకయ్య మాట్లాడుతూ పామాయిల్ పరిశ్రమలతో పంటపాళెం పరిసరాలు కాలుష్యంతో నిండిపోయాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం ప్రభావిత గ్రామాల ప్రజలకు ప్రతి నెల బియ్యం, నగదు పరిహారం అందించాలన్నారు. పామాయిల్ పరిశ్రమలతో వెలువడుతున్న కాలుష్యం బారిన పడ్డ ప్రజలకు ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పామాయిల్ పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి, ఇతర వసతుల విషయంలోనూ అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.



ధర్నా చేస్తున్న గ్రామస్థులు

ప్యాకేజీ ఇచ్చేంత వరకు పేదల తరపున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాన్ని తహసీల్దారు చెన్నయ్యకు ఇచ్చారు. తాను పరిశీలించి జిల్లా అధికారులకు నివేదిక పంపి న్యాయం చేస్తామని తహసీల్దారు ఇచ్చిన హామీతో ధర్నా వారు విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మస్తాన్‌షా, దుంపల ఏడుకొండలు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

‘మరుగు’ అక్రమాలపై విచారణ ముమ్మరం

పొదలకూరు: పొదలకూరు పంచాయతీ పరిధిలో ఆత్మగౌరం పథకంలో భాగంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలను స్పందించిన జిల్లా అధికారులు విచారణ ముమ్మరం చేశారు. ఆత్మగౌరం ఇన్‌చార్జి బాధ్యతలు చూస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ కృష్ణారెడ్డి మరుగు అక్రమాల విచారణకు మూడు బృందాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం పొదలకూరు పంచాయతీ పరిధిలోని శ్రామికనగర్, వినాయకమాన్యం కాలనీ, లింగంపల్లితోపు, విఘ్నేశ్వరపురం కాలనీల్లో తనిఖీలు నిర్వహించారు. కలువాయి ఆత్మగౌరం రిసోర్స్ పర్సన్ అంకయ్య నేతృత్వంలో శ్రామికనగర్ గిరిజనకాలనీ, చేజర్ల రిసోర్స్ పర్సన్ ఖాదర్‌బాషా నేతృత్వంలో విఘ్నేశ్వరపురం కాలనీ, పొదలకూరు రిసోర్స్ పర్సన్ కేసీ పెంచలయ్య నేతృత్వంలో లింగంపల్లితోపు ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. వీరికి సహాయకులుగా స్థానిక సాక్షరభారత్ విలేజ్ కో-ఆర్డినేటర్లను ఏర్పాటు చేశారు. ఈ విచారణలో భాగంగా ఆయా కాలనీల్లో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించి, రికార్డుల ప్రకారం మరుగుదొడ్లు పూర్తయ్యాయా లేదా అసంపూర్తిగా ఉన్నాయా? వాటిని లబ్ధిదారులే నిర్మించుకున్నారా? లేక ఎన్జీవోలు నిర్మించారా, వాటికి సంబంధించి బిల్లులు ఆయ్యాయా? లేదా? తదితర విషయాలను క్షుణ్ణంగా నమోదు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మరుగుదొడ్ల పరిస్థితికి, రికార్డులో నమోదు చేసిన వివరాల మేరకు ఉన్న తేడాలను గుర్తించి ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈకు నివేదికను అందజేయనున్నారు.



విచారణ జరుపుతున్న ఆత్మగౌరవం రిసోర్స్ పర్సన్లు

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం : సీపీఎం

తోటపల్లిగూడూరు : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొట్టేపాళెం చంద్రమౌళి ఆరోపించారు. సోమవారం మండలంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడి మూడున్నరేళ్లవుతున్నా ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చలేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, రుణమాఫీ, నిరుద్యోగ భృతి తదితర వాగ్దానలు అమలులో విఫలమయ్యాయన్నారు. వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు, అడిగిన ప్రతి కుటుంబానికి ఉపాధిహామీ పనులు కల్పించాలన్నారు. దాదాపు గంటసేపు ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలు తెలుపుతూ మండల ప్రత్యేకాధికారి సాల్మాన్‌రాజుకు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరగుంట రవి, కాల్తిరెడ్డి రవణమ్మ, బండి శౌరి, ఉయ్యాల సుధాకర్, నరసింహారావు, మధు, సోమశేఖరయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



తోటపల్లిగూడూరులో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

పొదలకూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం పొదలకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి బోలా మనోహర్ మాట్లాడుతూ మండల పరిధిలో అనేక గ్రామాల్లో వ్యవసాయ కార్మికులకు ఇళ్ళ స్థలాలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధిహామీలో పనికల్పించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు గడుస్తున్నా ఇంతవరకు రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిత్యావసర వస్తులు ఆకాశాన్నంటాయని, విద్య, వైద్యం కూడా పేదవాడికి అందే పరిస్థితిలో లేదని ఆవేధన వ్యక్తం చేశారు. అర్హులైన నిరుద్యోగులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని, లేని పక్షంలో నిరుదోగ్యభృతి మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ నిర్మలానందబాబాను కలిపి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కే ప్రవీణ్‌కుమార్, ఐఎఫ్ రాజా, బొమ్మిశెట్టి కొండయ్య, కే పవన్‌కుమార్, సీహెచ్ యానాదిరెడ్డి, టీ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలు అరికట్టాలి

మనుబోలు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను అరికట్టాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం పిలుపుమేరకు మండల సీపీఎం నాయకులు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని రకాల ప్రజలపై భారాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్నాయన్నారు. కావున ప్రభుత్వ విధానాలను నిరసిస్తున్నామన్నారు. పలురకాల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ బీ లీలారాణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్, దేవదానం, మోహన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

పొదలకూరు: పొదలకూరు పంచాయతీ పరిధిలోని శ్రామికనగర్‌లో ఉంటున్న గిరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జుననాయుడు ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో తహసీల్దార్ నిర్మలానందబాబాను కలిసి విన్నవించారు. కొన్నేళ్ళుగా శ్రామికనగర్‌లో ఉంటున్న తమకు ఇళ్ళ స్థలాలు లేక అవస్థలు పడుతున్నామని, వర్షం వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఒక్కో ఇంటిలో రెండు మూడు కుటుంబాలు ఉంటున్నామని, కాలనీకి సమీపంలోనే ఇళ్ళ స్థలాలు కేటాయిస్తే అందరితో కలిసి ఉంటామన్నారు. గతంలో శ్రామికనగర్‌లోని గిరిజనుల ఇళ్ల స్థలాల కోసం 2.50 ఎకరాలు కేటాయించి పట్టాలు పంపిణీ చేశారన్నారు. అయితే తమ కాలనీకి చుట్టుపక్కల ఉండే వారు కొంత స్థలాన్ని ఆక్రమించారని సమగ్రంగా సర్వేచేయించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసీల్దార్ సర్వేయర్‌తో కొలతలు వేయించడంతో పాటు ప్రత్యామ్నాయ స్థలం కోసం పరిశీలిస్తామన్నారు.



తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న గిరిజనులు

‘మరుగు’ లబ్ధిదారుల ఆందోళన

- ఆర్‌ఆర్ నోటీసులపై ఎస్‌ఈకి ఫిర్యాదు

మనుబోలు : కలెక్టర్ సార్...ఒక్కసారి ఆ లోచించండి. గ్రామంలో మరుగు నిర్మాణాల పై తప్పుడు నివేదికలిచ్చారు. మరో మారు విచారణ చేయించి నోటీసులు జారీ చేయాలని వీరంపల్లి ఆత్మగౌరవం పథకం లబ్ధిదారులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వద్ద ఆందోళన చేశారు. సొంతంగా కట్టుకున్న మరుగుదొడ్లకు ఆర్‌ఆర్ నోటీసులు ఇస్తే ఎలాగని, ఆర్‌ఆర్ నోటీసులతో గ్రామస్థులు భయపడుతున్నారని సర్పంచు జెట్టి సురేంద్రరెడ్డి మండిపడ్డారు. తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌కు వచ్చిన జిల్లా నీటిసరఫరా శాఖ ఎస్ ఈ కృష్ణారెడ్డికి నోటీసులు అందుకున్న వారంతా విన్నవించారు ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ తప్పులు చేసిన అధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లారని, వారివలన 100 మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకనైనా కలెక్టర్ మరో మారు విచారణ చేయించి అక్రమమని తేలితే తప్పకుండా రికవరీ చెల్లిస్తామని ఎస్‌ఈకి తెలిపారు. దీనిపై ఎస్‌ఈ మాట్లాడుతూ రెండు, మూ డు పథకాలలో ఎవరైతే డబ్బులు తీసుకున్నారో మీరే గుర్తించి ముందు వాటి నగదు చెల్లించాలన్నారు. తదుపరి ఫిర్యాదును కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయన్నారు.



ఆందోళన చేస్తున్న వీరంపల్లి వాసులు

మొక్కలు నాటండి...పర్యావరణాన్ని కాపాడండి

మనుబోలు : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జాతీయ సేవా పథకం పీవో వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని కాగితాలపూరు గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్న జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ మౌ లాలి ప్రారంభించారు. అనంతరం కాగితాలపూరులో వృద్ధులు, పించనర్లకు సంతకాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకుడు సురేష్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాగు భూమి ఇప్పించండి

నెల్లూరు (కలెక్టరేట్) : నెల్లూరు నగరంలో సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో పలువురు అర్జీలు ఇచ్చి సమస్యలను అధికారుల దృష్టి తెచ్చారు. ముత్తుకూరు మండలంలోని వల్లూరు, మల్లూరు గ్రామస్థులు తామ పేదవారమని, భూమి ఇస్తే సాగుచేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటామని జేసీకి వినతిపత్రం ఇచ్చారు.



కలెక్టరేట్‌వద్ద వల్లూరు మహిళలు

భూ సమస్యల పర్యవేక్షణకే ఐక్యవేదిక

తోటపల్లిగూడూరు : మండలంలోని భూ సమస్యలను పరిష్కరించేందుకే మార్కిస్ట్ ఐక్యవేదిక ఏర్పాటు చేశామని ఐక్యవేదిక నాయకుడు గంగపట్నం రవణయ్య తెలిపారు. సోమవారం మండలంలోని కృష్ణారెడ్డిపాళెంలోగల ఇనామ్ భూమిలో ఐద్య వేదిక ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంబంధించిన భూ సమస్యలను అన్ని రాజకీయ, ప్రాంతీయ పార్టీలతో కలిసి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకోసం ఈ ఐక్యవేదిక పోరాటం చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు సోమవారం నందయ్య, తాతా సుబ్బారావు, నక్కా సూరిబాబు, జెడ్డా ఏడుకొండలు, బండి ఏడుకొండలు, జీ శంకరయ్య, తన్నీరు ప్రభావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చింతాలమ్మ తిరునాళ్ల

వెంకటాచలం: చెముడుగుంట గ్రామదేవత చింతాలమ్మ తిరునాళ్లలో సోమవారం భక్తులు బోనాలు సమర్పించారు. గ్రామ రాజకీయ కారణంగా ఐదేళ్లుగా తిరునాళ్ల నిర్వహించలేదు. ఈ ఏడాది కొందరు గ్రామస్థుల చొరవతో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలయం వద్ద భక్తులు అమ్మకు పొంగళ్లు నివేదించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పోస్టల్ ఉద్యోగుల ఆందోళన



పోస్టాఫీసు ఎదుట ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

రాపూరు: తపాలా ఉద్యోగులు పోవమారం ఆందోళన చేపట్టారు. స్తానిక సబ్‌పోస్టాఫీసు ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐజీడీఎస్ డివిజనల్ కార్యదర్శి హరీష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చేపడుతున్న సమ్మె ఆరవ రోజుకు చేరుకున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆందోళనకు మద్దతు ప్రకటించారు. నాయకులు బీ.గోపాల్, కె.రామచంద్రయ్య, డి.ఈశ్వరయ్య, ఎంఆర్‌పీఎస్ నాయకులు రంగయ్య పాల్గొన్నారు.

2 నుంచి దేవాలయాల సందర్శన రథయాత్ర



మాట్లాడుతున్న ఎంపీపీ శింగంశెట్టి భాస్కర్

బాలాయపల్లి: గ్రామాలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో కమలానంద భారతి స్వామిజీ చేపట్టిన గ్రామ దేవాలయాల సందర్శన రథయాత్ర సెప్టెంబరు 2 నుంచి 9వ తేదీ వరకు మండలంలో జరుగుతుందని ఎంపీపీ శింగంశెట్టి భాస్కర్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామానికి స్వామిజీని తీసుకునిపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు, సర్పంచు రాయి మస్తాన్‌నాయుడు, రమేష్, కోను శ్రీహరి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు రేపు ఇంటర్వ్యూలు

వెంకటగిరి(టౌన్): ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు లబ్ధిదారుల ఎంపికకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో నాగమణి తెలిపారు. ఎస్సీలు 59, ఎస్టీలు 18, బీసీలు 26, కాపులకు 40 యూనిట్లు కేటాయించారన్నారు.

డక్కిలి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాల మంజూరుకు లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 23వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మాత్రమే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. మండలానికి బీసీలకు 35, కాపులకు 60, ఎస్టీలకు 17, మైనార్టీలకు 3, ఎస్సీలకు 71 యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు.

24న రుణమేళా



బ్యాంకు సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

రాపూరు: స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 24న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. 2017-18 సంవత్సరానికిగానూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు ఒరిజినల్ సర్టిఫికెకేట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేస్తారన్నారు. ఏఏ బ్యాంకు ఎంతమందికి రుణాలు ఇవ్వనున్నారో బ్యాంకర్లతో చర్చించారు. ఏపీజీబీ, సిండికేటు, ఎస్‌బీఐ అధికారులు పాల్గొన్నారు.

వివాదాస్పద దారి పరిశీలన

రాపూరు: రాపూరు ఆర్టీసీ ఎక్స్‌టెన్షన్ ఏరియా లక్ష్మీపురంలో వివాదాస్పద దారిని సోమవారం బాధితులతో కలసి ఈవోపీఆర్‌డీ స్వరూపరాణి పరిశీలించారు. ఇక్కడి శ్రీనివాసరావు, కాలనీ వాసులు దారి విషయమై ఫిర్యాదు చేయడంతో పరిశీలించినట్లు తెలిపారు.

విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్

డక్కిలి: నాగవోలు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. తొమ్మిదేళ్ల నుంచి 15 ఏళ్ల లోపు వయస్సున్న పిల్లలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని వైద్య ఆరోగ్య సిబ్బంది కోరారు.

పడకేసిన పారిశుధ్యం!

- వాటర్ ట్యాంకుల వద్ద మురుగు నిల్వ
- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- ప్రబలుతున్న అంటువ్యాధులు
- ఆందోళనలో ప్రజలు



మొలకలపూండ్లలో లీకేజీ నీరు నిల్వ

సైదాపురం మండలంలోని పాలూరు గ్రామం దళితవాడలో డ్రైనేజీ కాలువల సదుపాయం లేక మురుగు నివాస గృహాల మధ్య నిల్వ చేరి దోమలు ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. ఇవి ప్రజలపై దాడి చేయడంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ గ్రామానికి చెందిన కడివేటి నారాయణమ్మ (59) ఇప్పటికే విషజ్వరంతో నెల్లూరులోని ఓ ప్రైవెట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది.

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేసింది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగు ఎక్కడికక్కడ నిల్వ చేరుతోంది. వాటర్ ట్యాంకుల వద్ద లీకేజీల నిరు అక్కడే నిల్వ చేరి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. దీంతో రేయింబవళ్లు దాడి చేస్తున్న దోమలతో ప్రజలు అంటురోగాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పారిశుధ్యాన్ని మెరుగు పర్చాల్సిన పాలకులు, అధికారులు ఆ దిశగా చేర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో పీహెచ్‌సీలకు విడుదలవుతున్న పారిశుధ్య నిధులు ఎమవుతోన్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- సైదాపురం

- సైదాపురం పంచాయతీ పరిధిలోని మొలకలపూండ్ల గ్రామంలో పంచాయతీ మోటర్ వద్ద పైపులైన్లు లీకేజీ వల్ల మురుగు నిల్వ చేరింది. అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద పైపులు లీకేజీ అవుతూ తాగునీరు కలుషితమవుతోంది. ఇక్కడ కూడా దోమలు వ్యాప్తి చెందుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు దోమల బెడద తప్పటం లేదు. మురుగు నిల్వ ఉన్నందున దుర్గంధం వ్యధజల్లుతోంది. కొళాయిల ద్వారా వచ్చే కలుషిత నీటి వల్ల పలు రోగాల బారిన పడాల్సిన దుస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- దాడిశెట్టిపల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువల్లో మురునీరు ముందుకు కదలక దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ప్రజలు ముక్కు మూసుకొని కాలం గడుపుతున్నారు. కనీసం ఇక్కడ బ్లీచింగ్ చల్లుతున్న దాఖలాలు లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.
- ఊటుకూరు ఆరోగ్య ఉపకేంద్రం వద్ద మురుగు నిల్వ చేరింది. నివాస గృహాల మధ్య పేడ దిబ్బలు ఉన్నాయి. పారిశుధ్యంపై అధికారులు, పంచాయతీ పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎలాంటి చర్యలు చేపట్టనందున ప్రజలు రోగాల బారిన పడాల్సి వస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతోన్నాయి. అడపాదడపా కురుస్తున్న వర్షాలతో పలు గ్రామాల్లో సిమెంటు రోడ్లు సదుపాయం లేక వీధుల్లో మురుగు నిల్వ చేరింది. సీసీ రోడ్లు ఉన్న చోట్ల డ్రైనేజీ కాలువల సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



పాలూరులో డ్రైనేజీ కాలువలు లేక మురుగు నిల్వ



దాడిశెట్టిపల్లిలో డ్రైనేజీలో కదలని మురుగు



మొలకలపూండ్లలో వాటర్ ట్యాంకు వద్ద మురుగు

వాతావరణం మార్పుతో అంటువ్యాధులు



వాతావరణం మార్పుతో అంటువ్యాధులు ప్రబలుతాయి. మురుగు ఉంటే దోమలు ఉత్పత్తి చెందుతాయి. దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరం, చికున్‌గున్యా, బోధకాలు వ్యాధి వంటి వ్యాధులు ప్రబలుతాయి. నిల్వ ఉన్న మంచి నీటిలో డెంగ్యూ వ్యాధి దోమ పెరుగుతోంది. పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలి.

- డాక్టర్ పాల్‌జాన్సన్

పారిశుధ్యం మెరుగుకు చర్యలు



వాతావరణంలో మార్పుల వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరచేందుకు పంచాయతీ కార్యదర్శులుకు ఆదేశాలు జరీ చేశాం. గ్రామాల్లో పర్యటించి పరిస్థితులు పరిశీలిస్తాం. దోమలు ఉత్పత్తి చెందకుండా మురుగు నిల్వలు తొలగించి పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం

- విజయ్‌కుమార్, ఎంపీడీవో

సేంద్రియ ఎరువులతో కూరగాయల పంటలు

వెంకటగిరి(టౌన్): మండలంలోని వల్లివేడు గ్రామంలో ఐటీడీఏ, ఉద్యానవన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులతో కూరగాయల పంటలు సాగు చేయనున్నట్లు ఉద్యానవన శాఖ ఏడీ ఉమాదేవి అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా షెడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఆమె క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవజీవన్ అగ్రి అండ్ ఆర్టికల్చర్ వారి సహకారంతో ఈ పంటలు సాగు చేస్తారన్నారు. రైతులు ఆసక్తి కనపరిస్తే 90 శాతం సబ్సిడీతో ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఆనంద్, పెంచలయ్య పాల్గొన్నారు.



షెడ్డును పరిశీలిస్తున్న ఏడీ ఉమాదేవి

ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం

వెంకటగిరి(టౌన్): ఫిజియోథెరపీ క్రమం తప్పకుండా చేస్తే అంగవైకల్యం దూరం చేయవచ్చునని ఫిజియోథెరపిస్టు వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం స్థానిక భవిత భవనంలో ప్రత్యేకావసరాలు గల విద్యార్థులకు ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కల్గిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫిజియోథెరపీపై అవగాహన ఉండాలన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ రామకృష్ణ

బాలాయపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలాయపల్లిలో ఆర్టీసీ, ఆర్టీఏ, పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న ఆరు ఆటోలు, ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్టీసీ డీఎం అనిల్‌కుమార్, కానిస్టేబుల్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటగిరి

త్రిభువని:	లై
జ్యోతిమహల్:	నేనే రాజు నేనే మంత్రి
భ్రమరాంభ :	జయ జానకి నాయక

రాపూరు

శ్రీనివాసమహల్:	నేనే రాజు నేనే మంత్రి
వేంకటేశ్వరమహల్:	జయ జానకి నాయక